

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

28-12-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 330 పేజీలు: 12 వెల: 6.50


ఏడు రోజులు సంతాప దినాలు ప్రకటించిన కేంద్రం

5వ

ఆ పాత కారంటే మన్మోహన్‌కు చాలా ఇష్టం!

## వినూత్న సంస్కరణల సారథికి

# జాతి అశ్రుతర్పణం





శుక్రవారం న్యూఢిల్లీలో మన్మోహన్ పార్థివదేహంవద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పిస్తున్న ప్రధాని మోదీ



మన్మోహన్‌కు శ్రద్ధాంజలి ఘటిస్తున్న సిఎం చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు తదితరులు

### మన్మోహన్ పార్థివ దేహం వద్ద అంజలి ఘటించిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు, సిఎంలు, సోనియా, ఖర్గే, రాహుల్ తదితర రాజకీయ ప్రముఖులు

### ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి, మంత్రులు

### పివి హయాంలో మన్మోహన్ ఆర్థిక మంత్రిగా, తర్వాత ప్రధానిగా ప్రపంచ గుర్తింపు పొందారంటూ ప్రముఖుల సంతాపాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** మాజీ ప్రధానమంత్రి, దేశ ఆర్థిక సంస్కరణల రూపకర్త మన్మోహన్‌సింగ్ పార్థివదేహానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్రమోడీ నివాళులర్పించారు. శుక్రవారం ఉదయం మన్మోహన్ నివాసానికి వెళ్లిన వీరు.. ఆయన భౌతికకాయం వద్ద అంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తర్వాత ప్రధాని మోడీ మాట్లాడుతూ.. 'ఆర్థికవేత్తగా, సంస్కరణల సారథిగా మన్మోహన్ సింగ్‌ను దేశం గుర్తుంచుకుంటుంది. ఆర్‌బిఐ గవర్నర్ సహా అనేక కీలక పదవుల్లో దేశానికి సేవలందించారు. పివిహయాంలో ఆర్థిక మంత్రిగా దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చి వేశారు. దేశం, ప్రజల పట్ల ఆయన సేవాభావం స్మరించుకో దగినది. విలక్షణ పార్లమెంటేరి యన్‌గా ఆయన సేవలు అందించారు. ఎన్నో కీలకపదవులు చేపట్టినా నిరాడంబర జీవితం గడిపారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయనతో చాలాసార్లు మాట్లాడా. ఆయన మృతి విచారకరం. నా తరఫున, దేశ ప్రజల తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తున్నా' అని మోడీ తెలిపారు. మన్మోహన్‌సింగ్ అంత్యక్రియలను పూర్తి అధికార లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం వెల్లడించింది. ఆయన మృతికి సంతాప సూచికంగా 7 రోజులు సంతాపదినాలను ప్రకటించింది. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతిక కాయాన్ని ఎఐసిసి ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. శనివారంరాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంతిమసంస్కారాలు నిర్వ హించ నున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

**ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చిన ధీరుడు : ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్:** మన్మోహన్‌సింగ్ ఇకలేరన్న >>2

## దేశానికి దశ, దిశ చూపిన నేత: సిఎం చంద్రబాబు

**విజయవాడ.డిసెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం ఉదయం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ నివాసంలో ఆయన పార్థివ దేహానికి సీఎం చంద్రబాబు నాయుడు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మన్మోహన్ సింగ్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఆ తర్వాత సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థిక వేత్త అని అభివర్ణించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు ఆయన దశ, దిశ >>2

# ఐటి హబ్‌గా ఎపి అభివృద్ధి

**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని ఐటి హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వ కృతనిశ్చయంతో ఉందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. సృజనాత్మక సాంకేతికత(ఐటి) రంగంలో పెట్టుబడులను ఆహ్వానించడంతో పాటు ఈ దిశలో. వచ్చే ఐదేళ్లలో పెద్దఎత్తున ఉపాధి కల్పించేందుకు టైలర్ మేడ్ ప్రోత్సాహకాలు, పాలసీలు రూపొందించిందని ఆయన "ఎక్స్" వేదికలోని తన ఖాతాలో స్పష్టం చేసారు. ఇదే అంశాన్ని సీఎంఓ, సమాచార, పౌరసంబంధాల శాఖలు వివిధ సమాచార పత్రాల్లో వెల్లడించాయి. ముఖ్యమంత్రి ఇన్నో వేషన్ వర్సిటీ ఏర్పాటుకు ఇటీవల ఫిజిక్స్ వాలాతో ఒప్పందం కుదుర్చుకుంది. మంత్రి లోకేశ్ కృషితో గూగుల్ క్లౌడ్, టీసీఎస్ వంటి దిగ్గజ కంపెనీలు రాష్ట్రంలో యూనిట్లను స్థాపించేందుకు ముందుకు వచ్చాయి. ఇప్పటికే 5వేల మందికి ఉపాధి కల్పిస్తున్న హెచ్ సీఎల్ మరో 15 వేల ఉద్యోగాలు కల్పించేలా సంస్థను విస్తరించేందుకు ముందుకు వచ్చింది. ఫాక్స్‌కాన్ సిటీ ఏర్పాటుకు ఆ సంస్థ ప్రణాళికలు రూపొందిస్తోంది. పెట్టుబడులే లక్ష్యంగా అక్టోబర్ 25 నుంచి వారం రోజుల పాటు అమెరికాలో లోకేశ్ పర్యటన సత్ఫలితానిస్తోంది. పెట్టుబడిదారుల

### వచ్చే ఐదేళ్లలో పెద్దఎత్తున ఉపాధి సౌకర్యాలు

### రాష్ట్రానికి క్యూకడుతున్న ఎలక్ట్రానిక్ కంపెనీలు

### వినూత్న విధానాలు, ప్రోత్సాహకాలతో ముందుకు: సిఎం చంద్రబాబు


చంద్రబాబు ఆదేశాలతో రాష్ట్రాన్ని ఐటి రంగంలో దేశంలో ముందంజన నిలిపేందుకు మానవ వనరులశాఖా మంత్రి నారాలోకేష్ చర్యలు చేట్టారు. జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో పేరున్న కీలక ఐటి సంస్థలు చర్చలు జరిపి, ఒప్పందాలు చేయిస్తున్నారు.ఏపీ ఐటి హబ్‌గా నిర్ణయించే దిశలో జరుగుతున్న ప్రయత్నాలకు ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కృషికి మంచి ఫలితాలే లభిస్తున్నాయి. దిగ్గజ ఎలక్ట్రానిక్స్ కంపెనీలు రాష్ట్రానికి క్యూ కడుతున్నాయి. అం తర్జాతీయంగా వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా డీప్‌టెక్‌ని అభివృద్ధి చేసి యువతకు ఉద్యో గావకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం ముం దుకెళ్తుంది. దీనిలో భాగంగా రాష్ట్రంలో ఫ్రెండ్లీ విధానాలతో నూతన ఐటీ, ఎలక్ట్రానిక్స్ పాలసీలను ప్రభుత్వం ప్రకటించింది. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా అత్యుత్తమ ప్రోత్సాహకాలతో 2024-29కి ఏపీ ఎలక్ట్రానిక్స్ తయారీ విధానం, ఏపీ సెమీకండక్టర్ డిస్ప్లే ఫ్యాబ్ పాలసీ, ఏపీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ పాలసీ, ఏపీ డేటా సెంటర్ పాలసీ అందుబాటులోకి వచ్చాయి. సీఎం చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా సింపుల్ గవర్నమెంట్-ఎఫెక్టివ్ గవర్నెన్స్ కోసం విధానాల రూపకల్పన చేశారు. ప్రజలు తమ దైనందిన జీవితంలో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా యావత్‌పరిపాలన వ్యవస్థ సమూల ప్రక్షాళనకు ఐటీశాఖ చర్యలు >>2



గాలివీడు ఎంపిడిఒపై దాడి కేసు

## కఠిన చర్యలు తప్పవన్న డి.సిఎం పవన్

**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపీడీఓ జవహర్ బాబుపై దాడి ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందని, మండల పరిషత్ కార్యాలయంలోకి చొరబడి దాడికి పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకొంటామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఈ ఘటనపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. విధి నిర్వహణలో ఉన్న జవహర్ బాబుపై దాడి చేయడం అప్రజాస్వామిక చర్య అనీ, ఇటువంటి దౌర్జన్యాలకు, రౌడీ చర్యలకు కూటమి ప్రభుత్వంలో తావు లేదని స్పష్టం చేశారు. గాలివీడు ఎంపీడీఓపై చోటు చేసుకున్న దాడి ఘటన గురించి అధికారులతో ఉప ముఖ్యమంత్రి చర్చించారు. కారకులైన నిందితులపై >>2



## రైల్వే ప్రాజెక్టుకు భూసేకరణ

### నోటిఫికేషన్ జారీ

**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాత వార్తప్రతినిధి:** అమరావతి రాజధానిలో కీలకమైన రైల్వే ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేసింది. నంబూరు నుండి ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం వరకూ 56.53 కిలోమీటర్ల పరిధిలో కొత్త బిజి(బ్రాడ్ గేజ్) లైన్ ఏర్పాటు చేసేందుకుమొత్తం 534.23 ఎకరాలు అవసరమని అధికారులు పేర్కొన్నారు. దీనిలో గుంటూరు జిల్లాలో 199.71 ఎకరాలు, ఎన్టీఆర్ >>2

## భూముల మార్కెట్ ధరలు పెంపుపై పునరాలోచన?

### జనవరి నుంచి పెంచాలనే నిర్ణయం వాయిదా

**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భూముల మార్కెట్ ధరలు పెంచాలన్న నిర్ణయంపై ఏపీ ప్రభుత్వం పునరాలోచనలో పడింది. వచ్చే ఏడాది జనవరి 1 నుంచి భూముల మార్కెట్ ధరలను పెంచాలన్న నిర్ణయాన్ని వాయిదా వేసింది. అన్ని అంశాలనూ పరిగణనలోకి తీసుకొని తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. జగన్ ప్రభుత్వంలో ఐదేళ్లలో అనేకసార్లు భూముల మార్కెట్ ధరలను పెంచారు. దీనివల్ల ప్రజలు, సామాన్యులపై ఎనలేని భారం పడింది. నాడు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ దీన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక భూముల రిజిస్ట్రేషన్ల ద్వారా ఆదాయం పెంచుకునేందుకు మార్కెట్ ధరలు పెంచాలని ప్రభుత్వంపై అధికారులు తీవ్రంగా ఒత్తిడి తెచ్చారు. క్షేత్రస్థాయి పరిస్థితులు, ప్రజల ఇతిబాధలు పట్టించుకోకుండా ఆదాయం పెంపే లక్ష్యంగా ఏకంగా యేటా 14వేల కోట్ల రెవెన్యూ చూపించేలా ప్రతిపాదనలు చేశారు. దీనిపై ఆర్థికశాఖ గంపెడాశలు పెట్టుకుంది. ఇది అమలైతే ఒక్క రిజిస్ట్రేషన్ల ద్వారానే యేటా 14వేల కోట్ల ఆదాయం వస్తుందని, కాబట్టి భూముల మార్కెట్ ధరలు పెంచేందుకు అనుమతించాలని ఆర్థికశాఖ, రెవెన్యూశాఖల అధికారులు ముఖ్యమంత్రి వద్ద పట్టుబట్టారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి 2025 జనవరి 1 నుంచే భూముల మార్కెట్ ధరలు పెంచాలని తొలుత నిర్ణయించింది. దీనిపై ప్రజల్లో కొంత ఆందోళన, అలజడి నెలకొన్నాయి. భూముల ధరలు పెంచొద్దని ప్రభుత్వాన్ని కోరుతూ ఉద్యమాలూ మొదలయ్యాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం పునరాలోచనలో పడింది. ఈ అంశంపై మరోసారి సమగ్రంగా చర్చించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుందామని, జనవరి 1నుంచి భూముల మార్కెట్ ధరల పెంపు నిర్ణయం అమలును వాయిదావేయాలని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాలు ఇచ్చారు. ఈనెల 30న మంగళగిరిలోని సీసీఎల్ఏ కార్యాలయంలో జోనల్ రెవెన్యూ సమావేశం జరగనుంది. అదేరోజు రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తామని మంత్రి అనగాని ఓ ప్రతికకి చెప్పారు. మాది ప్రజా ప్రభుత్వం. వారికి కష్టం కలిగేలా ఏకపక్ష నిర్ణయాలు ఉండవని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంతకు ముందే ప్రజలకు హామీ ఇచ్చారు. కాబట్టి భూముల మార్కెట్ ధరలు పెంచాలన్న అంశంపై మరోసారి అధికారులతో చర్చించాలనుకున్నాం. రెవెన్యూ సదస్సులో రెండో సెషన్ తర్వాత రిజిస్ట్రేషన్ ఐజీలతో సమావేశం >>2



# 'మహా'లఘులోనే గోవిందుని దర్శనం

### ఏఐతో రెండు గంటల్లోపే దర్శనభాగ్యం వచ్చినా పరిస్థితి మారదా?

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** గంటకు 4,500 మంది భక్తులకు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనమ్ కల్పిస్తున్నా ఆలయంలోపల ఆనంద నిలయంలో బంగారువాకిలిలో మహాలఘు దర్శనమే అమలవుతోంది.

ఆపదమొక్కులవాడు వరదహస్తంతో నిలబడి కోట్లాదిమంది భక్తులకు తన దర్శనభాగ్యమిచ్చి. .కోరిన కోర్కెలు తీరు స్తున్నా ఎక్కడో మూలవిరాట్టు కొలువై ఉంటే అల్లంతదూరం నుండే భక్తులు 'గోవిందా.. గోవింద' అంటూ నామస్మరణతో క్షణకాల దర్శనం కూడా చేసుకోలేకపోతున్నారనే అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు సామాన్యభక్తులు గంటల తరబడి నిరీక్షణ లేకుండా తిరుమలకు వస్తే జారీచేసే దర్శన టోకెన్‌తో రెండుగంటల్లోనే దేవదేవుని దర్శనమ్ చేసుకునే అవకాశం కలగనుంది. ఇందుకు కృత్రిమ మేధస్సు(ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్)ఏఐ విధానం అమలుకానున్నా అప్పుడూ కూడా ఆలయంలోపల జయవిజయుల వరకే మహాలఘు దర్శనమే శరణ్యమా అనేది సామాన్యభక్తుల్లో వినిపిస్తున్న వ్యాఖ్యలు. మరీ ఈ నేపథ్యంలో కొండకు వచ్చిన భక్తులకు 20 సెకండ్ల పాటు ఆ దివ్యమంగళ విగ్రహారూపాన్ని దర్శించుకునే భాగ్యం ఎప్పుడు కల్పిస్తారనేది మాత్రం టిటిడి అధికారులకే తెలియాలి. ఇప్పుడు లక్ష మంది వరకు భక్తులు తిరుమలకు వస్తున్నా సరాసరి 80వేలమందికి మాత్రమే దేవుని దర్శనం చేయిస్తున్నారు. ఆలయంలోపల జయవిజయుల వరకే (మహాలఘు దర్శనం)భక్తులను పరిమితం చేసేశారు. ఇక్కడా సామాన్యభక్తులను అటు టిటిడి సిబ్బంది ఇటు శ్రీవారిసేవకులు చేయిపట్టి లాగేస్తుండటం మరీ అసంతృప్తి కలిగిస్తోంది. ఆలయంలోపల దర్శన విధానాలను, భక్తులను అనుమతినిస్తున్న తీరును స్వామివారి భక్తుడుగా, ప్రథమ సేవకుడు ప్రస్తుత టిటిడి ధర్మకర్తలమండలి నూతన ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్ నాయుడు(బిఆర్‌నాయుడు) గమనించారు. ప్రతిరోజూ తిరుమలకు వస్తున్న అశేష సంఖ్య భక్తులకు వీలైనంత వరకు 20సెకండ్లపాటు స్వామివారి దర్శనం చేయించాలనేది నాయుడు ఆలోచన కూడా. దశాబ్దకాలం క్రిందట రోజుకు 40వేల మంది నుండి 50వేలమంది వరకు వచ్చే భక్తుల సంఖ్య ఇటీవల కాలంలో లక్షకు చేరింది. రానున్న రోజుల్లో రోజుకు 90వేలమందిపైచిలుకు నుండి లక్షమంది వరకు భక్తులకు దర్శనం చేయించాలనే ఆలోచన టిటిడి అధికారుల్లో మెదలుతోంది.

ఆనందనిలయంలో ఎక్కడో కులశేఖ రపడి సమీపంలో విశేష ఆభరాణాలతో అలంకృతుడై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి దివ్యమంగళ విగ్రహారూపాన్ని దగ్గరగా దర్శించు కోవాలని ప్రతి భక్తుడు ఉవ్విళ్ళూరుతుంటారు. అయితే ఈ అవకాశం ప్రస్తుతం ఆర్జితసేవలు సుప్రభాతం, తోమాల, అర్చన, విఐపి బ్రేక్ దర్శనాలు భక్తులకు, శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాల భక్తులకు మాత్రమే వీలుపడుతుంది.

వర్చువల్ ఆర్జితసే వలు, ఆన్‌లైన్ దర్శనాలు, టైమ్‌స్లాట్ సర్వదర్శనం ,దివ్యదర్శనం ఇలా రకరకాల దర్శనాల భక్తులు మహాలఘులోనే దేవుని దర్శించుకోవాల్సి వస్తోంది.



తెలుగు మహా సభల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలుగుతల్లి విగ్రహం

## విజయవాడలో నేటి నుంచి ప్రపంచ తెలుగు రచయితల సభలు

### కెబిఎన్ కళాశాల కేంద్రంగా భారీ ఏర్పాట్లు

### 1500 పైగా వివిధ కళారూపాల ప్రతినిధుల రాక

**విజయవాడ డిసెంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** అక్షరాన్ని అన్ని సాహిత్య ప్రక్రియలో చొప్పించి, ముచ్చటగా పలికించే మధురవాణి, అజరామ కీర్తిని, నిత్య యశస్విని తెలుగు. మాండలీకంలో మాట్లాడినా, వ్యవహారికంలో పలికినా తెలుగు రుచికి మైమరచి పోవాల్సిందే! తెలుగు అమ్మపాల భాష,దేశభాషలందు లెస్స, తెలుగు మన మాతృ భాష. ఎవ్వరు కనుమరుగు చేయలేని అమృత ధార తెలుగు. ఆంగ్ల భాషా వినియోగం పై మక్కువ ఎక్కువవుతున్న సమకాలీన తరుణంలో తెలుగు అదృశ్యమవుతుందనే భయాందోళనల నడుమ అంతర్జాతీయంగా ఎక్కువ మంది ప్రజలు మాట్లాడే భాషల్లో ఒక్కటిగా వర్ధిల్లుతుంది మన భాష. తెలుగు ప్రాధాన్యతను మరింత పెంచేందుకు మాతృభాషాభిమానులు నడుం కట్టి ఉద్యమిస్తున్నారు. ఆంగ్లాన్ని ప్రాథమిక స్థాయిలో మెదళ్లకు ఎక్కించి, ఆలోచనలకు మకిలి పట్టించే ప్రయత్నాలను దీటుగా ఎదుర్కొంటున్నారు. మాతృ భాషా అభిమానులు. ఈ నేపథ్యంలో ఎప్పటి మాదిరిగానే కృష్ణాజిల్లా రచయితల సంఘం, ప్రపంచ తెలుగురచయితల సంఘం మళ్లీ మాతృభాష ఔనతిని విశ్వవి >>2

## రేషన్ బియ్యం స్మగ్లింగ్‌పై విచారణకు కొత్త సిట్

### పాత బృందంలో మార్పులు

### కొందరిని తప్పిస్తున్న వైనం

**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రేషన్ బియ్యం స్మగ్లింగ్‌పై విచారణకు ఏర్పాటు చేసిన సిట్ స్థానంలో ప్రభుత్వం కొత్త సిట్‌ను నియమించనుంది. ఇప్పటికే సీఐడీ ఐజీ వినీత్ బ్రిజ్‌లాల్ నేతృత్వంలో ఒక ఎస్పీ, నలుగురు డీఎస్పీలతో ఈనెల 6న ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో ం వైఎస్సార్సీపీ అనుకూలురుగా ముద్రపడ్డ డీఎస్పీలు అశోక్‌వర్ధన్ రెడ్డి, ఎం.బాలసుందరరావు, ఆర్.గోవిందరావును సభ్యులుగా నియమించడంపై విమర్శలు వచ్చాయి. దీంతో వారిని తప్పించి కొత్తగా కూర్పు చేపడుతున్నారు. కాకినాడ పోర్టులో రేషన్ బియ్యం అక్రమరవాణాపై కొత్త ఏర్పాటైనప్పటి నుంచి మాఫియా గుండెల్లో గుబులుమొదలైంది. ఓవైపు స్టెల్లా నౌకనుంచి సేకరించిన బియ్యం నమూనాల పరిశీలన జరుగుతుండగా సిట్ విచారణ దూకుడుగా సాగే అవకాశం ఉంది. అక్రమాలకు అండదండగా ఉంటున్న పెద్దలపాత్ర తేలనుంది. రాష్ట్రంలో ఎన్ని పోర్టులున్నా వివాదాల సుడిలో చిక్కింది మాత్రం కాకినాడ పోర్టే. రాష్ట్ర ప్రభుత్వ మారిటైం బోర్డు పర్యవేక్షణలోని కాకినాడ పోర్టును ప్రైవేట్ వ్యక్తులు, రాజకీయ నేతలు తమగుప్పెట్లోకి తీసుకుని అక్రమఎగుమతులు, అడ్డగోలు వ్యవహారాలకు అడ్డా >>2



శుక్రవారం న్యూఢిల్లీలో మన్మోహన్ సింగ్ భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# జాతి అశ్రుతర్పణం

>> లేరన్న విషయం చాలా బాధకు గురిచేసింది. ఆయన దేశ ఆర్థిక ముఖ చిత్రాన్ని మార్చారు. ఆర్థిక సరళీకరణ రూపశిల్పిగా పేరు గడించారని ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ నివాళులు అర్పించారు. ఎంతో ధైర్యం ప్రదర్శించి కఠిన నిర్ణయాలతో దేశం ముందుకు సాగేలా చేశారు. దేశ అభివృద్ధికి ఎన్నో ద్వారాలు తెరిచారు. ఆర్థిక విధానం పట్ల ఆయనకున్న ప్రగాఢ విశ్వాసం, దేశ పురోగతి పట్ల అచంచల నిబద్ధత ఎప్పటికీ గుర్తుండి పోతాయి. దేశం మహోన్నత వ్యక్తిని కోల్పోయిందని, సింగ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**భారత ఆర్థిక వ్యవస్థకు రూపశిల్పి: మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్**

మాజాప్రధాని మన్మోహన్‌సింగ్ మృతికి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ తీవ్రసంతాపం తెలి పారు. మన్మోహన్‌సింగ్ భారత ఆర్థిక వ్యవస్థకు రూపశిల్పి అని ఆయన అభివర్ణించారు. మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు మాత్రమే కాదని, వ్యక్తిగతంగా తనకు కూడా లోటేనని అన్నారు. ఆయన తనకు చాలాకాలంగా తెలుసని, పొలైట్‌నెస్‌కు ఆయన గొప్ప ఉదాహణ అని పేర్కొ న్నారు. ఆయన భారత ఆర్థికవ్యవస్థకు రూపశిల్పిగా తాను భావిస్తానని, తాను ఆయనకు నివాళులర్పిస్తు న్నానని రామ్‌నాథ్‌కోవింద్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఒక సెల్ఫీ వీడియో రిలీజ్ చేశారు.

**గురువు, మార్గదర్శిని కోల్పోయా: రాహుల్‌గాంధీ**

గురువు, మార్గదర్శిని కోల్పోయానని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపి రాహుల్‌గాంధీ నివాళులర్పించారు. మన్మోహన్‌సింగ్‌జీ తన అద్భుతమైన మేధ, సమగ్ర దృక్పథంతో దేశాన్ని ముందుకు నడిపించారని, ఆర్థిక అంశాలపై ఆయన అవగాహన దేశానికి స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు రాహుల్‌గాంధీ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**గవర్నర్ నుంచి ఆర్థికమంత్రిగా.. ప్రధానిగా.. : కేంద్రమంత్రి అమిత్‌షా**

మాజీప్రధాని మన్మోహన్‌సింగ్ ఇక లేరన్న వార్త చాలా బాధ కలిగించింది. రిజర్వు బ్యాంకు గవర్నర్ నుంచి ఆర్థికమంత్రిగా, ప్రధానిగా దేశ పాలనలో కీలక పాత్ర పోషించారని కేంద్రమంత్రి అమిత్‌షా నివాళుల ర్పించారు. మన్మోహన్‌సింగ్ కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వేడుకుంటున్నానని అమిత్‌షా అన్నారు.

**కాంగ్రెస్ కుటుంబానికి తీరని లోటు: కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ**

మన్మోహన్‌సింగ్ మృతి చాలా బాధాకరమని కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు సోనియాగాంధీ అన్నారు. ఆయన మృతి కాంగ్రెస్ కుటుంబానికి తీరని లోటని చెప్పారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**దూరదృష్టి కలిగిన రాజనీతిజ్ఞుడు : ఖర్గే**

మన్మోహన్‌సింగ్ మృతి పట్ల ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే సంతాపం తెలిపారు. దూరదృష్టి కలిగిన రాజనీతిజ్ఞుడిని దేశం కోల్పోయిందన్నారు. మన్మోహన్ ఆర్థిక విధానాలు దేశంలోని పేదరికాన్ని తగ్గించాయని చెప్పారు. మన్మోహన్‌ను దేశం ఎప్పుడూ కృతజ్ఞతతో గుర్తుపెట్టుకుందని ఖర్గే తెలిపారు. రాజకీయాల్లో కొంతమంది నేతలు మాత్రమే స్ఫూర్తిగా నిలుస్తారని కాంగ్రెస్ ఎంపి ప్రియాంకాగాంధీ అన్నారు. వారిలో మన్మోహన్ సింగ్ ఒకరని అన్నారు ఆయన నిజాయితీ మాకు ఎప్పుడూ ఒక స్ఫూర్తిగా ఉంటుందన్నారు ప్రతిపక్షాలు ఎప్పుడు విమర్శలు చేసినా నిబద్ధతతో దేశానికి సేవ చేశారని అన్నారు.



శుక్రవారం న్యూఢిల్లీలో మన్మోహన్ సింగ్ భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న రాహుల్ గాంధీ

# ఐటి హబ్‌గా ఎపి అభివృద్ధి

>> చేపట్టింది. దీని కోసం గవర్నమెంట్ టు సిటిజన్ సేవలను మెరుగుపరచడానికి గూగుల్‌తో లీ.వి.గీ. కుదుర్చుకుంది. ఢిల్లీలో చీఫ్ ఎక్స్‌పీరియన్స్ ఆఫీసర్లు, ప్రధాన ఎలక్ట్రానిక్స్ కంపెనీల సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో ఉన్నత స్థాయి రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రోత్సాహకాలతో కూడిన సులభతర విధానాలను వివరించారు. సామ్‌సంగ్, ఫాక్స్‌కాన్, డిక్సన్ టెక్నాలజీస్, హెవెల్స్ వంటి ప్రముఖ కంపెనీల ఎగ్జిక్యూటివ్‌లతో జరిపిన చర్చలు చాలా వరకు సత్ఫలితాలనిచ్చాయి. కేవలం ఐటి, ఎలక్ట్రానిక్స్ పైనే కాకుండా ఇతర భారీ పరిశ్రమలను రాష్ట్రానికి రప్పించేందుకు ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు విజయవంతమయ్యాయి. రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో 40 వేల కోట్ల పెట్టుబడుల పెట్టేందుకు టాటా గ్రూప్ సిద్ధమైంది. రాష్ట్రంలో 65 వేల కోట్ల రూపాయలతో 500 కంప్రెస్డ్ బయో గ్యాస్ యూనిట్ల స్థాపనకు రిలయన్స్ ఎనర్జీ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. రెండు దశలుగా రాబోయే పదేళ్లలో రాష్ట్రంలో లక్షా 40 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఆర్సెలర్ మిత్తల్ - నిప్పాన్ స్టీల్ జాయింట్ వెంచర్ ముందుకు వచ్చింది. జనవరిలో రాష్ట్రంలో పర్యటించనున్న ప్రధాని అనకాపల్లి వద్ద ఈ ప్రాజెక్టుకు భూమిపూజ చేయనున్నారు. వేదాంత అనుబంధ సంస్థ సెరెంటికీ గోల్డ్ రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేసింది. రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో 60 వేల కోట్లతో 10 వేల మెగావాట్ల సామర్థం కలిగిన ప్రాజెక్టులను స్థాపించేందుకు రంగం సిద్ధం చేసుకుంటోంది. మారుమూల ప్రాంతాల్లోనూ కమ్యూనికేషన్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

యూనివర్సెల్ సర్వీస్ ఆబ్లిగేషన్ ఫండ్ కింద చేపట్టిన 3 ప్రాజెక్టుల కోసం మొబైల్ టవర్లు, రైట్ ఆఫ్ వేకు భూమి కేటాయింపులు, అనుమతులు మంజూరు చేశారు. గిరిజన, గిరిజనేతర మారుమూల ప్రాంతాల్లో మొబైల్ సిగ్నల్ బ్లాక్ స్పాట్‌లను గుర్తించి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో ఈగవర్నెన్స్ అమలులో భాగంగా జీపల జారీ రిజిస్టర్ పోర్టల్‌ను పునరుద్ధరించారు. ఈ కేబినెట్ ప్రాజెక్టుని విజయవంతంగా అమలు చేస్తున్నారు. ఏపీ ఈ ఆఫీస్ 6.0 వర్షన్‌ను 7.0కి అప్‌గ్రేడ్ చేశారు.

కోర్ డ్యాష్‌బోర్డ్, స్కిల్ సెన్సస్, డేటా లేక్ వంటి వాటికి అవసరమైన ఐటీ వనరులను ఏపీ స్టేట్ డేటా సెంటర్‌లో అందుబాటులోకి తెచ్చారు. ఐటీకి సంబంధించి అన్నివిభాగాలను ఒకే గొడుగు కిందకు తెచ్చి ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. ఏపీ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ ఏజెన్సీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్‌లో విలీనం చేసేందుకు విధివిధానాలు ఖరారు చేశారు. ఏపీ ఐటీ అకాడమీని సైతం ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో విలీనానికి ఏర్పాట్లు చేశారు. శాప్ నెట్‌ను ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలిలో కలిపేందుకు చర్యలు చేపట్టారు. పౌరులకు సంబంధించిన 134 రకాల సర్టిఫికెట్లను వాట్సాప్ ద్వారా అందించేలా మెటాతో కీలక ఒప్పందం చేసుకున్నారు. జనవరిలో రాష్ట్రంలో పర్యటించనున్న ప్రధాని అనకాపల్లి వద్ద ఈ ప్రాజెక్టుకు భూమిపూజ చేయనున్నారు. వేదాంత అనుబంధ సంస్థ సెరెంటికీ గోల్డ్ రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేసింది. రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో 60 వేల కోట్లతో 10 వేల మెగావాట్ల సామర్థం కలిగిన ప్రాజెక్టులను స్థాపించేందుకు రంగం సిద్ధం చేసుకుంటోంది. మారుమూల ప్రాంతాల్లోనూ కమ్యూనికేషన్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

కర్నూలు, నంద్యాల జిల్లాల పరిధిలో ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.2 వేల కోట్ల పెట్టుబడులతో, అదనంగా 500 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటు ప్రతిపాదనకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీని ద్వారా 1,725 మందికి ఉపాధి లభిస్తుందని పేర్కొంది. ఎకోరెన్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.1,662 కోట్ల పెట్టుబడులతో 277 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటు ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదించింది. వాటి ద్వారా 350 మందికి ఉపాధి లభిస్తుందని పేర్కొంది.



శుక్రవారం మన్మోహన్ సింగ్ భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

## దేశానికి దశ, దిశ చూపిన నేత: సిఎం చంద్రబాబు

>> చూపారని గుర్తు చేశారు. దేశం కోసం మన్మోహన్ సింగ్ అవిశ్రాంతంగా శ్రమించారన్నారు. ఆయన సేవలను ఈ దేశం ఎన్నటికి మరవదని తెలిపారు. ఆయన మరణం చాలా బాధకరమన్నారు. అనేక ఉన్నత పదవులను మన్మోహన్ సింగ్ సమర్థవంతంగా నిర్వహించారని పేర్కొన్నారు. ఆయన ప్రధానిగా ఉన్న సమయంలోనే ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, ఆధార్, విద్యా హక్కు చట్టం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తు చేశారు. మన్మోహన్ సింగ్ మంచి రాజకీయ నాయకుడని ఆయనపై సీఎం చంద్రబాబు ప్రశంసల జల్లు కురిపించారు. మన్మోహన్ సింగ్ భావజాలం శాశ్వతంగా నిలిచి ఉంటుందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక ప్రజల సందర్శనార్థం శనివారం ఉదయం ఏఐసీసీ కార్యాలయానికి మన్మోహన్ సింగ్ బౌతిక కాయాన్ని తీసుకు వెళ్లనున్నారు. రేపు ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు ఆయన పార్థివ దేహాన్ని ఏఐసీసీ కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తల సందర్శనార్థం ఉంచనున్నారు. అనంతరం ఏఐసీసీ కార్యాలయం నుంచి రాజ్ ఘాట్ వరకు మన్మోహన్ సింగ్ అంతియ యాత్ర నిర్వహించనున్నారు.

# కఠిన చర్యలు తప్పవన్న డి.సిఎం పవన్

>> కఠినంగా వ్యవహరించాలని, బాధిత ఎంపిడిఓకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఎంపీడీఓకు, ఆయన కుటుంబానికి ధైర్యం చెప్పాలని సూచించారు. జవహర్ బాబుపై దాడి చేసినవారికి రాజ్యాంగం పట్ల, ప్రజాస్వామ్యంపట్లా ఏ మాత్రం గౌరవం లేదని అర్థం అవుతోందని చెప్పారు.

**నేడు కడపకు పవన్ కల్యాణ్:** శనివారం కడప వెళ్తున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ వైకాంగ్రెస్ నాయకుల దాడిలో గాయపడి.. కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీఓ జవహర్ బాబును పరామర్శించున్నా రోజు గాలివీడు ఎంపీడీఓ శ్రీ జవహర్ బాబుపై మండల పరిషత్ కార్యాలయంలో వైకాంగ్రెస్ పార్టీ నేత సుదర్శన్ రెడ్డి, అతని అనుచరులు తీవ్రస్థాయిలో దాడి చేశారు. దాడి ఘటనపై ఉప ముఖ్యమంత్రిసీరియస్ అయ్యారు. దాడికి పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జవహర్ బాబును పరామర్శించి ధైర్యం చెప్పాలని ఉప ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు.

## రైల్వే ప్రాజెక్టుకు భూసేకరణ నోటిఫికేషన్ జారీ

>> జిల్లాలో 334.52 ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ మేరకు 1989 రైల్వే చట్టంలోని 20ఏ ప్రకారం పబ్లిక్ నోటీసు జారీచేస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలోని నందిగామ డివిజన్ పరిధిలోని కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో 8 గ్రామాల పరిధిలో భూమిని సేకరించనున్నట్లు నోటిఫికేషన్‌లో తెలిపారు. 2018 సవరించిన ఎపి భూసేకరణ చట్టం(ఆంధ్రప్రదేశ్) ప్రకారం ఈ భూములు సేకరించనున్నట్లు పేర్కొన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలోని పరిటాల, గొట్టుముక్కల, జుజ్జూరు, గూడెం మాధవరం, చెన్నారావుపాలెం, పెద్దాపురం, అల్లూరు, నరసింహారావుపాలెం పరిధిలో భూములు సేకరించనున్నారు. గుంటూరు జిల్లాలో పెదకాకానిమండలం కొప్పురావూరు, పెద కాకాని, తాడికొండ మండలంలోని మోతడక, తాడికొండ, కంతేరు గ్రామాలు, తుళ్లూరు మండలంలోని పెదపరిమి, వడ్డమాను గ్రామాల్లో 199.71 ఎకరాలను రైల్వే ప్రాజెక్టుకుభూసేకరణ చేయనున్నారు. దీనిపై అభ్యంతరాలు ఉన్న వ్యక్తులు ప్రకటన వచ్చినప్పటి నుండి 30 రోజుల్లో తెలపాలని, వాటిని అధికారులు పరిశీలించిన అనంతరం స్వయంగా లేదా న్యాయవాది ద్వారా అభ్యంతరాలను ప్రత్యక్షంగా చెప్పేందుకు అవకాశం కల్పిస్తామని గుంటూరు జిల్లా అధికారులు పేర్కొన్నారు. దాన్ని ఆమోదించాలా, లేదా తిరస్కరించాలా అనేది జిల్లా అధికారుల నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. అయితే అమరావతి రాజధానికి సంబంధించిన ప్రాజెక్టని చెబుతున్నా కొత్తగా ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం అమరావతి వెలుపలి వైపు నుండి ఈ లైను వెళ్తోంది.

# విచారణకు కొత్త సిట్

>> గా మార్చారనే విమర్శలున్నాయి. విదేశాలకు బియ్యం ఎగుమతుల ముసుగులో పేదల బియ్యాన్ని దేశం దాటించిన అక్రమార్కుల ఆటలు ఇప్పుడూ అలాగే సాగుతున్నాయి. వైఎస్సార్సీపీ హయాంలో పౌరసరఫరాల వ్యవస్థలో క్షేత్రస్థాయి లోపాలు కొందరికి ఆదాయవనరుగా మారాయి. పేదలకు పంపిణీ చేసే కేజీ బియ్యానికి ప్రభుత్వం రూ.43.50 వెచ్చిస్తుంది. దానిని లబ్ధిదారుల నుంచి కొన్ని ముఠాలు కేజీ రూ.10కి కొంటున్నాయి. ఆ బియ్యాన్ని మిల్లుల్లో పాలిష్ చేయించి పోర్టుల ద్వారా విదేశాలకు తరలిస్తున్నారు. పర్యవేక్షించాల్సిన ప్రభుత్వ శాఖలు చూసీచూడనట్లు వదిలేస్తున్నాయి. దీంతో రాజకీయదన్నుతో రాష్ట్ర నలుమూలల నుంచి కాకినాడకు అక్రమ నిల్వలు చేరుకుంటున్నాయి. పోర్టు, కస్టమ్స్, మెరైన్, పౌరసరఫరాలు, పన్నుల శాఖ, రవాణా, పోలీసులు ఇలా అందరి తనిఖీలు సవ్యం గానే ఉన్నట్లు చెబుతున్నాయి. ప్రస్తుతం ముగ్గురు డీఎస్పీలు, ఇన్‌స్పెక్టర్లతో పాటు పౌరసరఫరాలు, తూనికలు, కొలతల శాఖాధికారులు, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం నుంచి కొందరినీ సిట్‌లోకి తీసుకోనున్నారు. అందుకు ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఒకటి, రెండు రోజుల్లో అధికారికంగా ఉత్తర్వులు విడుదలయ్యే అవకాశం ఉంది. కాకినాడ కేంద్రంగా ఏర్పాటైన మాఫియాపై 13కేసులు ఉన్నాయి. వీటితో పాటు రాష్ట్రవ్యాప్తంగా నమోదైన మరికొన్ని ముఖ్యమైన స్మగ్లింగ్ కేసుల్ని సైతం సిట్ విచారించనుంది. దందా వెనక ఉన్న సూత్ర, పాత్రధారులు ఎవరనే విషయాన్ని తేల్చనుంది.

# పెంపుపై పునరాలోచన?

>> నిర్వహించి తాజా పరిస్థితిపై వారిచ్చే నివేదికలపై చర్చిస్తాం. ఆ తర్వాత సీఎంకు నివేదిస్తాం అని అనగాని స్పష్టం చేశారు. ఇప్పటికే నిఘా విభాగం కూడా ఈ అంశంపై నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. రాష్ట్రంలో ఒకవైపు రెవెన్యూ సదస్సులు గ్రామగ్రామాన జరుగుతున్నాయి. ప్రభుత్వం తమ సమస్యలు తీరుస్తుందన్న నమ్మకంతో ప్రజలు భారీగా తరలివచ్చి సదస్సుల్లో ప్రభుత్వానికి వినతిపత్రాలు ఇస్తున్నారు. ఈ తరుణంలో భూముల మార్కెట్ ధరలు పెంచడం ప్రతికూల ప్రభావం చూపిస్తుంది అని నిఘా విభాగం ప్రభుత్వానికి సూచించినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

# ప్రపంచ తెలుగు రచయితల సభలు

>> నీలాకాశంలో విన్పించేందుకు సిద్ధమయ్యాయి. ఈ క్రమంలో విజయవాడలో 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభల నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. కె.బి.ఎన్. కళాశాల కేంద్రంగా ఈ నెల 28,29 తేదీల్లో రెండు రోజులపాటు మూడు వేదికలపై 25కు పైగా సదస్సులు కవిత్వం సాహితీ సమ్మేళనాలు జరగబోతున్నాయి. పర్యావరణ ప్రాధాన్యత,.అంతర్లీనంగా యువతలో మాతృభాషాపట్ల మక్కు పెంచే దిశలో జరుగుతున్న మహా భాషా యజ్ఞం ఇది. ప్రపంచ తెలుగు రచయితల సంఘం కృష్ణా జిల్లా రచయితల సంఘం కె.బి.ఎన్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మహాసభలకు దేశవిదేశాల నుంచి భాషాభిమానులు, రచయితలు, కవులు విద్యార్థులు 1500 మందికి పైగా తరలి రానున్నారు. మరో 100 మంది ప్రముఖులు అతిథులుగా పాల్గొంటారు. రేపటి తరం కోసం మనం ఏ మార్పు కోరుతున్నాం? అనే అంశంపై సదస్సులు, చర్చాగోష్ఠి సాహిత్య కార్యక్రమాలు జరగనున్నాయి. తెలుగుభాషను రేపటి తరానికి మరింత ప్రభావంతంగా చేరవేయడానికి ఎలాంటి మార్పులు తేవాలనే కార్యాచరణను అందరూ కలిసి రూపొందించనున్నారు. మహాసభలో మొదటిరోజు డిసెంబరు 28 పొట్టి శ్రీరాములు సభా ప్రాంగణంలోని రామోజీరావు ప్రధాన వేదికపై ఉదయం 9:30 గంటలకు ప్రారంభోత్సవ సభ జరుగుతుంది. సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ, రాష్ట్ర శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు, ఉపసభాపతి రఘురామకృష్ణరాజు మార్గదర్శి మేనేజింగ్ డైరెక్టర్ శైలజా కిరణ్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. మహాసభల గౌరవాధ్యక్షులు, ఎమ్మెల్యే, మండలి బుద్ధప్రసాద్ సభాధ్యక్షులుగా వ్యవహరిస్తారు. సాయంత్రం వరకు ప్రధాన వేదికపై తెలుగు వెలుగు, శాస్త్ర సాంకేతిక రంగం పత్రికలు ప్రచురణలు ప్రసార రంగాలు తదితర అంశాలపై సదస్సులు ఉంటాయి. అలాగే మహిళా ప్రతినిధులు, సాంస్కృతికరంగ ప్రతినిదులు సదస్సులు జరుగుతాయి. మరో రెండు వేదికలపై కవిత్వం, సాహిత్యం, విద్యారంగ ప్రతినిధుల సదస్సులు, కవులు, యువ కలాల సమ్మేళనాలు నిర్వహిస్తారు. రెండోరోజు డిసెంబర్ 29 రామోజీరావు ప్రధాన వేదికపై ఉదయం 9 గంటల నుంచి సదస్సులు ప్రారంభమవుతాయి. ఇతర రాష్ట్రాల ప్రతినిధులు, సాహితీ సంస్థల ప్రతినిధులు పాల్గొంటారు. సాయంత్రం 5:30 కు జరిగే ముగింపు సభలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొంటారు. మరో రెండు వేదికలపైనా ఉదయం నుంచి వరుసగా కవులు, యువ కలాల సమ్మేళనం, పరిశోధన రంగం, భాషోద్యమం, బాలసాహిత్యంపై సదస్సులు జరుగుతాయి. విజయవాడ కె.బి.యన్ కళాశాలలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభల ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ రోజు 11 గంటల నుండి అక్కడ మకాం చేసి మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్ష,కార్యదర్శులు గుత్తికొండ సుబ్బారావు. డాక్టర్ గంగరాజు వెంకట పూర్ణ చంద్రరావులు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. అధికార భాషాసంఘం పూర్వాధ్యక్షలు.,ఎంఎల్ఏ మండలి బుద్ధప్రసాద్ సైతం ఏర్పాటుల్లో భాగస్వామ్యం పంచుకుంటున్నారు. వెయ్యి మంది కవుల ఫోటోల ప్రదర్శనకు ఏర్పాట్లు చేస్తున్నారు. శిక్షణా తరగతుల గదులు, మూడు సమాంతర వేదికల ఏర్పాట్లు చేస్తున్నారు. ఇంతటి మహా క్రతువులో ప్రత్యేక మందిరంలో తెలుగుతల్లి విగ్రహాన్ని నెలకొల్పుతున్నారు. అత్యంత ఆకర్షణీయంగా ఉన్న విగ్రహం ప్రత్యేకతను సంతరించుకోనున్నది. ఈ సభలో 300 మంది విద్యార్థులక నిర్వాహకులు ప్రత్యేక వసతి కల్పిస్తున్నారు. విజయవాడ రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్‌కు అందుబాటులో మహాసభల వేదిక ఉంది. ఇక విజయవాడ విమానాశ్రయం నుంచి నేరుగా చేరుకునే దూరంగా సభా వేదికలున్నాయి. ఇక ఈ మహాసభల స్దిర నినాదం" మాతృభాషను కాపాడుకుందాం, ఆత్మాభిమానం పెంచుకుందాం.

## వారం - వర్జ్యం

తేది : 28-12-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
త్రయోదశి రా.3.33
అనూరాధ రా.10.12
వర్జ్యం : తె.4.05-5.45
దు.ఉ.6.44-8.16
శుభసమయం : ఉ.8.15-8.40
సా.5.50-6.20
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ఆకస్మిక ధనలాభం.

**వృషభం:** వనులలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**మిథునం:** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలను చేపడతారు.

**కర్కాటకం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి.

**సింహం:** మీ ఆలోచనలకు కార్య రూపాన్ని ఇచ్చి నూతన వ్యాపారాలను ప్రారంభించే సూచనలు ఉన్నాయి.

**కన్య :** నిష్కారణమైన అసూయా ద్వేషాలు బాధిస్తాయి. క్రెడిట్‌కార్డు వినియోగం అధికమవుతుంది.

**తుల :** ధనం సర్దుబాటు చేసుకోవడం కష్టతరంగా పరిణమిస్తుంది. ప్రయాణాలు లాభిస్తాయి.

**వృశ్చికం:** సందర్భోచితమైన నిర్ణయాలు తీసుకుని లాభపడగలుగుతారు. నూతన పరిచయాలు.

**ధనుస్సు:** డాక్యుమెంట్స్‌లో అవసరమైన మార్పులను చేస్తారు. అన్ని విధములుగా జాగ్రత్త అవసరం.

**మకరం:** మీకు అన్యాయం జరిగినదని భావించి ప్రతి విషయంలో న్యాయపోరాటం చేస్తారు.

**కుంభం:** ఆర్థికపరమైన లావాదేవీలు నిరాశకు గురిచేస్తాయి. పెట్టుబడుల విషయంలో నిదానం అవసరం.

**మీనం :** దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. విదేశీ పర్యటనలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 27/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:26
1st Prize Rs.100000/- 188435
2nd Prize Rs.7000/- 42925
3rd Prize Rs.3500/-
14121 26339 26624 26976 30436
39769 66143 73671 77221 98555
4th Prize Rs.200/-
0288 1524 2650 2703 2847
3361 4906 5890 6922 9055
5th Prize Rs.100/-
0124 1761 2403 4893 6023
6248 7156 7771 7963 9067
6th Prize Rs.50/-
0019 1550 2553 5323 6659 9008
0050 1681 2556 5465 7126 9184
0154 1752 2583 5480 7208 9208
0296 1869 2615 5849 7363 9247
0381 1951 2913 5863 7372 9331
0511 1977 3256 5880 7425 9365
0827 1978 3357 5887 7565 9367
0859 2028 3398 5995 7569 9477
1019 2111 3867 6138 7765 9517
1031 2113 4464 6140 7842 9614
1083 2281 4528 6167 8278 9694
1143 2290 4643 6203 8407 9733
1149 2366 4659 6274 8469 9806
1237 2470 4915 6308 8734 9926
1266 2474 4986 6382 8758 9997
1299 2491 4998 6449 8843
1512 2544 5248 6537 8950

SINGAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 525214
2nd Prize Rs.7000/- 92521
3rd Prize Rs.3500/-
03670 54556 56082 57283 71023
74477 75346 83049 95107 97754
4th Prize Rs.200/-
0026 1609 4287 4429 4608
5045 5556 7636 7640 9721
5th Prize Rs.100/-
0086 0100 0419 1235 4266
4479 7006 8951 8952 9845
6th Prize Rs.50/-
0216 1394 3380 4774 6350 8549
0234 1509 3506 4777 6461 8632
0349 1852 3526 4781 6463 8708
0421 1941 3574 4793 6502 8736
0523 2143 3624 4802 6725 8745
0635 2388 3684 4897 6736 8839
0652 2493 3703 5147 7139 9126
0732 2522 3766 5216 7182 9147
0748 2766 3774 5272 7555 9427
0872 2771 3784 5354 7822 9536
0881 2841 3846 5433 7839 9586
0897 2866 3965 5703 7905 9689
0985 2951 4125 5786 7968 9701
1032 3005 4162 5849 7972 9906
1213 3062 4179 6051 8034 9993
1334 3107 4395 6326 8064
1359 3239 4453 6333 8509

KUIL SERIES Dr No:26
1st Prize Rs.100000/- 226316
2nd Prize Rs.7000/- 58849
3rd Prize Rs.3500/-
01258 06149 07555 09067 13154
16126 32910 35598 62692 90838
4th Prize Rs.200/-
2201 2714 5270 5288 5949
6150 6739 7319 9322 9852
5th Prize Rs.100/-
2344 5356 5951 6806 7678
7829 8974 9391 9609 9962
6th Prize Rs.50/-
0008 1579 3900 5225 7527 8838
0009 1903 4078 5247 7738 8841
0070 1967 4153 5451 7807 8865
0094 2043 4240 5646 7928 8870
0100 2053 4291 5678 8037 9049
0234 2217 4316 6072 8217 9146
0378 2404 4536 6151 8225 9234
0380 2461 4605 6168 8395 9269
0589 2663 4616 6442 8404 9357
0637 2772 4714 6727 8539 9458
0799 2788 4849 6736 8606 9497
0823 2812 4913 6899 8630 9603
1176 2887 4940 7098 8653 9662
1325 2956 4971 7129 8715 9844
1461 3089 5016 7182 8728 9870
1534 3362 5035 7194 8777
1545 3626 5071 7365 8823

ROSA SERIES Dr No:26
1st Prize Rs.100000/- 857520
2nd Prize Rs.7000/- 78967
3rd Prize Rs.3500/-
02153 12262 20591 43631 52611
55393 57803 58252 66803 80006
4th Prize Rs.200/-
0181 0462 1734 2057 5131
7640 7899 7990 9501 9550
5th Prize Rs.100/-
1634 5396 6735 7309 7395
7783 9066 9182 9596 9968
6th Prize Rs.50/-
0098 1650 2936 4699 6650 8384
0281 1715 3060 4873 6758 8428
0504 1730 3150 5439 6795 8462
0512 1879 3248 5489 6838 8505
0533 1924 3251 5589 6908 8729
0544 1935 3300 5701 7002 8890
0562 1966 3318 5721 7375 8962
0646 1972 3387 5755 7477 8980
0758 2023 3473 5909 7556 9015
0801 2069 3515 5924 7634 9365
0841 2073 3539 6080 7947 9372
1004 2215 3659 6311 7975 9567
1037 2497 3742 6358 7993 9729
1247 2774 4048 6390 8083 9751
1412 2824 4198 6473 8113 9924
1465 2828 4297 6479 8193
1608 2844 4579 6567 8235

DEAR SERIES Dr No:26
1st Prize Rs.100000/- 542473
2nd Prize Rs.7000/- 44090
3rd Prize Rs.3500/-
08225 09803 14573 47212 49618
73696 73871 78120 94680 96790
4th Prize Rs.200/-
0140 1727 5527 6864 7086
7288 8916 9270 9354 9532
5th Prize Rs.100/-
0005 2066 2560 3655 5064
6922 7008 8208 8356 8758
6th Prize Rs.50/-
0002 1624 3095 4319 6205 7934
0211 1781 3116 4322 6272 7955
0240 1821 3186 4370 6307 7980
0267 1957 3259 4433 6511 8012
0429 2011 3372 4444 6873 8051
0568 2029 3513 4473 6880 8056
0611 2345 3586 4705 7115 8497
0629 2398 3601 4716 7321 8972
0715 2436 3602 4882 7322 8996
0788 2649 3736 5355 7503 9081
1252 2671 3803 5467 7524 9139
1338 2693 3851 5509 7538 9223
1365 2695 3955 5556 7546 9395
1419 2798 3971 5811 7670 9709
1550 2853 4102 5899 7675 9878
1564 2897 4149 6015 7749
1579 3068 4255 6039 7860

THANGAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 317893
2nd Prize Rs.7000/- 87742
3rd Prize Rs.3500/-
23869 33420 48075 51203 62650
70084 70668 73008 78401 92925
4th Prize Rs.200/-
1311 4005 4781 5282 5448
6147 6630 7037 8169 8778
5th Prize Rs.100/-
0604 2556 4039 4041 4533
6222 8166 9121 9197 9516
6th Prize Rs.50/-
0077 1302 3240 5150 6668 8073
0090 1347 3421 5305 6675 8221
0101 1397 3428 5398 6708 8382
0448 1436 3454 5471 6784 8608
0480 1546 3492 5516 6870 8672
0485 1616 3649 5555 6888 8721
0571 1665 3873 5686 6919 8732
0576 1786 3886 5977 7054 8872
0584 1920 3905 6064 7080 8968
0590 1959 4386 6073 7249 9049
0920 2133 4468 6350 7268 9119
0922 2480 4511 6399 7397 9515
0952 2540 4528 6478 7507 9798
0989 2551 4593 6547 7538 9800
1176 2561 4738 6560 7628 9917
1192 2896 4811 6651 7701
1206 3223 4985 6654 8001

THE GOVERNMENT OF BODOLAND
Results of 27/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:26
1st Prize Rs.100000/- 138427
2nd Prize Rs.7000/- 37575
3rd Prize Rs.3500/-
01191 16228 23294 30483 32598
34952 50618 57516 62045 86279
4th Prize Rs.200/-
0612 1281 1976 2548 5200
7224 7635 8186 9121 9143
5th Prize Rs.100/-
1196 1403 2223 2232 2839
2897 2954 5158 5773 6243
6th Prize Rs.50/-
0009 1966 3634 5301 6364 8802
0016 1968 3881 5426 6711 8873
0174 2046 3995 5459 6901 8884
0182 2108 4052 5640 7076 8962
0216 2167 4097 5694 7267 9436
0260 2375 4194 5752 7334 9536
0406 2564 4224 5844 7625 9635
0416 2568 4230 5884 7673 9642
0644 2666 4235 5907 7729 9697
0654 2742 4352 5910 7739 9808
0661 2871 4652 5942 7837 9835
1015 3048 4792 6036 8075 9848
1068 3050 4833 6090 8102 9877
1626 3079 4902 6133 8449 9909
1672 3104 4908 6178 8483 9963
1813 3176 4977 6208 8525
1888 3534 5001 6261 8651

NALLANERAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 448208
2nd Prize Rs.7000/- 99815
3rd Prize Rs.3500/-
14514 35015 41134 41343 45092
63652 66246 67640 86189 91173
4th Prize Rs.200/-
0485 1405 1412 1539 4634
6299 6992 7077 7969 9148
5th Prize Rs.100/-
2024 3015 4758 5503 7055
7098 7417 8481 8865 8939
6th Prize Rs.50/-
0029 1632 3089 4379 6364 8157
0047 1651 3101 4419 6395 8199
0128 1661 3103 4460 6396 8218
0139 1752 3161 4480 6403 8432
0141 1815 3326 4558 6454 8923
0172 1868 3403 4725 6674 8941
0388 1883 3473 5031 6783 9252
0541 1910 3493 5169 6800 9278
0685 2155 3619 5329 6852 9286
0840 2209 3757 5461 6920 9585
0850 2218 3922 5469 7294 9588
0906 2284 3995 5565 7474 9767
1133 2289 4104 5620 7516 9845
1256 2524 4150 5886 7620 9870
1370 2765 4205 5918 7693 9994
1473 2839 4224 5962 7871
1511 2905 4267 6092 7979

KUMARAN SERIES Dr No:26
1st Prize Rs.100000/- 624169
2nd Prize Rs.7000/- 32414
3rd Prize Rs.3500/-
01741 14582 34078 44678 45701
66254 69374 84619 93530 98275
4th Prize Rs.200/-
0765 1428 3688 4032 4225
4507 4915 6424 7294 9567
5th Prize Rs.100/-
1262 2065 3162 5352 5967
6866 7381 7672 8545 9088
6th Prize Rs.50/-
0418 1572 3079 4514 6763 8157
0488 1652 3137 4624 6810 8191
0505 1726 3156 4639 6894 8211
0648 1743 3334 5014 6964 8604
0670 1823 3454 5033 7098 8783
0707 2024 3460 5040 7141 8981
0731 2171 3535 5126 7229 9033
0876 2212 3598 5144 7332 9115
0894 2279 3631 5146 7439 9136
0963 2398 3950 5182 7465 9420
1056 2423 3977 5196 7525 9467
1077 2426 4031 5513 7554 9683
1288 2533 4116 5656 7640 9692
1334 2626 4183 5981 7904 9807
1343 2947 4250 6430 7994 9899
1512 2994 4459 6513 8003
1520 3064 4495 6723 8018

VISHNU SERIES Dr No:26
1st Prize Rs.100000/- 745744
2nd Prize Rs.7000/- 52649
3rd Prize Rs.3500/-
11871 14164 21722 31506 35477
43192 51149 82000 88214 88863
4th Prize Rs.200/-
0723 3185 3401 4037 5303
6347 7100 7359 8831 9572
5th Prize Rs.100/-
0817 4247 5096 5842 7183
7305 8349 9427 9933 9945
6th Prize Rs.50/-
0269 2904 4309 5766 7661 9211
0362 3080 4364 5997 7772 9257
0698 3130 4382 6024 7880 9298
1245 3186 4402 6038 7923 9341
1329 3207 4442 6074 8033 9345
1389 3417 4456 6535 8085 9389
1736 3419 4697 6551 8193 9440
1759 3465 4774 6631 8202 9672
1851 3581 4775 6686 8352 9815
1853 3767 5064 6788 8400 9819
1907 3771 5077 7017 8538 9861
2031 3824 5153 7074 8559 9899
2070 3923 5299 7154 8584 9907
2101 3928 5329 7173 8608 9921
2371 3930 5516 7275 8816 9986
2396 4002 5589 7629 8993
2407 4299 5591 7647 9188

SWARNALAXMI SERIES Dr No:26
1st Prize Rs.100000/- 761715
2nd Prize Rs.7000/- 94222
3rd Prize Rs.3500/-
15306 15552 26791 37108 48563
59624 61506 72569 83814 94410
4th Prize Rs.200/-
0190 0249 0317 3784 5195
6084 6104 6414 8571 9544
5th Prize Rs.100/-
1866 2980 3722 4526 5841
6605 6984 7026 8140 8227
6th Prize Rs.50/-
0003 2077 3815 5150 6655 8778
0137 2137 3826 5253 6977 8808
0404 2221 3935 5340 7214 8842
0470 2448 3952 5381 7289 9186
0775 2513 4069 5431 7675 9225
0967 2716 4125 5437 8009 9282
0984 2856 4151 5542 8051 9620
1096 2976 4262 5677 8057 9691
1108 3161 4327 5844 8073 9695
1147 3243 4338 5892 8387 9700
1181 3400 4413 6007 8390 9715
1295 3492 4494 6383 8448 9899
1309 3495 4559 6424 8454 9914
1324 3508 4655 6525 8461 9916
1329 3665 4970 6558 8465 9990
1547 3748 4974 6619 8529
2025 3777 5135 6638 8688

LION SERIES Dr No:26
1st Prize Rs.100000/- 214623
2nd Prize Rs.7000/- 69914
3rd Prize Rs.3500/-
14914 25689 36253 47206 58323
58959 69748 71413 82375 93586
4th Prize Rs.200/-
2234 3917 3977 5388 7832
7913 8167 9417 9513 9596
5th Prize Rs.100/-
0368 0798 3792 4574 5103
5164 6388 6713 6819 7165
6th Prize Rs.50/-
0123 1690 3411 6161 8045 9293
0359 1722 3671 6166 8120 9322
0449 1756 3797 6373 8166 9325
0556 1842 3963 6654 8266 9379
0584 1913 4017 6845 8297 9391
0616 2018 4158 6900 8428 9431
0711 2416 4300 6984 8437 9437
0779 2492 4306 7084 8471 9667
0915 3026 4406 7193 8634 9681
0917 3075 5117 7256 8666 9752
1046 3082 5269 7330 8678 9776
1188 3093 5663 7351 8895 9814
1339 3104 5721 7424 8947 9830
1345 3111 5880 7659 9037 9989
1358 3171 5917 7931 9136 9996
1457 3203 6059 7949 9151
1487 3304 6149 7980 9238



## పేర్ని జయసుధ ముందస్తు బెయిల్‌పై తీర్పు వాయిదా

### బియ్యం మాయం కేసు

**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాత వార్తప్రతినిధి:** బియ్యం మాయం కేసులో మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి జయసుధ ముందస్తు బెయిల్ పిటీషన్‌పై మచిలీపట్నం జిల్లా కోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. జయసుధ, ప్రభుత్వం తరపున వాదనలు పూర్తయ్యాయి. దీంతో తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు జిల్లా కోర్టు ప్రకటించింది. డిసెంబర్ 30వ తేదీన దీనిపై తీర్పు ఇస్తామని మచిలీపట్నంలోని జిల్లా కోర్టు స్పష్టం చేసింది. జయసుధ తరపు న్యాయవాదులు తమ వాదన వినిపిస్తూ.. గోడౌన్‌లో బస్తాల షార్టేజ్ వచ్చినట్లు గుర్తించి.. నవంబర్ 27వ తేదీన ప్రభుత్వానికి లేఖ రాశామన్నారు. అయితే డిసెంబర్ 3, 4 తేదీల్లో గోడౌన్లో తనిఖీలు నిర్వహించి.. 10వ తేదీన డిమాండ్ నోటీసు ఇచ్చారని కోర్టుకు వివరించారు. అనంతరం డిసెంబర్ 12వ తేదీన కేసు నమోదు చేశారని కోర్టుకు విన్నవించారు. ఈ అంశంలో తామే ముందు కనుగోని.. ప్రభుత్వానికి చెప్పామని.. అనంతరం అధికారులు మెల్కొన్నారని తెలిపారు. ఇక వే బ్రిడ్జ్‌లో సాంకేతిక సమస్య కారణంగా తూకంలో సైతం తేడా వచ్చిందని కోర్టు ఈ సందర్భంగా న్యాయవాదులు వివరించారు ఆ క్రమంలో ఈ కేసులో జయసుధకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోర్టుకు ఆమె తరపు న్యాయవాదులు తెలిపారు. అయితే బియ్యం మాయం అయినట్లు నేరుగా వారే అంగీకరించడం.. ఆ క్రమంలో నోటీసుల జారీ చేసిన నేపథ్యంలో రూ. కోటి 70 లక్షలు ప్రభుత్వానికి చెక్కు ద్వారా చెల్లించారని కోర్టుకు గుర్తు చేశారు. నేరం చేసి.. నగదు చెల్లించామని..దీంతో కేసు మాఫీ చేయాలంటూ కోరుతున్నట్లుగా జయసుధ తరఫు న్యాయవాదులు చెబుతున్నట్లుగా ఉందని ప్రభుత్వం తరపు న్యాయవాదులు స్పష్టం చేశారు. ఈ ఇరు వర్గాల వాదనలు విన్న కోర్టు.. ఈ తీర్పును రిజర్వు చేస్తున్నట్లు తెలిపింది.

## తెలుగు రాష్ట్రాల రైల్వే డివిజన్‌లకు జోనల్ ఉత్తమ ప్రతిభా పురస్కారాలు

### - 2025 జనవరి 3న రైల్వే జీఎం అవార్డులు

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 27,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలో దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో అత్యుత్తమ ప్రతిభ సామర్థ్యాలను కనబరిచిన డివిజన్లుగా సికింద్రాబాద్,విజయవాడ డివిజన్లు జనరల్ మేనేజర్ ఓవరాల్ షీల్డ్ పోటీ పడి సంయుక్తంగా దక్కించుకోగా, వివిధ రైల్వే విభాగాలకు,డివిజన్‌లకు/రైల్వే వర్క్‌షాపులకు ఉత్తమ ప్రతిభ పురస్కారాలను,షీల్డులను జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అతి విశిష్ట్ రైల్ సేవ పురస్కారాలకు ఎంపికయ్యాయి. జాతీయ రైల్వే 69వ వారోత్సవాలను పురస్కరించుకుని 2023-24ఆర్థిక సంవత్సరంలో విశిష్ట ప్రతిభా సామర్థ్యాలను కనబరిచిన సిబ్బందికి వ్యక్తిగత అవార్డులను ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఆయా విభాగాలకు,డివిజన్‌లకు,వర్క్‌షాపులకు ఉత్తమ ప్రతిభ పురస్కారాలను/షీల్డులను తాజాగా ఎంపిక చేశారు. 2025జనవరి 3న జరిగే కార్యక్రమంలో జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ విజేతలకు ప్రతిభా పురస్కారాలను ప్రధానం చేశారు. జీఎం పురస్కారాలకు ఎంపికైన విజేత వివరాలు ఇలా వున్నాయి. అకౌంట్స్ విభాగానికి సంబంధించిన షీల్డ్‌ను విజయవాడ డివిజన్ కైవసం చేసుకోగా,ఉత్తమ పరిశుభ్రత స్టేషన్ల నిర్వహణ డివిజన్‌గా హైదరాబాద్ డివిజన్ ఎంపికైంది. కమర్షియల్ షీల్డ్‌ను సికింద్రాబాద్ డివిజన్,సర్వేలు, నిర్మాణాలకు సంబంధించి సికింద్రాబాద్, గుంటూరు డివిజన్‌లకు షేరింగ్ షీల్డ్‌ను దక్కించుకున్నాయి. విద్యుత్ జనరల్ సర్వీసెస్ షీల్డ్‌ను విజయవాడ,హైదరాబాద్ డివిజన్‌లు సంయుక్తంగా దక్కించుకోగా ట్రాక్షన్(టిఆర్‌డి) షీల్డ్‌ను గుంతకల్లు డివిజన్ కైవసం చేసుకుంది. రన్నింగ్ రూములు,నిర్వహణ షీల్డ్‌ను గుంటూరు, నాందేడ్ డివిజన్‌లు సంయుక్తంగాను, ఉత్తమ డీజిల్/విద్యుత్ లోకో షెడ్‌గా సికింద్రాబాద్ డివిజన్‌లోని కాజీపేట విద్యుత్ లోకో షెడ్డు,ఉత్తమ ట్రాక్ మిషన్ల వినియోగానికి సంబంధించిన షీల్డ్‌ను గుంటూరు,గుంతకల్లు డివిజన్లు సంయుక్తంగా,ఉత్తమ రైల్వే ట్రాక్ షీల్డ్‌ను సికింద్రాబాద్,గుంతకల్లు డివిజన్లు సంయుక్తంగాను,లెవెల్ క్రాసింగ్‌ల ఎత్తివేతకు సంబంధించిన షీల్డ్‌ను హైదరాబాద్ డివిజన్,సివిల్ ఇంజనీరింగ్ షీల్డ్‌ను సికింద్రాబాద్, విజయవాడ డివిజన్లు సంయుక్తంగాను, ఇంజనీరింగ్ వర్క్స్ విభాగం షీల్డ్‌ను సికింద్రాబాద్, నాందేడ్ డివిజన్లు సంయుక్తంగాను,వంతెనల నిర్వహణకు సంబంధించిన షీల్డ్‌ను విజయవాడ డివిజన్,ఉత్తమ డెమో/మెమో/ఇఎంయు నిర్వహణకు సంబంధించిన షీల్డ్‌ను మౌలాలి డీజిల్ షెడ్లు దక్కించుకున్నాయి.


## మైనారిటీ యువతకు పారిశ్రామిక ఉపాధి శిక్షణ

### - న్యాయ మైనార్టీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్



విజయవాడ డిసెంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సొసైటీ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ నిర్వహణలో పారిశ్రామిక రంగంలో ఉపాధి, స్వయం ఉపాధికి ఇస్తున్న ఉచిత శిక్షణకు రాష్ట్రంలోని మైనార్టీలకు చెందిన యువత దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కోరారు. సంఘటిత రంగంలో ఉపాధి అవకాశాలను అందించడానికి మరియు అవసరమైన సహాయాన్ని అందించడం ద్వారా పారిశ్రామికవేత్తలు/స్వయం ఉపాధిని సృష్టించడానికి పరిశ్రమ ఆధారిత నైపుణ్యాలతో యువతకు సాధికారత కల్పించడానికి ప్రభుత్వ కృషి చేస్తున్నదని అన్నారు. ఇందులో భాగంగా సీడప్ నిరుద్యోగ యువత కోసం వివిధ నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. నైపుణ్యం కలిగిన యువతను అవసరమైన పరిశ్రమల యజమానులతో అనుసంధానించడం జరుగుతుందన్నారు . పరిశ్రమల అవసరాలకు సరిపోలని నైపుణ్యాలు ఉన్నవారికి, నాణ్యమైన రెసిడెన్షియల్ శిక్షణలను ఉచితంగా సీడప్ అందించి స్కిల్ గ్యాప్‌ని భర్తీ చేస్తుందని తెలిపారు. ఉచిత శిక్షణలో రవాణా, కెరీర్ కౌన్సెలింగ్, యూనిఫాం, వసతి, ఆహారం, స్టడీ మెటీరియల్, ఉద్యోగ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఎన్ ఎస్ డి సి ద్వారా సర్టిఫికేషన్, ఉద్యోగ నియామకాలు, పోస్ట్ జాబ్ ప్లేస్ మెంట్ కు మద్దతు కూడా ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో అన్ని జిల్లా కేంద్రాల్లో ఉన్న మైనార్టీ ల సంక్షేమ/మైనారిటీల ఫైనాన్స్ కార్యాలయాలలో మైనార్టీ యువత ఉచిత శిక్షణ పొందుటకు తమ దరఖాస్తు ఫారాలను అందించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ కోరారు.

## షార్ నుంచి స్పేడెక్స్ ఉపగ్రహాల ప్రయోగానికి సిద్ధం



ప్రయోగానికి సిద్ధంగా ఉన్న స్పేడెక్స్ ఉపగ్రహాలు

**శ్రీహరికోట (తడ), డిసెంబర్ 27 ప్రభాతవార్త** శ్రీహరికోట నుంచి స్పేడెక్స్ ఉపగ్రహాల ప్రయోగానికి శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. 220 కిలోల బరువు ఉన్న రెండు ఉపగ్రహాలను ఇప్పటికే పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్లో అనుసంధానం చేశారు. రాకెట్ శీర్షభాగంలోని హీట్‌షీల్డ్ మధ్య ఈ ఉపగ్రహాలను అత్యంత భద్రంగా అమర్చారు. కేవలం రెండు ఉపగ్రహాలు అంతరిక్షంలో డాకింగ్ అనబడే అనుసంధానం అవసరాన్ని గుర్తించడానికి ఈ ప్రయోగం జరపనున్నారు. అభివృద్ధి చేసిన సాంకేతిక వ్యవస్థలు మాత్రం గతానికన్నా భిన్నంగా ఉన్నాయి. డాకింగ్ మెకానిజంతో పాటు ఉపగ్రహాల బదిలీ సాంకేతికత ఇంటర్ శాటిలైట్ కమ్యూనికేషన్ లింక్, ఇతర ఉపగ్రహాల స్థితిగతులను తెలుసుకునే అంతర్‌నిర్మిత మేధస్సుతో ఈ ఉపగ్రహాలు రూపొందించారు. ఇందులోని హార్డ్‌వేర్ మరియు సాఫ్ట్‌వేర్ డిజైన్ ధ్రువీకరణ కూడా లక్ష్యంగా ఎంచుకున్నారు. కేవలం అంతరిక్షం నుంచి సమాచారాన్ని అందించడమే కాకుండా ఇంతకుముందే ప్రయోగించిన ఉపగ్రహాల, త్వరలో అంతరిక్షంలో ఇస్రో ఏర్పాటు చేయనున్న స్పేస్ స్టేషన్ వంటి వాటి పరిశోధనకు కూడా ఈ డాకింగ్ ఉపగ్రహాలు ఉపయోగపడనున్నట్లు చెప్తున్నారు. బెంగళూరులోని యుఆర్‌రావు శాటిలైట్ సెంటర్లో రూపొందించిన ఈ ఇస్రో ఉపగ్రహాలు ఈనెల 30న రాత్రి పిఎస్ ఎల్‌వి-సి60 రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టనున్నట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. ప్రయోగానికి 25 గంటలు ముందు కౌంట్‌డౌన్ మొదలుపెట్టనున్నారు.

## రైతు జీవన చిత్రం 'మట్టి మట్టి':ఆచార్య రాచపాళెం

**అనంతపురం, డిసెంబర్ 26, (ప్రభాతవార్త బ్యూరో)** ప్రఖ్యాత కవి దర్భశయనం శ్రీనివాసాచార్య రచించిన "మట్టి మట్టి" వ్యవసాయ కవితల సంపుటి పుస్తక పరిచయ సభ "స్పందన" అనంత కవుల వేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల లోని కామర్స్ సెమినార్ హాల్లో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ తెలుగు సాహిత్యం వ్యవసాయ జీవితాన్ని, రైతు కరువును, కన్నీళ్లను సమర్థవంతంగా



చిత్రించిందని తెలియజేశారు. కవి దర్భశయనం రైతుతో కలిసి దుఃఖించారని వ్యాఖ్యానించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన మరొక కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత బండి నారాయణస్వామి మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో రైతులు ఆత్మహత్య చేసుకున్నది ఒక్క అనంతపురం జిల్లాలోనేనని రాయలసీమ ఉద్యమ నేపథ్యాన్ని, అవసరాన్ని వివరించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న కళాశాల ఇంచార్జ్ శ్రీరాములు నాయక్ మాట్లాడుతూ ఇటువంటి రైతు కవిత్వం విద్యార్థుల మధ్య ఆవిష్కరించడం ముదావహం అన్నారు. ప్రముఖ విమర్శకులు తూముచర్ల రాజారామ్ "మట్టి మట్టి" పుస్తకాన్ని సమీక్ష చేశారు. కవిత్వంలో పత్ర హరితాన్ని కలిగిన కవి దర్భశయనం అని, గత రెండు దశాబ్దాలలో జరిగిన వ్యవసాయ విధ్వంసాన్ని బలంగా కవిత్వం ద్వారా వ్యక్తీకరించారని పేర్కొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రముఖ కవి, తెలుగు అధ్యాపకుడు డా. అంకె శ్రీనివాస్ మాట్లాడుతూ రాయలసీమలో రైతు ఆత్మహత్యలు ఎక్కువగా జరిగినందుకు వ్యవసాయ సాహిత్యం ఇక్కడి నుండే ఎక్కువగా వచ్చిందని తెలిపారు. తమ కుటుంబ అనుభవం, తన చుట్టూ ఉన్న రైతు జీవితాల వల్ల ప్రభావితమై "మట్టి మట్టి" కవితా సంపుటిని రాయడం జరిగిందని కవి దర్భశయనం శ్రీనివాసాచార్య అన్నారు. అనంతరం వ్యవసాయ నేపథ్యంలో కవితల పోటీలో విజేతలైన విద్యార్థులకు "స్పందన" అనంత కవుల వేదిక ప్రధాన కార్యదర్శి వి. చంద్రశేఖరశాస్త్రి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు యోగేశ్వర నాయుడు, అంకె మదన్ మోహన్, సాహితీవేత్తలు శాంతి నారాయణ, ఉప్పరపాటి వెంకటేశులు, తరిమెల అమరనాథరెడ్డి, రియాజ్, చెట్ల ఈరన్న పాల్గొన్నారు.

## ఎట్టకేలకు డిఆర్ఎంల నియామకం

### - విశాఖకు లలిత్ బొహ్రా
### - గుంటూరుకు ఆనంద్ మధుకర్
### - గుంతకల్లుకు చంద్రశేఖర్ గుప్తా

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 27,ప్రభాతవార్త** రాష్ట్రంలోని వాల్తేరు,గుంటూరు,గుంతకల్లు రైల్వే డివిజన్‌లతో పాటు దేశవ్యాప్తంగా ఇరవై మూడు రైల్వే డివిజన్‌లకు మేనేజర్‌లను ఎట్టకేలకు నియమిస్తూ రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని వాల్తేరు డివిజన్ డిఆర్ఎంగా లలిత్ బొహ్రా,గుంటూరు డిఆర్ఎంగా ఆనంద్ మధుకర్,గుంతకల్లు డిఆర్ఎంగా చంద్రశేఖర్ గుప్తాలను నియమించారు. అలాగే వెస్ట్ సెంట్రల్ రైల్వేలోని కోట డిఆర్ఎంగా అనిల్ కల్రాను, జాబల్పూర్-కమల్ కుమార్ తెల్రేజా,నార్త్ వెస్ట్రన్ రైల్వే అజ్మీర్ డివిజన్‌కు రాజు భుట్రా,పశ్చిమ రైల్వే రత్లాం-అశ్వినీకుమార్,నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్‌కు బేలమీనా,బెంగళూరు డివిజన్‌కు అమితేష్ కుమార్ సిన్హా,సెంట్రల్ రైల్వే ముంబై-హిరేష్ మీనా,అంబాలా డివిజన్-వినోద్ భాటియా, రాయ్‌పూర్-కోగంటి సాంబశివరావును,లమ్డింగ్ డిఆర్ఎంగా సమీర్ లోహానిని,మల్దా-మనీష్ కుమార్ గుప్తా,పశ్చిమ రైల్వే ముంబై డిఆర్ఎంగా పంకజ్ సింగ్‌ను,చక్రధర్ పూర్‌కు తరుణ్ హురియను, లక్నోకు గౌరవ్ అగర్వాల్,షోలాపూర్‌కు సుజీత్‌మిశ్రా,ఇజ్జత్‌నగర్‌కు వీనసిన్హా,సెంట్రల్ నాగ్‌పూర్-వినాయక్ గార్డ్, బిలాస్‌పూర్-రాజ్‌కమల్ ఖోయివాల్,పూణే-రాజేష్ కుమార్ వర్మ,సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే నాగ్‌పూర్-దీపక్ కుమార్ గుప్తాలను డిఆర్ఎంలుగా నియమించారు.

## జాతీయ వాలీబాల్ టోర్నీలో పాల్గొనే టీమ్ ఎంపిక

### - శాప్ చైర్మన్ రవినాయుడు

**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** రాజస్థాన్‌లోని జైపూర్‌లో జనవరి 7వ తేదీ నుంచి 13వ తేదీ వరకు సీనియర్ నేషనల్ వాలీబాల్ టోర్నీలు నిర్వహిస్తున్నట్లు శాప్ చైర్మన్ రవినాయుడు తెలిపారు. ఏపీ తరపున ఈ పోటీల్లో పాల్గొనేందుకు వాలీబాల్ టీం ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు చెప్పారు. స్వయంగా క్రీడాకారుల ప్రతిభను పరిశీలిస్తున్నామని అన్నారు. గత నాలుగేళ్లుగా ప్రోత్సాహకం లేక రాష్ట్రంలో వాలీబాల్ క్రీడాకారులు ఇబ్బందులు పడ్డారన్నారు. ఏపీ నుంచి వాలీబాల్ టీంను నేషనల్ గేమ్స్‌కు ఎంపిక చేయడానికి జగన్ ప్రభుత్వంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. వాలీబాల్‌లో గొప్ప మెడల్స్ సాధించిన క్రీడాకారులు రాష్ట్రంలో చాలా మంది ఉన్నా ప్రోత్సాహం కరవైందని చెప్పారు. ఓపెన్ సెలక్షన్లు పెట్టి జాతీయ వాలీబాల్ పోటీలకు టీంలను ఎంపిక చేస్తున్నామని అన్నారు.

## మిస్టరీ వీడిన డెడ్‌బాడీ డోర్ డెలివరి

### - వంద మంది పోలీసులతో కేసు ఛేదించిన పోలీసులు
### - అత్తింటి వారిని బెదిరించటానికి పర్లయ్య హత్య

**ఉండి,డిశంబరు,27: ప్రభాతవార్త.** ఇద్దరు భార్యలు,మరో ప్రియురాలు బ్యాంకు ఖాతాలో కావల్సిన నగదు. ఇవేమీ అతనికి సంతృప్తినివ్వలేదు. మరింత ఆస్తిని పోగేసుకుని మహారాజు అయిపోవాలనుకున్నాడో ఏమో తెలియదు గాని నమ్మి వచ్చిన రెండవ భార్య వాటా ఆస్తిని కాజేసేందుకు కుట్రపన్నాడు. నేరాలకు పాల్పడి అత్తింటి వారిని,వదినను భయపెట్టాలని నిర్ణయించుకుని ఆఖరుకి దారుణాలకు పాల్పడ్డాడు. నిండు ప్రాణాన్ని బలితీసుకుని చివరకు కటకటాల పాలైనాడు. అలాగే హత్యకు సహకరించిన రెండవ భార్య రేవతి,ప్రియురాలు సుష్మలను సైతం జైలుపాలు చేసాడు.యండగండిలో డెడ్ బాడీ డోర్ డెలివరీ కేసులో ప్రదాన నిందితుడైన తిరుమాని శ్రీధర్ వర్మ వృత్తాంతం ఇది. సుమారు వంద మంది పోలీసులు పదిరోజులపాటు కష్టపడి డెడ్ బాడీ డోర్ డెలివరీ కేసును ఛేదించారు. ఈ సందర్భంగా నిందితులను పోలీసులను శుక్రవారం మీడియా ముందుంచారు. అనంతరం పశ్చిమ గోదావరి జిల్లా సూపరెంటెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్.పి) అద్నాన్ నయీం అస్మి మీడియాకు శుక్రవారం సమాచారం ఇచ్చారు. డెడ్‌బాడీ డోర్ డెలివరీ కేసు దర్యాప్తు పూర్తయ్యిందని ఈ నెల 19న మాకు సమాచారం వచ్చిందని వెంటనే ఘటనా స్థలానికి వెళ్లి దర్యాప్తు మొదలుపెట్టామన్నారు. డెడ్‌బాడీ ఎలా వచ్చింది అనే కోణంలో దర్యాప్తు మొదలు పెట్టామన్నారు. రంగరాజు కుమార్తెలు తులసి, రేవతి మధ్య గొడవలు ఉన్నాయి. రేవతికి 2016లో శ్రీధర్‌వర్మతో పెళ్లి జరిగింది. తులసిని భర్త వదిలేయడంతో తండ్రి ఇంటికి వచ్చి ఉంటోంది. రంగరాజుకి 2.50ఎకరాల పొలం కొంత స్థలం బంగారం ఉన్నాయి.ఈ కేసులో రేవతి,వర్మ, సుష్మ అను పాత్రలు ఉన్నాయి. సుష్మకి ఇదివరకే రెండు పెళ్లిళ్ల జరిగాయి.శ్రీధర్ వర్మతో ఫేస్ బుక్ పరిచయం అయ్యింది .ప్రస్తుతం ఇద్దరు కలిసే ఉంటున్నారని వర్మకు, సుష్మకి ఇద్దరికీ మూడేసి పెళ్లిళ్ల జరిగాయని తెలిపారు. తులసికి ఉన్న అవసరాన్ని వర్మ వాడుకున్నారన్నారు. పర్లయ్యను భార్య వదిలేసిందని అతనికి కుటుంబ సభ్యులు ఉన్నా పట్టించుకునే వారు లేకపోవడంతో అందుకే వర్మ పర్లయ్యను తన పథకానికి ఎరగా వాడుకున్నాడు. డెడ్‌బాడీ



మీడియాతో మాట్లాడుతున్న ఎస్పీ నయీం అస్మి

వచ్చిన రోజు వర్మ అక్కడి నుంచి పరారు అయ్యాడు.తులసి నుంచి డబ్బులు వసూలు చేయాలని వర్మ పన్నాగం పన్నాడు.ఆ డబ్బులను రేవతి, వర్మ, సుష్మ పంచుకోవాలని చూశారు.డబ్బులు వచ్చాక శవాన్ని సముద్రంలో పడేస్తామని వర్మ కుటుంబ సభ్యులను నమ్మించాడు. చాలా జాగ్రత్తలు తీసుకుని ఈ కుట్రకు పన్నాగం పన్నారు. పోలీసులనే విస్తుపరిచేలా ఈ ఘటన ఉంది అని పర్లయ్యను సుష్మకి ఉన్న పొలంలో హత్య చేశారు. తాగి ఉన్న సమయంలో నైలాన్ తాడుతో కట్టి చంపారని తెలిపారు. పర్లయ్యకు ముందు మరో వ్యక్తిని చంపాలని వర్మ ప్లాన్ చేశాడన్నారు.

# తిరుమల సమాచారం

## భర్తతో కలిసి శ్రీవారి ఆశీస్సులందుకున్న సింధు

**తిరుమల,డిసెంబర్ 27ప్రభాత వార్తప్రతి నిధి:** నూతన దంపతులు బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పివి సింధు వివాహమైన తరువాత తొలిసారిగా శుక్రవారం శ్రీవారి అభిషేకసేవలో పాల్గొన్నారు. భర్త దత్తవెంకటసాయితో కలసి వేకువ జామున ఆలయంలోనికి చేరుకున్న సింధు ఎంతో విశిష్టమైన స్వామివారి అభిషేకసేవలో తరించారు. కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందు కున్నారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ స్వామివారి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి స్వామికి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సులకు తిరుమలలో దర్శనాలు

### - వారంలో రెండు రోజులు లేఖలకు అనుమతి

**తిరుమల,డిసెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నో వివాదాలు...తెలంగాణా ప్రజల నిరీక్షణకు స్వస్తిపలుకుతూ తెలంగాణా ప్రజాప్రతినిధుల లేఖలకు ఆ ప్రాంత భక్తులకు దర్శనాలు కల్పించాలని టిటిడి నిర్ణయించింది. ఇప్పటికే తెలంగాణా ప్రజాప్రతినిధులు ఎంపిలు ,ఎంఎల్‌సిలు, ఎంఎల్ఎల నుండి తీవ్రంగా అసహనం చెందిన రోజులు ఉండటంతో ,టిటిడి బోర్డులో తెలంగాణా సభ్యులు ఉండటంతో వారి కోరిక మేరకు తాజాగా టిటిడి బోర్డు నిర్ణయం మేరకు జనవరి నుండి వారంలో రెండు రోజులు రద్దీలేని సోమ,బుధవారాల్లో ఆరుమందికి సిఫార్సు లేఖల ద్వారా విఐపి బ్రేక్ కల్పించాలని నిర్ణయించారు.

ఇకపై వారంలో రెండు రోజులు తెలంగాణా ప్రాంత ప్రజాప్రతినిదుల లేఖలను అనుమతినిస్తామని టిటిడి తెలిపింది. అయితే అధికారికంగా నేడు టిటిడి అధికారులు వెల్లడించే అవకాశంఉంది.

## శ్రీవారి అభిషేకసేవలో తమిళనాడు గవర్నర్ రవి



**తిరుమల,డిసెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి అభిసేవసేవలో శుక్రవారం వేకువజామున తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి కుటుంబంతో పాల్గొన్నారు. ఆలయం వద్దకు విచ్చేసిన గవర్నర్ రవి దంపతులకు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ సాంప్రదాయంగా స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలోని శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి స్వామికి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఎస్ఇడి భక్తుల క్యూలైన్లు అల్లంతదూరం!

### - ఎటిసి నుండి మార్చిన టిటిడి అధికారులు

**తిరుమల,డిసెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వస్తున్న భక్తులకు సంతోషకరమైన గోవిందుని దర్శనమ్ చేయించాలని ఓ వైపు ప్రణాళికలు సిద్దం చేస్తున్న టిటిడి అధికారులు తాజాగా శుక్రవారం 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు(ఎస్ఇడి) టిక్కెట్ భక్తుల క్యూలైన్‌ను అల్లంతదూరం పెట్టారు. ఎక్కడో పద్మావతిపార్కులోని అక్కగార్లగుడి వద్ద నుండి ఈ ఎస్ఇడి దర్శనాల భక్తులను క్యూలైన్లో అనుమతించడంతో కొందరు భక్తులు చేతిలో టిక్కెట్లు కలిగి ఉన్నా ఎక్కడ నుండి వెళ్ళాలనేది తెలియక అవస్థలు పడ్డారు.సాధారణంగా ప్రతినెలా ఆన్‌లైన్‌లో విడుదల చేసే 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు(ఎస్ఇడి) టిక్కెట్లు కలిగిన భక్తులను వైకుంఠం-1క్యూకాంప్లెక్స్‌కు సమీపంలోని ఏటిసి కారు పార్కింగ్ వద్ద షెడ్డులోంచి ఆలయంలోనికి అనుమతించేవారు. దీనివల్ల ఆ దర్శన భక్తులు రోజుకు 25వేలమంది వరకు తమిళనాడు, కర్నాటక, తెలుగురాష్ట్రాలు, కేరళ, ఒరిస్సా, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందినవారు తిరుమలకు వస్తే ఏటిసి కారుపార్కింగ్ షెడ్డునుండి అనుమతించేవారు. అయితే శుక్రవారం ఒక్కసారిగా ఈ ప్రవేశ క్యూలైన్‌లను పద్మావతిపార్కునుండి అమలుచేయడంతో ఎస్ఇడి దర్శన టిక్కెట్లు కలిగిన భక్తులు మధ్యాహ్నం 12.30గంటల ప్రాంతంలో అవస్థలు పడ్డారు. కొందరు క్యూలైన్ తెలియక సర్వదర్శనమ్ భక్తుల క్యూలైన్లో కలిసిపోయారు. ఇలా ఒక్కసారిగా ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా చేయడంతో భక్తులు ఇబ్బందులకు గురయ్యారు. ఒకవైపు తిరుమలకు వచ్చిన భక్తులకు సకల సౌకర్యాలు,సంతృప్తికర దర్శనమ్ చేయించాలని టిటిడి అదికారులు ఆలోచన చేస్తుండగా మరోవైపు ఇలా చేయడంతో భక్తులు నిట్టూర్చారు.

మరీ భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో క్యూలైన్ పొడిగించారా లేక ప్రయోగాత్మకంగా ఎస్ఇడి లైన్‌ను ఇలా పరిశీలించారా అనేది మాత్రం దేవునికే ఎరుక.

## గంజాయి రవాణాపై దృష్టి సారించండి: దొరికితే పిడి యాక్టు

### ఎస్‌పి సుబ్బరాయుడు - వన్‌టౌన్ పోలీసు స్టేషన్ తనిఖీ

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 27 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ప్రశాంత వాతావరణంతో పాటు దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తిరుపతిజిల్లా ఎస్‌పి ఎల్.సుబ్బరాయుడు వన్‌టౌన్ పోలీసులను ఆదేశించారు. శుక్రవారం ఆయన వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేసారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో శ్రీకాళహస్తికి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఇక్కడ ఇటీవల కాలంలో గంజాయి బ్యాచ్ కార్యకలాపాలు అధికమైనట్లు పట్టుబడుతున్న కేసులను బట్టి తెలుస్తుందన్నారు. గంజాయి,ఐటి లిక్కర్,చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.రౌడీ షీటర్స్,ట్రబుల్ మాంగర్స్ పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. అక్రమ రవాణాలను పూర్తిగా అరికట్టాలన్నారు.అలాంటి వారిపై అవసరమైతే పిడి యాక్టు ప్రయోగించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. శ్రీకాళహస్తి పట్టణం పురాతన కాలం నాటిదని ఇక్కడ వీధులలో చాలా ఇరుకుగా ఉన్నాయని అయితే పోలీసులు సంయమనంతో సమయస్ఫూర్తితో పని చేయాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ నేరనియంత్రణే ప్రధమ కర్తవ్యంగా పని చేయాలన్నారు. అసాంఘీక కార్యక్రమాలు జరగకుండా చట్టాలను కఠినంగా అమలు చేయాలన్నారు. అక్రమ రవాణాను అరికట్టాలని అలా పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు బనాయించాలని ఆదేశించారు. ఎన్‌ఫోర్సుమెంటు విధులను పెంచాలని, అనుమానితులు, పాత నేరస్తులపై నిరంతర నిఘా ఏర్పాటు చేసి అప్రమత్తంగా ఉంటూ తనికీలు చేయాలన్నారు. ఇక బీట్ సిస్టంను బలోపేతం చేసుకొని సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.కాగా ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయటానికి వార్డుల్లో పోలీసు సభలు ఏర్పాటు చేసి చట్టాలు, పోలీసుల సహాకారం గురించి వివరించాలని సూచించారు. ముఖ్యంగా సైబర్ నేరాలు గ్రామాలకు పాకుతుంది. అమాయకులు అవగాహన లేని వారిని మోసం చేసే ముఠాలు తయారయ్యాయన్నారు. గ్రామాల్లో గ్రూపు తగాదాలు తలెత్తకుండా ఫిర్యాదుల అందిన వవెంటనే వెళ్ళి పరిష్కరించాలని సూచించారు.



శ్రీకాళహస్తి వన్‌టౌన్‌లో కంప్యూటర్ గదిని ప్రారంభిస్తున్న జిల్లా ఎస్‌పి సుబ్బరాయుడు

వార్త

మన మనస్సే మనకు పెట్టని కోట. అదిగాని దెబ్బతింటే జీవిత సమరంలో మనం ఓడిపోతాం.

-రాజాజి

# సంస్కరణల సారధి

ఆర్థిక సంస్కరణల సారధి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూశారు. వయో సంబంధిత సమస్యలతో తన నివాసంలోచికిత్స పొందుతూ గురువారం రాత్రి ఆకస్మికంగా స్పృహ కోల్పోవడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆయన ప్రాణాలు కాపాడేందుకు వైద్యుల బృందం చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో రాత్రి తొమ్మిది గంటల యాభై నిమిషాల ప్రాంతంలో తుదిశ్వాస విడిచారు. ప్రస్తుత పాకిస్థాన్‌లో ఉన్న పంజాబ్‌లోని గహ్‌లో 1932 సెప్టెంబరు 26న అతి సాధారణమైన సిక్కు కుటుంబంలో పుట్టి అంచలంచెలుగా ఎదిగి భారత దేశ అత్యున్నతమైన ప్రధానమంత్రి పదవిని అధిష్టించారు. ఆయనకు ప్రధానమంత్రితో సహా ఏ పదవులు ఇచ్చినా అవే ఆయనను వెతుక్కుంటూ వచ్చాయి తప్ప వాటికోసం ఎన్నడూ వెంపర్లాడలేదని చెప్పవచ్చు. దేశ విభజన సమయంలో ఆయన కుటుంబం భారత్‌కు వచ్చి అమృత్‌సర్‌లో స్థిరపడ్డారు. చిన్నవయసులోనే తల్లి చనిపోవడంతో నానమ్మ వద్దనే ఆయన పెరిగారు. ఆర్థిక కష్టాలను భరిస్తూనే ఆయన విద్యాభ్యాసం సాగింది. అసాధారణ ప్రతిభతో స్కాలర్‌షిప్‌లు పొందుతూ ఉన్నత విద్యను అభ్యసించారు. పంజాబ్ యూనివర్సిటీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకొని కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థికశాస్త్రంలో పట్టా అందుకున్నారు. భారత్‌కు వచ్చి పంజాబ్ యూనివర్సిటీలో అధ్యాపకుడిగా చేసిన మళ్లీ హాక్స్‌వాడ్ వెళ్లి పిహెచ్‌డిలో చేరి భారత్ ఎగుమతుల సామర్థ్యంపై థీసెస్ సమర్పించారు. ఆ తర్వాత పంజాబ్ యూనివర్సిటీలోనే సీనియర్ అధ్యాపకుడిగా, రీడర్‌గా, ప్రొఫెసర్‌గా సేవలందించారు.ఇక ఐక్యరాజ్య సమితిలో కొంతకాలం పనిచేశారు. ఆర్థికశాఖలో ఆయన ప్రస్థానం 1972లో ప్రారంభం అయింది. నాలుగేళ్లలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి ఆ తర్వాత ఆర్‌బిఐ గవర్నర్‌గా ఇలా ఎన్నో పదవులు ఆయనను వరించాయి. 1991లో మన్మోహన్‌సింగ్ జీవితంలో అనూహ్యమైన మార్పు చోటు చేసుకుంది. ఆనాడుభారత్ తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. అలాంటి విపత్కర పరిస్థితుల్లో అప్పటి ప్రధాని పివి నరసింహా రావు కీలకమైన నిర్ణయం తీసుకున్నారు. రాజకీయాలతో ఏ మాత్రం సంబంధంలేని మన్మోహన్ సింగ్‌ను ఏకంగా కేంద్ర ఆర్థిక మంత్రిగా నియమించారు. అప్పట్లో ఎందరో రాజకీయ నేతలే కాదు, ఆర్థిక నిపుణులు కూడా ఈ నిర్ణయంపై పెదవి విరిచారు. కానీ అందరి ఊహలను తలకిందులు చేస్తూ ఆనాడు చేపట్టిన ఆర్థిక సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థలో సమూలంగా మార్పు తెచ్చాయి. ఎగుమతులను ప్రోత్సహించడానికి, రూపాయి విలువ తగ్గించడం, విదేశీ పెట్టుబడులకు బాటలు పరచిన ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించిన అన్ని చరిత్రల్లో గుర్తుండిపోయే నిర్ణయాలే. అన్నింటికంటే మించి మన్మోహన్ సింగ్ జీవితంలో 2004లో ఊహించని రాజకీయ పరిశీలకుల అంచనాకందని సంఘటన చోటు చేసుకుంది. లోక్‌సభ ఎన్నికల్లో ఆనాడు కాంగ్రెస్ సారథ్యంలోయుపిఎ మెజారిటీ సాధించడంతో సోనియా గాంధీ ప్రధాని కావడం ఖాయమనుకున్నారు.కానీ అనుకోని పరిస్థితులు నెలకొనడం కొన్ని కారణాలతో ఆమె ప్రధానమంత్రి పదవిని త్యాగం చేయాల్సి వచ్చింది. ఆనాడు కాంగ్రెస్‌పార్టీలో ప్రణబ్ ముఖర్జీ లాంటి ఉద్దండులు ఎందరో ఈ పదవికి పోటీపడ్డారు. కానీ, సోనియా గాంధీ మాత్రం సౌమ్యుడు, వివాదరహితుడు, మేధావి అయిన మన్మోహన్ సింగ్‌వైపే మొగ్గుచూపడంతో 13వ దేశ ప్రధానిగా మన్మోహన్ సింగ్ బాధ్యతలు చేపట్టారు. అత్యున్నత పదవిలో కూడా పదేళ్లపాటు నిరాటంకంగా కొనసాగడమే కాక విప్లవాత్మకమైన నిర్ణయాలు ఎన్నో తీసుకున్నారు. భూసేకరణ చట్టాన్ని అధునీకరించి, ప్రభుత్వ పథకాలు, మౌలిక వసతుల ప్రాజెక్టుల్లో భూములు కోల్పోయిన అధిక పరిహారం పునరావాసం అందించేలా చర్యలు తీసుకున్నారు. దేశంలో మూడు కోట్ల మంది చిన్నకారు రైతులకు డెబ్బై రెండు కోట్ల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత మన్మోహన్ సింగ్ ప్రభుత్వానికే దక్కుతుంది. రుణమాఫీపై ఆయన ప్రభుత్వం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయం కారణంగానే యుపిఎ వరుసగా రెండోసారి అధికారంలోకి రాగలిగిందని చెప్పవచ్చు. ఇక పూర్తిస్థాయి మెజారిటీ లేకపోయినా, రాజ్యసభలో మహిళా బిల్లుకు ఆమోదముద్ర వేయించగలిగాడు. మన్మోహన్ సింగ్ పాలనలోనే దేశంలో 2జి, 4జి సేవలు ప్రారంభంతో మొబైల్ సాంకేతిక విప్లవం అందుకుంది. ఆధార్‌కార్డుల జారీ మొదలైంది ఆయన కాలంలోనే. గ్రామీణ పేదలకు యేడాదికి వందరోజుల పనికి గ్యారంటీ కల్పించి ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చారు. ఆయన కాలంలో ప్రభుత్వ పరంగా కొన్ని అవకతవకలు జరిగినా, ఆయనను ఎవరు అవినీతి పరుడు అంటూ విమర్శించలేదు. బహుశా రాజకీయాల్లో మూడు దశాబ్దాల పాటు కొనసాగినా, ఏ మాత్రం అవినీతి జిడ్డు అంటని నాయకుల్లో మన్మోహన్ సింగ్ అగ్రగణ్యుడుగా చెప్పొచ్చు. నిజాయితీలో మచ్చలేని వ్యక్తిత్వానికి ప్రతీకగా చెప్పుకోవచ్చు. ప్రజాజీవితంలో నాయకులు పాటించాల్సిన విలువలు ఆదర్శంగా, అనుకరణీయంగా మన్మోహన్ ఉంటారనే దాంట్లో సందేహం లేదు. ఏదిఏమైనా ఆయన నిరాడంబర జీవితం సార్థకమైంది. మాటల మనిషి కాదు. తాను చేతల మనిషినని రుజువు చేసుకున్నారు. తనువు చాలించినా తరాలు అంతరించినా ఆయన చేసిన ఆర్థిక సంస్కరణలు, చేపట్టిన పనులు, పథకాలు ఆయనను ప్రజాహృదయాల్లో సజీవంగా నిలుపుతాయి.

జీవితం ఒక పాఠశాల వంటిది. ఇక్కడ ప్రతి బాధ, ప్రతి హృదయం విదారకత మనకు అమూల్యమైన పాఠాన్ని నేర్పుతుంది.



స్వామి వివేకానంద

భగవంతుడు బంధువుల్ని ఇస్తాడు. స్నేహితుల్ని మనల్నే ఎంచుకోమంటాడు. ఎందుకంటే స్నేహితులు ఆత్మ బంధువులు.



మార్టిన్ లూథర్‌కింగ్

## ప్రజావాక్కు



### పేదరికం నిరుద్యోగాలకు మూలకారణం

ఒక్క ఐడియా మీ జీవితాన్నే మార్చేస్తుంది అన్న యాడ్ లాగా నిరక్షరాస్యత నిర్మూలన అనేది ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపుతుంది. ఇది ఒక రాష్ట్రానికో, దేశానికో సంబంధించిన సమస్యకాదు. ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలనే అతలాకుతలం చేస్తున్న సమస్య. ఆర్థిక వ్యవస్థలు చిన్నాభిన్నమైన దేశాలఉనికినే ప్రశ్నిస్తున్న సమస్య. జనాభా తక్కువగా ఉన్న ఒకనాటి కాలంలో ప్రాథమిక విద్య వరకు చదువుకున్న వారికి కూడా జీతం తక్కువైనా వారి స్థాయికితగ్గ ఉద్యోగంలభించేది.మహిళలు ఉద్యోగం చేయడం కోసం ముందుకు రాని రోజులవి. ఐదవ తరగతి చదివిన వాళ్లు కూడా వార్డు మెంబర్లుగా, పంచాయతీ బోర్డు ప్రెసిడెంట్లుగా, ఇంకా చిన్నాచితకా ఉద్యోగాలు చేసేవారు. కానీ ఇప్పుడు విద్యారంగం పట్ల ప్రభుత్వాల చిన్న చూపుతో ప్రైవేట్ రంగం వేళ్లానుకొనిపోయింది.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### సుగుణాలు అలవడాలి

మనిషికి భయం భక్తి ఉండాలి. లేకుంటే కఠిన చట్టాలకు కూడా భయపడకుండా ప్రవర్తిస్తుంటారు. మహిళలపై పాశవికంగా జరుగుతున్న అత్యాచారాలు, హత్యలపై ప్రజలు రోడ్డెక్కి నిరసనలు, నినాదాలు చేస్తుంటే, ఏదో ఒక చోట ఇలాంటివి పునరావృతం కావడం చాలాబాధాకరం. మానవ మృగాలకు ఎన్ని శిక్షలువేసినా తక్కువే.సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లయిన మనదేశంలో ఇక నుంచి అయినా తగ్గుముఖం పట్టాలి.మానవుడికి భయం భక్తి తోడయితే సుగుణాలువెతుక్కుంటూ వస్తాయి.అరాచకాలు ఎక్కువ కావడానికి కారణం బాల్యంలో తల్లిదండ్రుల ప్రేమకు నోచుకోకపోవడమే అని నిపుణులు చెబుతారు.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

### రెచ్చిపోతున్న సైబర్ కేటుగాళ్లు

ప్రజల కష్టార్జితాన్ని సులువుగా నిమిషాలలో దోచేస్తున్నారు నేడు సైబర్‌నేరగాళ్లు. వీరి బారినపడి నిత్యం ఎందరో అమాయకులు మోసపోతున్నారు. రోజుకో తీరున, రోజుకోపేరున కొత్త రకాల మోసాలతో జనాలని దోచుకుంటున్నారు. దీనిపై వెంటనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గట్టి చర్యలుతీసుకోవాలి. బ్యాంకులు కూడా కొత్తరకం టెక్నాలజీని వినియోగించి ధనాన్ని కాపాడే ప్రయత్నం చేయాలి.

-ఎం. రామచందర్, జనగామ

### ప్రైవేటీకరణ దిశగా భారత రైల్వేలు

భారతదేశంలో కరోనా వైరస్‌వ్యాప్తి నుండి కేంద్రప్రభుత్వ విధానాల కారణంగా రైల్వే సామాన్యుడికి దూరమవుతూ వస్తోంది. ఓ పథకం ప్రకారం రైల్వేను ప్రైవేట్‌పరం చేయడానికి కేంద్రం అనుసరిస్తున్న విధానాలతో సామాన్య ప్రయాణికులకు చుక్కలు కనిపిస్తున్నాయి.నిత్యందేశవ్యాప్తంగా కోట్లాదిమంది ప్రయాణికులు రైళ్ల ద్వారా రాకపోకలు సాగిస్తున్నారు. జనరల్ బోగీల్లో ప్రయాణించే సామాన్యులపరిస్థితి దయనీయంగా ఉంది. సీట్లు తక్కువగాఉండటం, స్థలంలేకపోవడం,తొక్కిసలాటలు, గాయాలు, కొన్నిసందర్భాల్లో ఊపిరాడక చిన్నారుల ప్రాణాలు పోయిన సందర్భాలున్నాయి. రెండో అతిపెద్ద రవాణావ్యవస్థగా ఉన్న రైల్వేలు ప్రజలకు అందిస్తున్న సేవలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. అదే సమయంలో దూర ప్రాంత ప్రయాణాలకు అనువుగా ఉండే అనేక రైళ్లలో స్లీపర్ క్లాస్ బోగీల కుదింపు వేగంగాజరుగుతోంది.లాభార్జన కోసం జనరల్‌బోగీలను కుదించడంతో సామాన్య ప్రయాణికులు నరకం అనుభవిస్తున్నారు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### ప్రజలపై అధిక భారం

యేటా సంక్రాంతి తదితర పండగ రోజుల్లో ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు ప్రయాణికుల నుంచి ఇష్టానుసారం సొమ్ము వసూలు చేస్తున్నారు. ప్రైవేట్‌ట్రావెల్స్ బస్సులు లెక్కకు మిక్కిలిగా ఉన్నాయి. సాధారణ రోజుల్లో వీటికి పెద్దగా డిమాండ్ ఉండకపోవడంతో ప్రయాణికులనుంచి నిర్ణీతమొత్తంలో సొమ్మును వసూలు చేస్తుంటారు. పండగ రోజుల్లో మాత్రం వీరిని నియంత్రించలేకపోతున్నారు. ఏరోజుల్లోనైనా సరే ప్రయాణించే దూరాన్ని బట్టి నిర్ణయించిన టికెట్‌ల ధరల ప్రకారమే ప్రయాణికుల నుంచి సొమ్మును వసూలు చేయాలనేది నిబంధన. దీన్ని అతిక్రమించే వారిపై రవాణా చట్ట ప్రకారం చర్యలు తీసుకొనే అధికారం రవాణా శాఖ అధికారులకు ఉంటుంది.

-డి. రామిరెడ్డి, కర్నూల్ జిల్లా

### అండర్ బ్రిడ్జిలను నిర్మించాలి

రెండు తెలుగు రాష్ట్రాల్లో అండర్ బ్రిడ్జిలను నిర్మించాలి. ఇంకా చాలాచోట్ల అండర్ బ్రిడ్జిలు నిర్మించుటకు సంబంధిత అధికారుల నుంచి ప్రతిపాదనలు తీసుకోవాలి. రైల్వేశాఖ అండర్ బ్రిడ్జిలకు ప్రాధాన్యంఇస్తుంది. అండర్ బ్రిడ్జిల నిర్మాణం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలగదు. రైల్వేశాక సంబంధిత అధికారులతో సమన్వయంచేసుకొని అండర్‌బ్రిడ్జి నిర్మాణానికిశ్రీకారం చుట్టాలి.

- షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ప్రజాస్వామ్యాన్ని ప్రహసనం చేయొద్దు

**చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ స్పందిస్తూ ప్రపంచం మన ప్రజాస్వామ్యాన్ని గమనిస్తుందని పార్లమెంటులో అంతరాయాలు, ప్రజా విశ్వాసాన్ని అంచనాలను అపహాస్యం చేస్తున్నాయని అత్యంత నిబద్ధతతో సేవ చేయాలన్న మన ప్రాథమిక కర్తవ్యాన్ని విస్మరిస్తున్నామని మనం చర్చించాలనుకున్న విషయాల్లో అస్పష్టత ఉన్నప్పుడు గందరగోళం మాత్రమే చూస్తాం అంటూ ప్రతిపార్లమెంట్ సభ్యుడు తమ మనసుపెట్టి ఆలోచించాలని కోరారు. మరొక వక్క చర్చించాల్సిన సమస్యలు ఏమిలేనట్లు సమావేశాల కాలాన్ని ఏడాదికి ఏడాది కుదించివేస్తున్నారు. 1952-57 మొదటి లోక్‌సభ సగటున ఏడాదికి 175 రోజులు జరిగితే 2019- 24 పదిహేడవ లోక్‌సభ కేవలం 55రోజలకే తగ్గిపోయింది. ఏదిఏమైనా ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మగా రాజ్యాంగానికి పుట్టినిల్లుగా భావిస్తున్న చట్టసభల్లో కార్యక్రమాలు జరుగుతున్న తీరు అందరిని కలిచివేస్తున్నది.**

దామెర్ల సాయిబాబ

ఎన్నో ప్రజాసమస్యలు ప్రభుత్వ విధానాలు కూలంకషంగా చర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సిన శాసనసభ సమావేశాలు వ్యూహ, ప్రతివ్యూహాలు, ఎత్తులు పైఎత్తులు, ఆరోపణలు, ప్రత్యారోపణలతో రణగొణధ్వనుల మధ్య సాగడం అత్యంత దురదృష్టకరం. గౌరవ సభ్యులు, గౌరవ సభ్యులంటూనే ఏమాత్రం హుందాగా వ్యవహరించకపోవడం, వ్యక్తిగత దూషణలకు కూడా దిగడంపై ప్రజాస్వామ్యవాదులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శాసన సభలో కొందరు ప్రవర్తిస్తున్న తీరు ఉన్నతమైన చట్టసభలపట్ల ప్రజలు రోజురోజుకూ గౌరవభావం తగ్గిపోయేలా చేస్తున్నది. శాసనసభలో జరుగుతున్న కార్యకలాపాలను లక్షలాది మంది టీవీల ద్వారా వీక్షిస్తున్నారనే విషయం గౌరవ శాసన సభ్యులకు తెలియందికాదు. ఆశ్చర్యకరం ఏమిటంటే ప్రజలు గమనిస్తున్నారని పదేపదే గుర్తుచేస్తున్న బాధ్యత గల నేతలే కొన్ని సందర్భాల్లో గీత దాటిపోతున్నారు. ఇక నచ్చని విషయాలు మాట్లాడుతున్నప్పుడు పెద్దగా కేకలు పెట్టడం, మాట్లాడేవారిని అడ్డుకోవడం, రన్నింగ్ కామెంట్రీలు సర్వసాధారణమైపోయాయి. ఇటు అధికార ప్రతిపక్షంలో, అటు ప్రధాన ప్రతిపక్షంలోనూ కొందరు సభ్యులు వ్యవహరిస్తున్న తీరు అభ్యంతరకరంగా ఉంది. మాట్లాడాల్సిన విషయం గురించి వివరాలు సేకరించకుండా అధ్యయనం చేయకుండా సభకు వచ్చి 'సబ్జెక్టు' లేకపోవడంతో రెచ్చగొట్టేవిధంగా మాట్లాడడం మరికొన్ని సందర్భాల్లో చోటుచేసుకుంటున్నది. దీంతో అకారణంగా ఉద్రిక్తత నెలకొని అసలు చర్చ జరగకుండానో, పక్కదారిపడుతున్నది. ఎవరో ఒకరు అసందర్భ సమస్య లేవనెత్తడం, దానిపై ప్రధాన పక్షం పట్టుబట్టడం, పాలకపక్షం భీష్మించుకొని కూర్చోవడం పరిస్థితి అదుపుకాక సమావేశం అర్థాంతరంగా వాయిదాపడడం అలవాటుగా మారిపోయింది. కొన్ని సందర్భాల్లో స్పీకర్‌ను ఉద్దేశించి కూడా ఏకవచనంతో సంబోధించడంతోపాటు ఆరోపణలు కూడా చేస్తున్నారు. కాగితాలు చించి ఆయన టేబుల్ పై విసిరివేయడం లాంటివి చేయడానికి కూడా కొందరు వెనుకాడడం లేదు. రాష్ట్రానికి సంబంధించి అది అత్యున్నత చట్టసభ. ఆ సభలో స్పీకరే సర్వాధికారి ఏ కోణంలో చూసినా అత్యంత గౌరవం ఇవ్వాల్సిన కుర్చీ అది. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. 1953లో నల్లపాటి వెంకట్రామయ్య సభాపతిగా ప్రారంభమైన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అయ్యదేవర కాళేశ్వరరావు, బివి సుబ్బారెడ్డి, పిడితల రంగారెడ్డి, దివి కొండయ్యచౌదరి, కోన ప్రభాకర్‌రావు, జి.నారాయణరావు, శ్రీపాదరావు తదితర పెద్దలు ఎందరో అధిష్టించిన పీఠమది. రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా రెండు రాష్ట్రాలకు కొంతమేరకు బాధ్యతాయుతంగా నిర్వర్తించారు. ఇప్పటికీ సామాన్య ప్రజల్లో కూడా స్పీకర్ అంటే గౌరవ భావాలున్నాయి. అటు పాలకపక్షాన్ని ఇబ్బందుల్లోకి నెట్టకుండా, అటు ప్రతిపక్షం అసంతృప్తికి గురికాకుండా, స్పీకర్ నిష్పక్షపాతంగా చాకచక్యంగా హుందాగా వ్యవహరించాలి. ఇది కత్తిమీద సాము లాంటిది. సొంత పార్టీ ఆగ్రహానికి గురికాకుండా దీనికితోడు తనను ఎన్నుకున్న నియోజకవర్గ ప్రజల ప్రయోజనాలను కాపాడుకుంటూ మరొకపక్క స్పీకర్ పదవికి పక్షపాత దృష్టి సోకకుండా వ్యవహరించాల్సిన చాలా క్లిష్టమైన బాధ్యత. చెప్పినంత సులభంకాదిది. దీనికి ఎంతో నేర్పు, ఓర్పు, విషయం పట్ల అవగాహన, అన్నింటికంటే మించి సమయస్ఫూర్తి ఎంతో

## ఒక్క మాట

అవసరం. ఇప్పటివరకు బాధ్యతలు నిర్వర్తించిన వారందరూ ఆ స్థాయిలో వ్యవహరించారని చెప్పలేం కానీ అయ్యదేవర కాళేశ్వరరావు వంటి వారు స్పీకర్ పదవికే వన్నె తెచ్చారు. ఇక తెలంగాణలో ప్రధాన ప్రతిపక్షంగా బిఆర్‌ఎస్ బలంగానే ఉంది. ప్రజాసమస్యలను ఏమాత్రం అవకాశం దొరికినా వెలుగెత్తిచాటి అధికారపక్షాన్ని ఇబ్బందిపెట్టేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నది. అలాగే అధికారంలోకి యేడాది క్రితమే వచ్చిన కాంగ్రెస్‌పార్టీ తాము చేసిన,చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతోపాటు గతంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్ పాలనలో జరిగిన లొసుగులపై విరుచుకుపడుతున్నది. గతవారంలో సాగిన అసెంబ్లీ శీతాకాల సమావేశంలో ఆరోపణలు, ప్రత్యారోపణలో, సవాళ్లు,ప్రతిసవాళ్లు, వాగ్వాదాలతోనే ముగిసిందని చెప్పొచ్చు. ప్రస్తుత తెలంగాణ శాసనసభా స్పీకర్ గడ్డం ప్రసాద్ బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ సభ హుందాతనాన్ని నిలబెట్టడానికి ఎంతో ఓర్పుతో విశ్వప్రయత్నం చేస్తున్నారు. సహనం ప్రదర్శిస్తున్నారు. కేవలం యేడాదికాలంలో ఆయన సామర్థ్యంపై వ్యాఖ్యానించడం తొందరపాటే అవుతుంది. సభను హుందాగా, గౌరవప్రదంగా నిబంధనల ప్రకారం నడిపించడంలో స్పీకర్ కన్నా ఎక్కువ బాధ్యత గౌరవ సభ్యులపై ఉంది. కానీ కొందరు సభ్యులు అందుకు అనుగుణంగా వ్యవహరించడం లేదు. వారిని అదుపు చేయడంలో కూడా ఆయా పార్టీల నేతలు సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారని చెప్పొచ్చు.దీంతో విలువైన సభాకాలం వృధా అయిపోతున్నది. కొందరు గౌరవ సభ్యులు విమర్శలు దాటి వ్యక్తిగత దూషణలకు కూడా దిగుతున్నారు. పొరపాటు మానవ సహజం. సరిదిద్దుకోవడం ధీమంతుల లక్షణం. కానీ దీన్ని పాటించకపోవడంతో పట్టుదలకుపోవడంతో సభాకార్యక్రమాలకు అంతరాయం ఏర్పడుతున్నది. ఎంతో విలువవైన కాలం వృధాకావడమే కోట్లాది రూపాయాల ధనం నిరుపయోగంగా ఖర్చుఅయిపోతున్నది. గాక పొడియం వద్దకు వెళ్లకూడదనే నిబంధనలను తమకు తామే పెట్టుకున్నా దాన్ని పాటించకపోవడంతో సస్పెన్షన్ల పర్వం మొదలవుతున్నది. ప్రధాన ప్రతిపక్షం లేకుండానే ముఖ్యమంత్రితోసహా ఎందరో మంత్రుల ప్రకటనలు, ఉపన్యాసాలు, వివరణలు కీలకమైనా బిల్లులు ఆమోదం పొందుతున్నాయి.ఇక తెలుగు రాష్ట్రాల్లోనే కాదు పొరుగున ఉన్న కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలతోసహా దేశంలోని అనేక రాష్ట్రాల్లో శాసనసభా సమావేశాలతీరు అత్యంత అభ్యంతరంగా మారుతున్నది. శాసన సభలే కాదు దేశప్రజల దిశ, దశను నిర్దేశించాల్సిన ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లుగా భావిస్తున్న దేశ అత్యున్నత పార్లమెంట్ సమావేశాలు కూడా ఇందుకు భిన్నంగా జరగకపోవడం ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. గత శుక్రవారం ముగిసిన పార్లమెంటు శీతాకాల సమావేశాలు ఏ తీరుగా జరిగాయో ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. ప్రధానంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై చర్చించేందుకు వాయిదా తీర్మానాన్ని ఇచ్చి ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని, పదవికి రాజీనామా చేయాలని విపక్షాలు నిరసనలు, గందరగోళాల మధ్య సభ వాయిదాపడింది. ఒక దశలో స్పీకర్ ఓంబిర్లా నిరసనలకు సంబంధించి గందరగోళాల మధ్యనే సభ్యులకు సూచనలు జారీ చేశారు. సభాగౌరవాన్ని, మర్యాదను కాపాడేలా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని పార్లమెంటు ద్వారాల వద్దకానీ, పరిసరాల వద్ద కానీ ధర్నాలు ప్రదర్శనలు చేయవద్దని అభ్యర్థించారు. ఇక రాజ్యసభలో కూడా విపక్షాలు ఆందోళనకు దిగి అమిత్‌షా క్షమాపణ చెప్పాలని పట్టుబట్టాయి. దీనిపై చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ స్పందిస్తూ ప్రపంచం మన ప్రజాస్వామ్యాన్ని గమనిస్తుందని పార్లమెంటులో అంతరాయాలు, ప్రజా విశ్వాసాన్ని అంచనాలను అపహాస్యం చేస్తున్నాయని అత్యంత నిబద్ధతతో సేవ చేయాలన్న మన ప్రాథమిక కర్తవ్యాన్ని విస్మరిస్తున్నామని మనం చర్చించాలనుకున్న విషయాల్లో అస్పష్టత ఉన్నప్పుడు గందరగోళం మాత్రమే చూస్తాం అంటూ ప్రతిపార్లమెంట్ సభ్యుడు తమ మనసుపెట్టి ఆలోచించాలని కోరారు. మరొక పక్క చర్చించాల్సిన సమస్యలు ఏమిలేనట్లు సమావేశాల కాలాన్ని ఏడాదికి ఏడాది కుదించి వేస్తున్నారు. 1952 -57 మొదటి లోక్‌సభ సగటున ఏడాదికి 175 రోజులు జరిగితే 2019-24 పదిహేడవ లోక్‌సభ కేవలం 55రోజలకే తగ్గిపోయింది. ఏదిఏమైనా ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మగా రాజ్యాంగానికి పుట్టినిల్లుగా భావిస్తున్న చట్టసభల్లో కార్యక్రమాలు జరుగుతున్న తీరు అందరిని కలిచివేస్తున్నది. •

# వలసదారుల సమస్యలను అధిగమించలేరా?

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

మానవ వలసలు ఒక ప్రమాదకర అంతర్జాతీయ సమస్యగా రోజురోజుకు ప్రపంచ మానవాళిని వేధిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా 2014 నుంచి నేటి వరకు కనీసం 70,000 మంది వలసదారులు తమ ప్రాణాలను కోల్పోయారని లేదా ఆచూకీ తెలియకుండా పోయిందని, వాస్తవానికి ఈ సంఖ్య అనేక రెట్లు అధికంగా ఉండవచ్చని అధ్యయనాలు స్పష్టంగా చేస్తున్నాయి.ఒక్కొక్క వలసదారుల మరణాలు ఒక్కో కుటుంబానికి తీరని వ్యథను మిగిల్చిందని గమనించాలి. నేడు ప్రపంచవ్యాప్తంగా పలు కారణాలతో మానవ వలసలు క్రమంగా పెరగడం రానున్న కాలంలో ఒక భయానక మానవీయ సంక్షోభంగా మారనుందని స్పష్టం చేస్తున్నారు.దేశాల మధ్య యుద్ధాలు, అంతర్గత ఘర్షణలు, విపత్తులు, వాతావరణ ప్రతికూల మార్పులు, నిరంకుశ పాలనలు, ఆహార అభద్రత, మానవీయ సంక్షోభాలు, ఆర్థిక అసమానతలు లాంటి పలు కారణాలు వలసదారుల సంక్షోభానికి ఆజ్యం పోస్తున్నాయి. 2023లో ప్రపంచవ్యాప్తంగా వలసదారుల వేదనలు పెరగడం, వలసలు వరదలు పారడం, వలసదారుల కన్నీటి తుఫానులు ప్రవహించడం చూసాం. ఇజ్రాయిల్ పాలస్తీనా, ఉక్రెయిన్, రష్యా యుద్ధాలు, బంగ్లాదేశ్‌లో అంతర్గత రాజకీయ సంక్షోభం, ప్రకృతి విపత్తులు, ఆకలి కేకలు లాంటి కారణాలతో మానవ వలసల వరదలు పారడం, ఇరుగు పొరుగు దేశాల్లోకి లేదా సురక్షిత ప్రాంతాల్లోకి శరణార్థులుగా చేరడం, యుద్ధాలు లేదా అల్లర్లతో ప్రాణాలు అరచేతుల్లా పెట్టుకొని ఇండ్లు వదిలి వలసదారులు పట్టడం చూసాం. వలసదారుల శ్రమశక్తి, నైపుణ్య లక్షణాలు, ఆవిష్కరణ ఆలోచనలు, ఔత్సాహిక ప్రవృత్తులు నేటి సమాజానికి ఎంతో ఉపకరిస్తాయని మరువరాదు. వలసదారులతో ఆయా ప్రాంతాల్లో ఆర్థిక ప్రగతి కనిపిస్తుందని, వారికి అవకాశాలు కల్పిస్తే సమాజాభివృద్ధికి కూడా ఎంతగానో దోహదపడతారని తెలుసుకోవాలి. తెలుగు రాష్ట్రాల్లో నిర్మాణరంగం, వ్యవసాయరంగాలు, వ్యాపారాలు, నైపుణ్య రంగాల్లోబీహార్, యూపీ, రాజస్థాన్ లాంటి రాష్ట్రాలకు చెందిన ప్రజలు వలసలు రావడం చూస్తున్నాం. నిస్సహాయ పరిస్థితుల్లోకుటుంబాలు లేదా వ్యక్తులు పలు కారణాలతో తమ గృహాలను వదిలి ఇతర దేశాలకు లేదా ప్రాంతాలకు వెళ్లడాన్ని మానవ వలసలుగా పిలుస్తారు. భారత్ లాంటి దేశాల్లో పని, ఆహార భద్రత, పేదరికం లాంటి కారణాలతో పట్టణాలు లేదాఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లడం చూస్తున్నాం. ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ, పర్యావరణ కారణాలతో భారతదేశంలో వలసలు కనిపిస్తున్నాయి. 2011 వివరాల ప్రకారం భారతదేశవ్యాప్తంగా 45.6 కోట్ల ప్రజలు ఇతర రాష్ట్రాలు లేదా ప్రాంతాలకు వలసలు వెళ్లారని, వీరిలో 54శాతం మంది పట్టణాలకు వలసలు వెళ్లినట్లు తెలుస్తున్నది. యూపీ, బీహార్ లాంటి రాష్ట్రాల నుంచి దాదాపు 88 శాతం ఇతర రాష్ట్రాలకు వలసల వరదలు పారడం చూస్తున్నాం. వలసదారుల సమస్య ఫలితంగా పౌర సమాజంపై సానుకూల, ప్రతికూల ఫలితాలు కనిపిస్తున్నా యి. ఆర్థిక, జనాభాపరమైన, సామాజిక, పర్యావరణ కోణాల్లో పలు సమస్యలు గమనించవచ్చు. మానవ హక్కులను కోల్పోవడం, సామాజిక అభద్రత, కనీస అవసరాల కొరత, వైద్య ఆరోగ్య అభద్రత, మురికి కూపాల్లో జీవనాలు లాంటి పలు సమస్యలు వలసదారులు వేధిస్తున్నాయి. •

# సుస్థిర రవాణా వ్యవస్థే శరణ్యం



డా. సునీల్ కుమార్ పోతన

వాణిజ్య, ఆర్థిక వృద్ధి, ఉపాధిని ప్రోత్సహించడానికి రవాణాచాలా ముఖ్యమైనది.కర్బన ఉద్గారాలవాయు కాలుష్యాన్ని తగ్గించి స్థిరమైనరవాణా చేపడితేనే అభివృద్ధిని సాధించగలం. కార్బన్ ఉద్గారాలు, పర్యావరణ ప్రభావాలను తగ్గిస్తేనే సురక్షితమైన,సమర్థవంతమైన, స్థితిస్థాపక అభివృద్ధి సాధ్యం. స్థిరమైన అభివృద్ధికిసాధనం సుస్థిర రవాణా. పేదరికాన్ని నిర్మూలించడం, అసమానతలను తగ్గించడం, మహిళ లకు సాధికారత కల్పించడం, వాతావరణ మార్పును ఎదు ర్కోవడం వంటి ఇతర కీలక లక్ష్యాలవైపు వేగంగా పురోగ తిని సాధించాలంటే స్థిరమైన రవాణా, స్థిరమైన అభివృద్ధి గురించి మరింత తెలుసుకోవాలి. నాణ్యమైన, నమ్మదగిన, స్థిరమైన, స్థితిస్థాపకమైన మౌలిక సదుపాయాలను అభి వృద్ధి చేయడం, అంతర్గతానుసంధానం చేయబడిన జాతీ య రహదారులు, రోడ్లు, వీధులు, రైల్వేలు, జలమార్గాలు, వాయుమార్గాలని మెరుగుపరచడంలో ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలి. సుస్థిర ఆర్థిక వృద్ధికి, ప్రజల సామాజిక సంక్షేమాన్ని మెరుగుపరచడంలో, దేశాల మధ్య అంత ర్జాతీయ సహకారం, వాణిజ్యాన్ని పెంపొందించడంలో సురక్షితమైన, స్థిరమైన రవాణా వ్యవస్థ గురించి అందరూతెలుసుకోవాలి. ఓడరేవులు,రవాణా మౌలిక సదుపాయాల నిర్మాణం, కార్యకలాపాలను ప్రోత్సహించడం ద్వారా విద్యుత్, భూమి, ఇతర వనరుల వినియోగాన్ని తగ్గించగలం. కార్బన్ ఉద్గార వాయువులు, ఓజోన్ క్షీణించే పదార్థాలు, ఇతర కాలుష్య కారకాల తక్కువ ఉద్గారాల ఉత్పత్తిని తగ్గించవచ్చు. అంతర్జాతీయ రవాణా అనుసంధానాన్ని పెంపొందించడం, పర్యావరణ అనుకూల రవాణాను ప్రోత్సహించడం, సామాజిక సమ్మిళిత రవాణా అభివృద్ధి, స్థిరమైన రవాణా సమస్యలపై ప్రజల జ్ఞానాన్ని పెంపొందించే లక్ష్యంతో చైతన్య కార్యక్రమాలను నిరంతరం చేపట్టాలి. కార్బన్ ఉద్గారాల విడుదలలో వాయు,జల, రోడ్డుతోపాటు ప్రజా రవాణావ్యవస్థలు ప్రభావాన్ని చూపుతాయి. కార్బన్ ఉద్గారాల అత్యధిక ఉత్పత్తికి రహదారులు, ప్రధానంగా కార్లు, ఇతర వాహనాలే కారణం. విమానయానం అనేది రవాణా రంగంలోని మరొక మార్గం. ఇది పెద్ద మొత్తంలో శిలాజ ఇంధనాలను వినియోగిస్తుంది. విమానయానం అత్యధిక కార్బన్ ఉద్గారాలను వెలువరుస్తోంది. రవాణా రంగంలో ప్రపంచ ఉద్గారాలలో 10శాతం వాటాను విమానయానం కలిగి ఉంది.విమానాలు బరువైనవి. వాటి ఇంజన్‌లకు చాలా ఇంధనం అవసరం. ఫలితంగా ఖగోళ శాస్త్ర ఉద్గారా లను ఉత్పత్తి చేస్తాయి. విమానయానంతో పోలిస్తే రైలులేదా బస్సు వంటి ప్రత్యామ్నాయ రవాణా పద్ధతులను ఎంపిక చేసుకుంటే పర్యా వరణ అనుకూలం. వ్యాపారం కోసంప్రయాణిస్తుంటే ముందుగా ప్రణాళిక చేసుకోవడం ద్వారా విమానా ప్రయాణాల సంఖ్యను తగ్గించుకోవచ్చు. నివాసయోగ్యమైన వాతావరణాన్ని కాపాడటానికి, నిపుణులు సిఫార్సు చేసిన విధంగా ప్రతివ్యక్తికి సగటు వార్షిక కర్బన ఉద్గారాలు 6.3 టన్నుల (2020లో) నుండి 2030నాటికి 2.1 టన్నులకు తగ్గాలి. రవాణా విషయానికి వస్తే సమాచారంతో కూడిన జీవనశైలి ఎంపికలు చేయడంతో కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో, గాలినాణ్యతను



మెరుగుపరచడంలో సహాయపడుతుంది. నడక,బైకింగ్ సహజంగా తక్కువకర్బన ఉద్గారాలు వెలువరించే రవాణా సాధనాలు. సమీప గమ్యస్థానాన్ని చేరడానికి నడకను ఎంచుకోండి. తప్పదంటే ద్విచక్ర వాహనాన్ని వాడండి. దూరంలో ఉండే గమ్యస్థానాన్ని వ్యక్తిగత కార్ల వినియోగాన్ని తగ్గించుకొని ప్రజారవాణాను ఎంచుకుంటే ప్రతివ్యక్తి సంవత్సరానికి 2.2టన్నుల వరకు కార్బన్ ఉద్గారాలను తగ్గించవచ్చు. కారులో ప్రయాణించాల్సిన అవసరం ఉన్నట్లయితే కార్‌పూలింగ్ చేయడంవల్ల 1.0టన్ను వరకు కార్బన్ ఉద్గారాలు తగ్గుతాయి. కారు లేకుండా జీవించడం వలన వార్షిక కార్బన్‌ఉద్గారాలను 3.6టన్నుల వరకు తగ్గించవచ్చు.ద్విచక్ర వాహనం లేదా కారు అయినా భాగ స్వామ్య యాక్సెస్‌ను అందించే సేవలు అనేక మార్గాల్లో ఉద్గారాలనుతగ్గించడంలో సహాయపడతాయి. భాగస్వామ్య సేవలతో నికర కొత్తవాహానాల తయారీ అవసరాన్ని తగ్గించ వచ్చు. ఉదాహరణకు, బైక్‌షేరింగ్ ద్వారా తక్కువ బైక్‌లను కొనుగోలు చేయాల్సిన అవసరం ఏర్పడుతుంది. బైక్ లేదా కారును ఉపయోగించడం వల్ల మాత్రమే ఉద్గారాలువస్తాయని అనుకోవద్దు, వాటి తయారీలోనూ కర్బన ఉద్గారాలు వెలువడుతాయి. వాహన ఉత్పత్తి ఎంత తక్కువచేస్తే అంత ఉద్గారాలు తగ్గుతాయి. ఒకవేళ కారును కొనుగోలు చేయవలసి వస్తే ఎలక్ట్రిక్ వాహనాన్ని ఎంపికచేసుకోండి.సాధారణ వాహనం నుండి ఎలక్ట్రిక్ వాహనానికి మారడం వలన కార్బన్ ఉద్గారాల విడుదలను సంవత్సరానికి సగటున రెండు టన్నులు తగ్గించవచ్చు. విద్యుత్ తయారీలోనూ కర్బన ఉద్గారాలు వెలువడుతాయి. కొత్త ఎలక్ట్రిక్‌వాహనా తయారీకి అధికమొత్తంలో ఖనిజాలు, విలువైన లోహాలు అవసరం. సెకండ్ హ్యాండ్ ఎలక్ట్రిక్ వాహనాలు అందుబాటులో ఉంటే ఇంకా మంచిది.విద్యుత్ వాహన బ్యాటరీకి కావలసిన ఖనిజ వనరులను తవ్వడం వల్లకర్బన ఉద్గారాలు ఏర్పడతాయి. మనం వాహనాన్ని ఎంత ఎక్కువ కాలం ఉపయోగిస్తామో, కాలక్రమేణా ఉత్పాదక ఉద్గారాలు తక్కువగా ఉంటాయి.క్రమ పద్ధతిలో మెయింటెనెన్స్‌తో వాహన జీవితకాలం ఎక్కువ ఉంటుంది. ప్రస్తుతంప్రపంచ వ్యాప్తంగా నగరాల్లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగాఉంది. ఐక్యరాజ్య సమితి అంచనాప్రకారం రోడ్డు ప్రమాదాలవల్లరోజుకు మొత్తం సగటున 3,287మంది చనిపోతున్నారు.రవాణా సంబంధిత ఉద్గారాలు,వాయుకాలుష్యం ఏర్పడుతున్నాయి. రోడ్డు ప్రమాదాల సంభవనీయతను తగ్గించడానికి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల సామర్థ్యాన్ని ఉపయోగించుకొని సురక్షితమైన, సరసమైన, అందుబాటులో ఉండే, సమీకృత, స్థిరమైన రవాణా వ్యవస్థల వైపు దృష్టి సారించాలి. ఇప్పటికే 36దేశాల్లోని 46 నగరాల్లో సుస్థిర పట్టణ రవాణా ప్రాజెక్టులను ప్రయోగాత్మకంగా చేపట్టారు. నడకకు, ద్విచక్ర ప్రయాణాలకు ప్రత్యేక లైన్లను ఏర్పాటు చేసారు. రహదారి భద్రత, వీధుల నిర్మితి, ఇతర రవాణా అంశాలపైన 2200మించి ప్రజలకు శిక్షణ ఇచ్చారు. నగరంలోని అన్ని నివాసిత ప్రాంతాలకు ఆకర్షణీయమైన, తక్కువ ధర ఉండేలా ప్రజారవాణా వ్యవస్థలను అభివృద్ధి చేయాలి. అధికసామర్థ్యం గల ప్రజా రవాణా వ్యవస్థలు మెట్రో, లైట్ రైల్ లేదా బస్‌ర్యాపిడ్ ట్రాన్సిట్ (బిఆర్‌టి) వంటి రవాణా సామర్థ్యాన్ని పూర్తిగా ఉపయోగించుకునేలా ఇతరరకాల ప్రజారవాణాతో ఏకీకృతం చేయాలి. సైక్లింగ్ వంటి మోటారు లేని రవాణా వినియోగాన్ని పెంచాలి, ప్రోత్సహించాలి. నడక మార్గాలు, క్రాసింగ్‌లు, సైక్లింగ్ లేన్‌లను ఏర్పాటు చేయాలి.అర్బన్ మొబిలిటీ ఇండియా సదస్సు,ప్రదర్శన 2024లో అత్యంత సుస్థిర రవాణా వ్యవస్థకలిగిన నగరంగా కేరళలోని కొచ్చిని ప్రకటించారు. •

# ఆర్థిక సంస్కరణల రూపశిల్పికి అశ్రునివాళి



మన్మోహన్ భౌతిక కాయంపై కప్పేందుకు త్రివర్ణ పతాకం సిద్ధం చేసిన దృశ్యం



మన్మోహన్ భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్



నివాళులర్పిస్తున్న ఆప్ అధినేత కేజ్రీవాల్

## నేను యాక్సిడెంటల్ ప్రధాని, ఆర్థికమంత్రిని

### ఓ సందర్భంలో వ్యాఖ్యానించిన మాజీ నప్రధాని మన్మోహన్

### అర్థరాత్రి వచ్చిన ఓ ఫోన్ కాల్‌తో రాజకీయ నాయకుడినయ్యా..



**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్ అనగానే మన్మోహన్‌సింగ్ గుర్తుకొస్తారు. అయితే 'నేను యాక్సిడెంటల్ ప్రధానమంత్రినే కాదు.. యాక్సిడెంటల్ ఆర్థికశాఖ మంత్రిని కూడా' అని ఓ సందర్భంలో ఆయనే చెప్పుకొచ్చారు. తాను రాజకీయాల్లోకి వస్తానని మన్మోహన్ ఎప్పుడూ ఊహించలేదు. అర్ధరాత్రి సమయంలో వచ్చిన ఓ ఫోన్‌కాల్ తనను రాజకీయ నాయకుడిని చేస్తుందనిగానీ, భారత ఆర్థిక వ్యవస్థను, తన కెరీర్‌ను సమూలంగా మార్చేస్తుందనిగానీ అప్పుడు ఆయనకు తెలియదు. 1991లో పివి నరసింహారావు ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టిన సమయానికి దేశం దివాలా అంచున ఉంది. రాజకీయ సంక్షోభం తారస్థాయికి చేరుకుంది. సోవియట్ యూనియన్ పతనంతో కేవలం భారత్ మాత్రమే కాదు, యావత్ ప్రపంచం సంక్షోభం దిశగా అడుగులు వేస్తున్న సమయమది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ హోదాలో నెదర్లాండ్స్‌లో నిర్వహించిన ఓ సదస్సుకు వెళ్లిన మన్మోహన్‌సింగ్ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చారు. ఇంట్లో నిద్రిస్తుండగా ప్రధాని ముఖ్యకార్యదర్శిగా పని చేస్తున్న పిసి అలెగ్జాండర్ నుంచి అర్ధరాత్రి సమయంలో ఊహించని ఫోన్‌కాల్ వచ్చింది. ఆర్థిక శాఖమంత్రిగా ఆయన్ని కేంద్ర కేబినెట్‌లోకి తీసుకోబోతున్నట్లు దాని సారాంశం. పనులన్నీ అనుకున్నట్లుగా జరిగితే ఆ క్రెడిట్ అందరూ తీసు కుంటారని, లేదంటే పదవి నుంచి తొలగిస్తారని నవ్వుతూ చెప్పారు అలెగ్జాండర్. బిత్తర పోయిన మన్మోహన్ కాసేపు తనను తాను నమ్మలేక పోయారట. నేను ఆర్థిక మంత్రిగా పనిచేయడమేంటి? అని అనుకున్నారట. ఈ విషయాన్ని ఆయన కుమార్తె దమన్‌సింగ్ రాసిన స్ట్రిక్ట్‌లీ పర్సనల్ మన్మోహన్ అండ్ గురుశరణ్ పుస్తకంలో ప్రస్తావించారు. 1991, జూన్ 21న రాష్ట్రపతిభవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మన్మోహన్‌సింగ్ ఆర్థికశాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సంస్కరణల దిశగా అడుగులు వేశారు. ఆర్థిక వ్యవస్థను సరళతరం చేయడం ద్వారా సమూల మార్పులకు శ్రీకారం చుట్టారు. ప్రధాని పివి నరసింహారావు కొన్నిసార్లు సందేహం వ్యక్తం చేసేవారని, ఆయన్ని ఒప్పించి మన్మోహన్ ముందుకెళ్లేవారని ఆ పుస్తకంలో దమన్‌సింగ్ ప్రస్తావించారు. మన్మోహన్ చాలా పరిశ్రమలకు లైసెన్స్ నియంత్రణల నుంచి విముక్తి కల్పించారు. గుత్తాధిపత్యం, నిర్బంధ వ్యాపార విధానానికి సంబంధించిన చట్టాలను సవరించారు. కొత్త పన్నుల విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చారు.

ప్రభుత్వ రంగ సంస్థల ఆధిపత్యాన్ని చాలా వరకు తగ్గించారు. దమన్ సింగ్ రాసిన పుస్తకంలో మన్మోహన్‌సింగ్, ఆయన భార్య గురుశరణ్ కౌర్ వ్యక్తిగత జీవితం గురించి చాలా విషయాలు ప్రస్తావించారు. తల్లిదండ్రులతో చేసిన సంభాషణలు, గ్రంథాల యాల్లో సేకరించిన సమాచారంతో దమన్‌సింగ్ ఈ పుస్తకాన్ని తీసుకొచ్చారు.



మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా శుక్రవారం సిమ్లాలో జాతీయపతాకాన్ని సగం వరకు అవనతం చేసిన దృశ్యం

## రాజ్యసభ సభ్యుడిగా ఉన్నా..మన్మోహన్ సింగ్ ఇంటి అడ్రస్ అద్దె ఇల్లే!

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు సంబంధించిన మరో ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. అస్సాంలోని గువాహటిలో 1919లో డబుల్ బెడ్‌రూం ఇంటిని అద్దెకు తీసుకున్న ఆయన 2019 వరకు దానిని కొనసాగించారు. పలు దఫాలుగా రాజ్యసభ సభ్యుడిగా పనిచేసినా ఆయన ఇంటి అడ్రెస్ ఆ అద్దె ఇల్లే. మధ్యలో పిఎం అయినా రెంట్ మాత్రం ఠంచన్‌గా చెల్లించేవారు. 1991లో అప్పటి ప్రధాని పివి నరసింహారావు మన్మోహన్‌సింగ్‌ను తన ఆర్థిక మంత్రిగా ఎంపిక చేశారు. దాంతో సింగ్ అస్సాం నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. అప్పుడు ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. దాంతో ఆ రాష్ట్రంలోకి ఒక బయటి వ్యక్తిగా అడుగుపెట్టిన మన్మోహన్‌సింగ్ 2019 వరకు గువాహటిలోని సరుమ్ త్రియాకు చెందిన నందన్‌నగర్ ప్రాంత వాసుడయ్యారు. ఆ ఏరియాలో రూ.700 పెట్టి ఇంటిని అద్దెకు తీసుకున్నారు. అప్పుడు రాష్ట్ర పిఎంగా ఉన్న హితేశ్వర్ సైకియాకు చెందిన ఇల్లే ఇది. సిఎం వ్యక్తిగత నివాసం వద్దే ఈ ఇల్లు ఉండేది. తర్వాత మన్మోహన్‌సింగ్, ఆయన సతీమణి ఢిల్లీ నుంచి మార్చుకుని ఆ ఇంటి చిరునామా మీదే ఓటర్ ఐడిలు తీసుకున్నారు. మన్మోహన్‌సింగ్ అస్సాం రావడం కొందరికి నచ్చలేదు. ఆయనకు ఈ రాష్ట్రంలో ఎలాంటి చిరునామా లేదన్న కారణంతో రాజ్యసభ నామినేషన్‌ను కోర్టులో సవాల్ చేశారు. అప్పుడే మా డబుల్ బెడ్‌రూం అద్దెకు ఇచ్చాం. అదే వారి వ్యక్తిగత చిరునామాగా మారిపోయింది. ఆయన సాదా సీదా వ్యక్తి. ఇక్కడకు వచ్చినప్పుడల్లా కుటుంబ విషయాలు మాట్లాడుకునేవాళ్లం. నా భర్త చనిపోయిన తర్వాత ఆ ఇంటి నుంచి మారాలని ఆయనకు పలువురు సూచించారు. కానీ అస్సాంతో బంధాన్ని ఆ ఇల్లే ఏర్పరిచిందని వారి సలహాను సున్నితంగా తిరస్కరించారు. అదే అడ్రస్‌ను కొనసాగించారు. అలాగే అద్దె చెల్లించేవారు. ప్రధానమంత్రి బాధ్యతలు స్వీకరించిన తర్వాత రెంట్ పంపడం మర్చిపోలేదు. ఒకసారి ఆయన పంపిన చెక్‌ను మేం క్యాష్ చేసుకోలేదు. దాంతో ఆయన ఒక ఉత్తరంరాసి, నగదు తీసుకోవాలంటూ కొత్త చెక్ పంపారు. ఇలా ఆయన నుంచి ఈతరం నేర్చుకోవాల్సినవి ఎన్నో విషయాలు ఉన్నాయి అని సైకియా సతీమణి మీడియాతో మాట్లాడారు. బయటివ్యక్తిగా అస్సాంలో ప్రయాణంమొదలుపెట్టిన మన్మోహన్ ఈశాన్య రాష్ట్రప్రధానిగా మారిపోయి, పలు ప్రాజెక్టులు తీసుకు రావడంలో కీలక పాత్ర పోషించారు.

## ఆ పాత కారంటే మన్మోహన్‌సింగ్‌కు మహా ఇష్టమట!

### మాజీ ఐపిఎస్ అధికారి అరుణ్ అసిమ్ వెల్లడి





**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** వరుసగా పదేళ్లపాటు దేశానికి ప్రధానమంత్రిగా మన్మోహన్‌సింగ్ సేవలందించారు. అంతకుముందు ఆర్థికమంత్రిగా, రిజర్వు బ్యాంక్ గవర్నర్‌గానూ వ్యవహరించారు. ఇలా ఎన్నో కీలక బాధ్యతలు నిర్వర్తించిన మన్మోహన్ పలు లగ్జరీ కార్లలో ప్రయాణించారు. అయినప్పటికీ తనకు మాత్రం అవేవీ నచ్చేవి కావు. తన సొంత 'మారుతి 800' కారు అంటే ఎంతో ఇష్టపడేవారట. ఆయన హయాంలో స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ (ఎస్‌పిజి) చీఫ్‌గా పనిచేసిన మాజీ ఐపిఎస్ అధికారి అరుణ్ అసిమ్ ఈ విషయాన్ని వెల్లడించారు. 2004–2007వరకు నాటి ప్రధాని మన్మోహన్ భద్రత బృందమైన ఎస్పీజికి అరుణ్ హెడ్‌గా వ్యవహరించారు. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లోని కన్నౌర్ సదర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న ఆయన మాజీ ప్రధాని మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యుపిఎ హయాంలో మన్మోహన్ వద్ద పనిచేసిన రోజులను గుర్తు చేసుకున్నారు.

'మన్మోహన్‌కు ఒకే ఒక్క సొంతకారు ఉంది. అదే మారుతి 800. దాన్ని ప్రధానమంత్రి నివాసంలో బిఎండబ్ల్యు వెనక పార్క్ చేసేవాళ్లం. దాన్ని చూపించి 'ఇది నా కారు' అంటూ ఆయన తరచూ చెప్పేవారు. మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన ఆయన సొంతంగా కొనుగోలు చేసిన ఆ కారుకు ఎంతో విలువ నిచ్చేవారు. 'దాన్ని చూస్తే సామాన్యులకు నేను చేయాల్సిన పని గుర్తుకువస్తుంది' అని అనేవారు. బిఎం డబ్ల్యు లగ్జరీ కోసం కాదని భద్రత దృష్ట్యా ఆ కారు ఉపయోగించాలని మేం ఆయనను కోరేవాళ్లం. అప్పుడు ఆయన స్పందిస్తూ..'కోట్ల విలువచేసే ఆ కారు ప్రధానిది. కానీ నా కారు మాత్రం మారుతినే' అని చెప్పేవారు' అంటూ నాటి సంగతులు అరుణ్ గుర్తు చేసుకున్నారు.

## ఏడు రోజులు సంతాప దినాలు ప్రకటించిన కేంద్రం

### రాజ్‌ఘాట్ సమీపంలోనే మన్మోహన్‌కు అంతిమసంస్కారం: కెసి వేణుగోపాల్

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ మరణానికి సంతాపసూచకంగా కేంద్ర ప్రభుత్వం ఏడు రోజులు సంతాప దినాలుగా ప్రకటించింది. రాష్ట్రపతి భవన్‌సహా అన్ని ప్రభుత్వ భవనాలపై జాతీయ పతాకాన్ని సగానికి అవనతం చేశారు. అటు ఎఐసిసి ప్రధాన కార్యాలయంపైనా జాతీయ జెండాను సగానికి దించారు. శనివారం ఉదయం 11 గంటలకు కేంద్ర కేబినెట్ సమావేశమై ఆయన మృతికి సంతాపం తెలపనుంది. కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చే ఏడురోజులపాటు కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకుంది. మాజీ ప్రధానమంత్రి, దేశ ఆర్థిక సంస్కరణల రూపకర్త మన్మోహన్‌సింగ్ (92) కన్నుమూశారు. వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన గురువారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం ప్రకటించింది. శనివారం ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ వెల్లడించారు. ప్రస్తుతం మన్మోహన్‌సింగ్ పార్థివదేహాన్ని ఆయన నివాసంలో ఉంచారు. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఎఐసిసి ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

## తన పాలనలో లోటును కూడా చెప్పిన మాజీ ప్రధాని..



**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** ప్రధానిగా మన్మోహన్ సింగ్ ఆర్థికంగా దేశాన్ని పరుగులు పెట్టించినా ఆయన్ను బాధపెట్టిన అంశాలు ఉన్నాయి. ఆయన 2004 నుంచి 2014 వరకు దేశాన్ని నడిపించారు. 2014లో ప్రధాని హోదాలో చివరి ప్రెస్‌మీట్‌లో పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఓ విలేకరి మీకు ఎదురైన అత్యుత్తమ, ఆవేదనాభరిత అంశాలేమిటని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు సమాధానం ఏమిటని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి నాకు కొంత సమయం కావాలి. ఇక అమెరికాతో పౌర అణు ఒప్పందం చేసుకోవడం నా జీవితంలో బెస్ట్ అంశం. మనదేశంపై అణు వివక్షతతో ఆర్థిక, సాంకేతిక, సామాజిక పురోగతులు జరగకుండా ఏర్పడిన అడ్డంకులు దీంతో తొలగిపోయాయి అని మన్మోహన్ పేర్కొన్నారు. మన్మోహన్, జార్జి డబ్ల్యు బుష్ నేతృత్వంలో భారత్, అమెరికా ఈ ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఇందుకోసం కొన్ని నెలలపాటు ఇరుదేశాలు చర్చలు జరిపాయి. అంతర్జాతీయ అణుశక్తి సంస్థ కూడా దీనికి ఆమోద ముద్ర వేసింది. న్యూక్లియర్ సప్లయర్స్ గ్రూప్స్ కూడా పౌర అణు వ్యాపారం కోసం భారత్‌కు మినహాయింపు ఇచ్చింది. ఇక తాను పశ్చాత్తాప పడుతున్న అంశాలను ఆయన పేర్కొన్నారు. 'నన్ను క్షమించండి. ఈ విషయంపై మాట్లాడాల్సి వస్తుందని అనుకోలేదు. కానీ ఖచ్చితంగా వైద్య, ఆరోగ్య రంగం, స్త్రీ, శిశు ఆరోగ్య సంరక్షణకు చాలాచేద్దామని అనుకున్నాను. ఈ క్రమంలో జాతీయ ఆరోగ్య కార్యక్రమం మొదలుపెట్టి చాలా ఫలితాలు సాధించాం. కానీ మరింత చేయాల్సి ఉంది అని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు 2005లో నేషనల్ రూరల్ హెల్త్ మిషన్‌ను యుపిఎ ప్రభుత్వం ప్రారంభించింది. 10 ఏళ్ల కాలంలో రాజీనామా చేయాలని ఎప్పుడైనా అనిపించిందా? అని మరో విలేకరి ప్రశ్నించారు. దీనికి మన్మోహన్ స్పందిస్తూ ఎప్పుడూ అనిపించలేదు. నా పనిలో నేను ఎంజాయ్ చేశాను. సంపూర్ణ నిజాయతీతో బాధ్యతలు నిర్వహించాను అని నాడు పేర్కొన్నారు.

మన్మోహన్ సర్కార్ గ్రామీణ పేదలకు ఏడాదికి 100 రోజుల పనికి గ్యారంటీ కల్పిస్తూ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చింది. వివిధ పథకాల కింద నగదు సాయాన్ని ఆధార్ అనుసంధానమైన లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా బదిలీ చేసే ప్రక్రియను ప్రారంభించింది. ప్రైవేట్ పాఠశాలల్లోని కొందరు పేద విద్యార్థులు ఉచితంగా చదువుకునేలా నిబంధనలు రూపొందించింది. సామాన్యుడి చేతికి పాశుపతాస్త్రం లాంటి సమాచార హక్కును అందించింది.

## దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశను చూపించారు..

### సామాజిక ఉద్యమకారుడు అన్నాహజారే



**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతికి ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు అన్నాహజారే సంతాపం తెలిపారు. ఆయన ఎప్పుడూ సామాజిక సంక్షేమం, దేశాభ్యున్నతికే ప్రాధాన్యత ఇచ్చారని కొనియాడారు. మహారాష్ట్రలోని తన స్వగ్రామంలో మాట్లాడుతూ పుట్టినవారు మరణిస్తారు. కానీ, వారి జ్ఞాపకాలు , వారసత్వం మాత్రం నిలిచిపోతాయి. మన్మోహన్‌సింగ్ దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశను చూపించారు అని అన్నారు. తాను 2010 తొలినాళ్లలో అవినీతి వ్యతిరేక ఉద్యమం చేపట్టినప్పటి విషయాలను ఈ సందర్భంగా అన్నాహజారే గుర్తు చేసు కున్నారు. ఆయన తనను చర్చలకు ఆహ్వానిం చారని, త్వరితగతిన నిర్ణయాల తీసుకునేవారని తెలిపారు. అవినీతిని వ్యతిరేకించిన మన్మోహన్ సింగ్ లోక్‌పాల్, లోకాయుక్త చట్టానికి సంబంధించి తక్షణ నిర్ణయాలు తీసుకున్నారని, నిత్యం దేశం గురించి, దేశ ప్రజలకు ఇంకా ఏం చేయాలనే ఆలోచించేవారని తెలిపారు. మన్మోహన్ భౌతికంగా దూరమైనా ఆయన ప్రజల జ్ఞాపకాల్లో ఎప్పటికీ నిలిచిపోతారని తెలిపారు.

## భారత్ అంతరిక్ష అభివృద్ధికి డాక్టర్ మన్మోహన్ చేయూత

### స్పేస్ కమిషనర్ సభ్యుడు,ప్రధానమంత్రిగా రెండుసార్లు షార్‌కు రాక



**శ్రీహరికోట (తడ), డిసెంబరు 27 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనకు దివంగత ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ ఎనలేని సేవలు చేశారు. ఇస్రో ఆవిర్భావం తర్వాత ప్రత్యేకించి శ్రీహరికోటలోని అంతరిక్ష ప్రయోగ కేంద్రాన్ని అభివృద్ధి చేసిన ప్రధానుల్లో మన్మోహన్ ఒకరు. ఆయన ప్రధానమంత్రి కాకముందే 1972లో కేంద్ర ఆర్థికశాఖ సభ్యుడిగా ఉండేవారు. అప్పుడే 1976 దాకా స్పేస్ కమిషన్ సభ్యునిగాను ఆయన పని చేశారు. ఆ హోదాలో అంతరిక్ష అభివృద్ధి కోసం బాటలు వేశారు. ఇస్రో ప్రధాన కార్యాలయం బెంగళూరుతో పాటు అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటకు కూడా వచ్చారు. క్రమంగా దేశ ఆర్థిక అభివృద్ధికి రూపశిల్పిగా ప్రసిద్ధి చెందిన మన్మోహన్‌సింగ్ అంతరిక్ష అభివృద్ధికి కూడా ఉపయోగపడ్డారు. ఇస్రో విదేశీ ఉపగ్రహాలను సైతం అంతరిక్షంలోకి ప్రయోగిస్తూ డాలర్ల పంటను పండిస్తుందంటే అందుకు కారకులు మన్మోహన్ కూడా. శ్రీహరికోటకు స్పేస్ కమిషన్ హోదాలో వచ్చిన ఆయన ఇక్కడ ఎస్ఎల్‌వి ప్రాజెక్టు అభివృద్ధి చేయడానికి వివిధ సాంకేతిక వసతులు కేంద్రప్రభుత్వం ద్వారా రాబట్టడానికి సహకరించారు. ఆ సమయంలో ఇస్రో ఛైర్మన్‌గా మన్మోహన్‌కు అత్యంత సన్నిహితులైన ప్రొఫెసర్ సతీష్‌ధవన్ ఉన్నారు. ఎస్ఎల్‌వి ప్రాజెక్టు డైరెక్టర్‌గా అనంతర కాలంలో భారత రాష్ట్రపతిగా పనిచేసిన డాక్టర్ అబ్దుల్ కలాం ఉన్నారు.

**ప్రధాని హోదాలో రెండుసార్లు:** 2004లో భారత ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి మన్మోహన్‌సింగ్ రెండుసార్లు శ్రీహరికోట అంతరిక్ష ప్రయోగ కేంద్రాన్ని సం దర్శించారు. 2005లో ఒకప్పటి తన సన్ని హితుడు ప్రొఫెసర్ సతీష్‌ధవన్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రస్తుతం శ్రీహరికోట సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంగా పిలువబడుతోంది. 2012లో పిఎస్ఎల్‌వి-సి21 రాకెట్ ప్రయోగం సందర్భంగా ప్రధాని షార్‌లోనే ఉన్నారు. ఈ రాకెట్ ద్వారా అప్పట్లోనే జపాన్ ఉపగ్రహాన్ని ప్రయో గించారు. మన్మోహన్‌సింగ్ ప్రధానమంత్రి హోదాలో శ్రీహరికోటకు వచ్చినప్పుడు ముఖ్య మంత్రులుగా డాక్టర్ వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి, రోశయ్యలు ఉన్నారు. శ్రీహరికోటకు ఆయన రెండు మార్లు వచ్చినప్పుడు ఇస్రో ఛైర్మన్లుగా మాధవన్ నాయర్, డాక్టర్ కె.రాధాకృష్ణన్‌లు ప్రధానితో సమావేశమై ఇస్రో, షార్ అభివృద్ధి గురించి చర్చించారు.

**ఇస్రో అంచలంచెలుగా ఎదగడానికి:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అంచలంచెలుగా ఎదగడానికి మన్మోహన్‌సింగ్ లాంటి అపర మేధావుల కృషి ఎంతైనా ఉంది. ప్రారంభంలో ఎస్ఎల్‌వి ప్రాజెక్టు అభివృద్ధి కోసం మాత్రమే కాకుండా, అనంతరం ఆయన ప్రధాని హోదాలో వివిధ కీలక ప్రాజెక్టులకు అనుమతులిచ్చారు.


**షార్‌లో శాస్త్రవేత్తల సంతాపం:** శ్రీహరికోటలో దివంగత ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి పట్ల శాస్త్రవేత్తలు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన ప్రధాని హోదాలో పర్యటించినప్పుడు పనిచేసిన సీనియర్ శాస్త్రవేత్తలు తమ జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. మితభాషిగా దేశాభివృద్ధి మాత్రమే కాంక్షగా గుర్తింపు పొందిన అత్యంత తక్కువమంది రాజకీయ నేతల్లో మన్మోహన్ సింగ్ ఒకరని ఆయన ముందుచూపుతోనే ఇస్రో వంటి కార్యక్రమాలు దినాదినాభివృద్ధి చెంది అగ్రదేశాల్లో భారత్ ఒకటిగా నిలబడటానికి దోహదం చేసిందని కొందరు కొనియాడారు.

## 'నా దేశం ఎలా ఉంది?'

### గతంలో 10 గంటల శస్త్ర చికిత్స తర్వాత మన్మోహన్ వేసిన ప్రశ్న..

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు దేశంపై ఉన్న అంకితభావాన్ని వెల్లడించే సంఘటన ఇది. ప్రధాని పదవిలో ఉన్న సమయంలో క్లిష్టమైన హృదయ సంబంధిత శస్త్రచికిత్స చేయించుకున్న అనంతరం ఆయన పలికిన మాటలే అందుకు నిదర్శనం. '2009లో మన్మోహన్‌సింగ్‌కు 10 గంటలకు పైగా క్లిష్టమైన హృదయ సంబంధిత చికిత్స జరిగింది. తర్వాత ఆయన కాస్త కోలుకున్నారు. దాంతో శ్వాస తీసుకోవడానికి వీలుగా అమర్చిన ఒక పైప్‌ను తొలగించాం. ఆ వెంటనే ఆయన దేశంగురించే మాట్లాడారు. నాదేశం ఎలా ఉంది? కశ్మీర్ ఎలా ఉంది? అని అడిగారు. సర్జరీ గురించినాకు ఎలాంటి బెంగా లేదు. నా దేశం గురించే నా ఆలోచనంతా' అని అన్నారని డాక్టర్ రమాకాంత్ పాండా వెల్లడించారు. అప్పుడు మాజీ పిఎంకు చికిత్స అందించిన వైద్యుడు ఆయన. ఎయిమ్స్ ఢిల్లీలో ఆ సర్జరీ జరిగింది.

## మన్మోహన్ ఆర్థికవేత్తే కాదు.. హాకీ ప్రియుడు కూడా..



**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ కేవలం ఆర్థికవేత్తే కాదు..హాకీ ప్రియుడు కూడా. ఇందుకు పాక్ జాతిపిత జిన్నానే సాక్ష్యం.ఈ విషయాన్ని ఓ సందర్భంలో స్వయంగా మన్మోహనే చెప్పారు. ఒకప్పుడు భారత్‌లో క్రికెట్ కంటే హాకీ అంటేనే క్రేజ్ ఎక్కువ. అవిభాజ్య భారత్‌లోని పంజాబ్‌లో మన్మోహన్ సింగ్ జన్మించారు. ప్రస్తుతం ఆ ప్రాంతం పాకిస్థాన్‌లో ఉంది.1945లో ఆయనకు 13 ఏళ్లు. ఓ రోజు లాహోర్ జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో మన్మోహన్ తన మిత్రులతో కలిసి హాకీ ఆడుతున్నారు. ఆ గ్రౌండ్ పక్కనే ఓ పెద్దాయన వీరి ఆటను వీక్షిస్తున్నారు. ఇంతలో మన్మోహన్ గోల్ పోస్టులోకి కొట్టిన బంతి నేరుగా వెళ్లి ఆ పెద్దాయన తలను తాకింది. ఏం జరిగిందో కొద్దిసేపు ఆయనకు కూడా అర్థం కాలేదు. ఆ పెద్ద మనిషి ఎవరో కాదు. ముస్లిం లీగ్ అగ్రనేత మహమ్మద్ అలీజిన్నా. కళాశాల పొరుగునే ఆయన ఇల్లు ఉంది. ఆడుతోంది చిన్న పిల్లలుకావడంతో జిన్నా కూడా నవ్వి ఊరుకొన్నారు. ఈ సరదా సంఘటనను కొన్నేళ్లక్రితం కర్ణాటకలో ఎన్నికల ప్రచారం వేళ బెంగళూరులో స్వయంగా మన్మోహన్‌సింగ్ కొందరు విలేకరులకు వెల్లడించారు. ఈ సందర్భంగా సరదాగా స్పందిస్తూ ప్రస్తుత రాజకీయ నాయకుల కంటే ముందే మీరు జిన్నాపై దాడి చేశారా అని ప్రశ్నించగా మన్మోహన్ తనదైన శైలిలో నవ్వేశారు. అంతకుముందే అలీఘడ్ ముస్లిం లీగ్ విశ్వవిద్యాలయంలో జిన్నా చిత్రపటంపై వివాదం మొదలైంది.

## దృఢ సంకల్పంగల గొప్ప రాజనీతిజ్ఞుడు: మలేసియా ప్రధాని అన్వర్



**కౌలాలంపూర్, డిసెంబరు 27:** భారత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణం పట్ల ప్రపంచ దేశాధినేతలు సైతం తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం మన్మోహన్‌సింగ్‌తో ఉన్న వ్యక్తిగత అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయనలోని గొప్ప మానవీయ కోణం, దయాగుణాన్ని వివరిస్తూ ఓ కేసులో తాను జైలుకు వెళ్లినప్పుడు తన పిల్లలకు మన్మోహన్‌సింగ్ స్కాలర్‌షిప్‌లు ఆఫర్ చేశారని గుర్తు చేసుకున్నారు. నా గొప్పమిత్రుడు మన్మోహన్‌సింగ్ మరణించారన్న వార్తతో నా హృదయం దుఖంతో నిండిపోయింది.

భారతదేశ ఆర్థిక సంస్కరణల రూపశిల్పిగా కీర్తి గడించిన ఆయన గురించి అనేక వ్యాసాలు, పుస్తకాలు ఉంటాయి.

# కూటమి పాలనలో బాబు ష్యూరిటీ.. బాదుడు గ్యారెంటీ

**- వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి - జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్సీపీ భారీ ర్యాలీ**



అనంతపురం నగరంలో ర్యాలీగా వెళ్తున్న వైఎస్సీపీ శ్రేణులు

**అనంతపురం, డిసెంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో** కూటమి పాలనలో బాబుష్యూరిటీ.. బాదుడు గ్యారెంటీలా పరిపాలన కొనసాగుతోందని వైఎస్సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. వైఎస్సీపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అనంతపురం జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో పెరిగిన విద్యుత్ చార్జీలపై భారీ ర్యాలీలను నిర్వహించి, ట్రాన్స్‌కో అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. అందులో భాగంగా రాష్ట్రంలో విద్యుత్ బిల్లులు ఆరు నెలల్లోనే రూ.15,485 కోట్లు వేయడాన్ని నిరసిస్తూ వైఎస్సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని పాతూరు నుంచి పవర్ ఆఫీసు వరకు భారీ ర్యాలీగా వెళ్లి ట్రాన్స్‌కో ఎస్ఈకి సంపత్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే ఐదేళ్లపాటు విద్యుత్‌చార్జీలు పెంచబోమని, పెంచిన విద్యుత్‌చార్జీలను సైతం తగ్గిస్తామని చంద్రబాబు ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రూ. 15వేలకోట్ల పెనుభారాన్ని ప్రజలపై మోపారని విమర్శించారు. ఎన్నికల్లో సూపర్‌సిక్స్ పేరుతో మభ్య పెట్టి ఏ ఒక్క హామీని అమలు చేయకపోగా ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతుంటే సర్‌ఛార్జీలపేరుతో బాదుడు చంద్రబాబు నైజాన్ని వెల్లడి చేస్తోందన్నారు. చంద్రబాబు అధికారంలోకి రాకముందు బాబుషూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అని ప్రకటనలు చేశారని, బాబుషూరిటీ ఏమోకానీ, బాబుబాదుడు నేడు స్పష్టంగా కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించేంత వరకు వైఎస్సీపీ పోరుబాట కొనసాగుతుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైఎస్సీపీ ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# డైరీ,క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సిపి రాజశేఖరబాబు

**విజయవాడ క్రైం,డిసెంబరు 27,ప్రభాతవార్త** షిర్డీలోని శ్రీ సాయిబాబా సంస్థానం ట్రస్ట్ ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్,డైరీలను సిపి రాజశేఖరబాబు ఆవిష్కరించారు. లెనిన్ సెంటర్ లోని ఓం శ్రీ షిర్డి నాగసాయిబాబా,నాగమానసాదేవి మందిర వ్యవస్థాపక అధ్యక్షులు సుధాస్వామి,బాబా భక్తుల కోరిక మేరకు ఆయన తన కార్యాలయంలో వాటిని ఆవిష్కరించారు.

# షెడ్యూల్డ్ కులాల వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ వినతులు స్వీకరణ

**ఏలూరు టౌన్,డిసెంబర్,27, ప్రభాత వార్త** సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విశ్రాంత ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ శుక్రవారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు సంబంధించి ఏలూరు కలెక్టరేట్లో గోదావరి సమావేశ మందిరంలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. దీనికి సుమారు 600 మంది హాజరయ్యాయి 132 విజ్ఞాపనలు అందజేశారు.ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజాన్ మిశ్రా వినతులు,అభ్యంతరాలు స్వీకరించారు.జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.పి.శివకిషోర్ పర్యవేక్షణలో కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగింది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన షెడ్యూల్ కులాల ప్రతినిధులు,ప్రజలు, ఉద్యోగులు,న్యాయవాదులు నుంచి వినతులను స్వీకరించారు. వినతులు స్వీకరణతో పాటు వారి అభిప్రాయాలు సైతం కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా విన్నారు. వీటిని పూర్తిగా పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని కమిటీ స్పష్టం చేసింది.ఇంకా ఏమైనా వినతులు ఉంటే విజయవాడ గిరిజన సంక్షేమ శాఖ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్‌కు అందించవచ్చని, అలాగే మెయిల్ ద్వారా 2025 జనవరి 9 తేదీలోగా పంపాలని స్పష్టం చేశారు.కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు,సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ వి.జయప్రకాష్, ఏలూరు డిఎస్పి డి.శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వినతులు స్వీకరిస్తున్న కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా

## అల్ట్రాటెక్ సిమెంట్ యాజమాన్యానికి క్షమాపణ చెప్పిన జెసి ప్రభాకర్ రెడ్డి

**సిమెంట్ ఫ్యాక్టరీ ఉద్యోగుల కోసం వెనక్కు తగ్గుతున్నా : జెసి వెల్లడి**

**అనంతపురం, డిసెంబర్ 27, (ప్రభాతవార్త బ్యూరో)** అనంతపురం జిల్లా తాడపత్రి లో ఉన్న అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీకి యాష్ తోలే వివాదానికి తెరపడుతూ అనంతపురం జిల్లా తాడపత్రి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి స్పందించారు. అల్ట్రాటెక్ సిమెంట్ లో పనిచేసే ఉద్యోగస్తులను దృష్టిలో ఉంచుకొని ఒక మెట్టు కిందికి దిగుతున్నానని, అల్ట్రాటెక్ సిమెంట్ కు యాష్ ను లారీల ద్వారా సరఫరా చేసే కాంట్రాక్టును ఆ సంస్థ ఎవరికైనా ఇచ్చుకోవచ్చు అని, గత కొంతకాలంగా జరిగిన పరిణామాల దృష్టిలో ఉంచుకొని అల్ట్రాటెక్ సంస్థకు నా నా ఇద్దరి కుమారులు, నా సతీమణి ఉమా విజ్ఞప్తి మేరకు క్షమాపణ చెప్తున్నానని టిడిపి నేత, తాడపత్రి మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి వెల్లడించారు.. భయపడి క్షమాపణ చెప్పలేదని,, సంస్థలో పనిచేసే ఉద్యోగస్తులు, తాడపత్రి ప్రాంత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. అనంతపురంలో లక్ష్మీ నగర్ లో ఉన్న తన నివాసంలో శుక్రవారం జెసి ప్రభాకర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ గ తఐదేళ్ల తాడపత్రి నియోజకవర్గ అభివృద్ధి కోసం కష్టపడ్డాను.పొగురు .., ప్రిస్టేజ్ వాళ్ల అని నేను అన్ని పోగొట్టుకున్నాను. గత ఐదేళ్ల చాలా నష్టపోయాను. డబ్బులు కోసం పాలిటిక్స్ లో వచ్చారా అని కొందరు అంటున్నారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం అరాచకాల వల్ల 125 బస్సులు పోగొట్టుకున్నాను..ఆల్ ఇండియా పర్మిట్ తో అన్ని చోట్ల బస్సులు నడిపాను. అయినా ఇబ్బందులు పెట్టారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మాకు చీము రక్తమే ఎక్కువ ఉంది...ఎవరికీ తలవొచ్చాం. అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ కి యాస్ ను లారీలు ద్వారా తోలే సమయంలో అడ్డంకులపై పోలీసు ఉన్నతాధికారులకు ఎన్నో లేఖలు రాశాం. నా లారీలు అద్దాలు పగులగొట్టారు..అయిన పోలీస్ అధికారులు పట్టికోలేదు అని మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి వెల్లడించారు. నీ పట్టింపులు వాళ్ల సిమెంట్ పరిశ్రమ పై ఆధారపడి ఉన్న వాళ్లు ఇబ్బందులు పడుతున్నారని నాతో నా కుటుంబ సభ్యులు చెప్పారని ఆయన వివరించారు.సిమెంట్ ఫ్యాక్టరీ మీద ఆధారపడి 30 వేలు మంది ఉన్నారు. ఫ్లయాష్ విషయంలో జరిగిన విషయాలను ఉన్నతాధికారులకు లేఖ ద్వారా తెలియజేశాను. డీఐజీలు, ఎస్పీ ల దృష్టికి పరిస్థితులు తీసుకెళ్లాను. అయినా పట్టించుకోలేదు ఆయన చెప్పారు.. ఈ నేపథ్యంలో సిమెంట్ పరిశ్రమ ఉద్యోగులకు మేలు దృష్టిలో ఉంచుకొని, మా కుటుంబ సభ్యుల వినతిని పరిగణలోకి తీసుకొని ఒక అడుగు వెనక్కి వేస్తున్నారని, ఫ్లయాస్ తోలుకొని కాంట్రాక్ట్ ను ఎవరికైనా ఇచ్చుకోవచ్చని జెసి ప్రభాకర్ రెడ్డి వెల్లడించారు.వైసీపీ నుంచి ఒత్తడి వచ్చినా ఆ పార్టీ లోకి వెళ్ళలేదు... రాష్ట్రంలో గత వైసిపి హాయంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మా ఇంటికి వచ్చిన సమయంలో .. ఒకటి సరెండర్ కావాలి లేదా ఊరు విడిచి వెళ్లుతారు అని అందరూ అనుకున్నారు.

# దుర్గమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 27, ప్రభాత'వార్త' :** ఇంద్రకీలాద్రి ప్రాంగణంలో శుక్రవారం సందర్భంగా పెద్ద ఎత్తున భక్తుల రద్దీ నెలకొంది. శ్రీ అమ్మవారి నిత్యార్జిత సేవలైన శాంతికళ్యాణం, లక్ష కుంకుమార్చన, ఖడ్గమాలార్చన, చండీ హోమం, తదితర సేవల్లో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఇఒ కెఎస్ రామారావు ఆలయ ప్రాంగణమంతా పర్యటిస్తూ ఎప్పటికప్పుడు భక్తుల రద్దీకి తగ్గట్టుగా నిర్ణయం తీసుకుని త్వరితంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటి ఇఓ రత్నరాజు



ఎం రత్నరాజు కూడా పాల్గొని భక్తుల రద్దీని పరిశీలించి సౌకర్యాలను పరిశీలించారు.

# ప్రజల పక్షానే మా పోరు, అధికారం మాకు ముఖ్యం కాదు: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**విజయవాడ డిసెంబర్ 27 ప్రభాతవార్త ప్రతినిధి:** సినీ యాక్టర్లు, డ్రామా యాక్టర్లు పెట్టిన పార్టీలు అధికారంలోకి వస్తున్నాయి. మరో వందేళ్లయినా తాము అధికారంలోకి వస్తామో రాలేమో చెప్పలేమని, అయినప్పటికి అలుపెరుగక కష్ట జీవుల కోసం పోరాడుతూనే ఉంటామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రమాకృష్ణ అన్నారు. కష్టజీవుల సమస్యల పరిష్కారానికి వారి తరపున పోరాటం చేసేది ఎర్రజెండానేనని పేర్కొన్నారు. తెలంగాణ పోరాటంలో భూమి భుక్తి 4 వేల మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేశారని తెలిపారు. సీపీఐ శత వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా గురువారం రాత్రి బాగా పొద్దుపోయిన తరుణంలో విజయవాడ లెనిన్‌కూడలిలో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ దేశంలో వందేళ్ల చరిత్ర గల పార్టీలు కాంగ్రెస్ సీపీఐలేనని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల సాధన పేదరిక నిర్మూలన సమ సమాజ స్థాపనకు సీపీఐ పోరాటం చేస్తోందని తెలిపారు. దేశంలో జరిగిన ప్రతి కీలక పోరాటంలోనూ కమ్యూనిస్టు పార్టీ



ఉందని రామకృష్ణ వెల్లడించారు. సీపీఐ తరహాలోనే 1926 లో ఆర్ఎస్ఎస్ పుట్టిందని కానీ స్వాతంత్ర్యపోరాటంలో ఎక్కడైనా పాల్గొందా అని ప్రశ్నించారు. బ్రిటిష్‌వారితో ప్రత్యక్షంగా పరోక్షంగా లాలూచీ పడిందని ఆరోపించారు. భాజపా నాయకులు పార్లమెంటులో అంబేడ్కర్‌ను అవమానించారని, మహాత్మాగాంధీ అంటేవారికి గౌరవం లేదన్నారు. మతాలను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చారని దుయ్యబట్టారు. భాజపా రాజ్యాంగానికి తూట్లు పొడుస్తోందన్నారు. మైనార్టీలను ద్వితీయశ్రేణి పౌరులుగా చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరలు తగ్గించలేదని ఉద్యోగాలు ఇవ్వలేదని మండిపడ్డారు. సీపీఐ శత వార్షిక సంబరాలు ఏడాది పాటు నిర్వహిస్తామన్నారు.

# మన్మోహన్‌తో ఆర్థిక వ్యవస్థ కొత్త పుంతలు


## ఆయన సేవలు చిరస్మరణీయం: డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ, డిసెంబర్ 27: ప్రభాతవార్త: మాజీ** ప్రధానమంత్రి శ్రీ మన్మోహన్ సింగ్ దివంగతులయ్యారని తెలిసి దిగ్భ్రాంతికి లోనయ్యానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కొన్ని గల వ్యాఖ్యానించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. భారత దేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలకు ఆద్యులలో ఒకరు శ్రీ మన్మోహన్ సింగ్ గారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా, యూజీసీ చైర్మన్ గా విశిష్ట సేవలందించిన ఆయన ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. శ్రీ మన్మోహన్ సింగ్ గారు హయాంలో చేపట్టిన సంస్కరణల వల్ల మన ఆర్థిక వ్యవస్థ కొత్త పుంతలు తొక్కింది. ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమైనవి. శ్రీ మన్మోహన్ సింగ్ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నా. మన్మోహన్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపిన స్పీకరు చింతకాయల అచ్చెన్నాయుడు సంతాపం వ్యక్తం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారి మృతి బాధాకరం. దేశంలో నూతన ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా మన్మోహన్ సింగ్ గారు చరిత్రలో నిలిచిపోతారు. పదేళ్ల పాటు భారత ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్ గారి మృతి తీరని లోటు. 1991లో ఆర్థిక మంత్రిగా ఆయన చేసిన ఆర్థిక సంస్కరణల నుంచి ప్రధానమంత్రిగా ఆయన దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు మన్మోహన్ సింగ్ మరణంపై మంత్రి కొల్లు రవీంద్ర దిగ్భ్రాంతి ఆర్థిక సంస్కరణల పితామహుడుగా గుర్తింపు పొందిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అస్తమయం బాధాకరం ఆర్థిక మంత్రిగా, వాణిజ్య మంత్రిత్వశాఖ సలహాదారుగా, ఆర్థికశాఖ ప్రధాన సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం చైర్మన్‌గా, ఆర్బీఐ గవర్నర్‌గా, ప్రధాని సలహాదారుగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ చైర్మన్ వంటి బాధ్యతలు దేశానికి అందించిన సేవలు అనితర సాధ్యం మన్మోహన్ సింగ్ సేవలను దేశం ఎప్పుడు గుర్తుంచుకుంటుంది దేశాన్ని అగ్రస్థాయి ఆర్థిక శక్తిగా మార్చే దిశగా మన్మోహన్ సింగ్ నిత్యం అడుగులు వేశారు దేశ ప్రజల ఆర్థిక సామర్థ్యాలను పెంపొందించేందుకు చేసిన కృషి అనిర్వచనం ఆ మహనీయుని స్ఫూర్తి దేశ ప్రజలందరికీ ఆదర్శప్రాయం వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా భారత ఆర్థిక వ్యవస్థకు నూతన దిశానిర్దేశం చేసిన దూరదృష్టి నాయకత్వం, విశాల దృష్టితో వ్యవహరించిన ప్రధానిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ గారు ఎప్పటికీ దేశ చరిత్రలో అజరామరంగా నిలిచిపోతారు. ఆయన నిశ్శబ్దం శక్తిగా మారిన గొప్ప నాయకుడు. ఆయన సద్విద్వానికి, నిబద్ధతకు ఈ జన్మంతా భారతదేశం రుణపడి ఉంటుంది," అని వ్యాఖ్యానించారు. సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి సంతాపం డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా, అనంతరం సుదీర్ఘ కాలం ప్రధాన మంత్రిగా ఆర్థిక సంస్కరణలను అమలు చేయడంతోపాటు ఉపాధి హామీ పథకం, ఆర్టీఐ వంటి చట్టాలను చేసి ప్రభుత్వ పా లనలో సైతం ప్రత్యేకతను చాటుకున్నారు. ఆర్థిక వేత్తగా, సుదీర్ఘ కాలం ప్రధాన మంత్రిగా కొత్త ఒరవడికి నాంది పలికిన వారి మృతికి ప్రగాఢ సంతాపం తెలియ చేస్తున్నాం.

గొప్ప రాజనీతిజ్ఞుని కోల్పోయాం భారత ప్రధాని ఆర్థిక మంత్రిగా, రిజర్వు బ్యాంక్ గవర్నర్ గా, ఆర్థిక వేత్తగా, భారతదేశ ప్రజలకు నిస్వార్థంగా, నిజాయితీగా ఎనలేని కృషి చేసిన మహనీయులు మన్మోహన్ సింగ్ మరణం పట్ల మంత్రి సుబాష్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. తన జీవితకాలంలో అవినీతికి ఆస్కారం ఇవ్వని మహోన్నత, రాజనీతిజ్ఞుడు 1990వ దశాబ్దంలో సరళీకృత విధానాలను ప్రవేశపెట్టి భారత దేశ ఆర్థిక వ్యవస్థను మలుపుతిప్పిన మహనీయులు 2004 నుండి 2014 వరకు భారత ప్రధానిగా ఉంటూ ఎన్నో విప్లవాత్మకమైన చట్టాలకు రూపకల్పన చేసిన గొప్ప మహనీయుని భారతదేశం కోల్పోవడం బాధాకరమన్నారు.

# విద్యుత్ చార్జీల పాపం ముమ్మాటికీ జగన్ దే : బిసి సంక్షేమ మంత్రి సవిత

విజయవాడ,డిసెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి: జగన్ అసమర్థత, అవినీతి వల్లే విద్యుత్ ఛార్జీలు పెరిగాయని, ఆయన తుగ్లక్ డ్రామాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనే జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. విద్యుత్ ఛార్జీల పెంపు భారం పాపం ఎవరిదో తేలుద్దాం... దమ్ముంటే చర్చకు రావాలని జగన్ కు సవాల్ విసిరారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తన పార్టీ ఉనికి కోసం జగన్ సరికొత్త డ్రామాలు ఆడుతున్నారన్నారు. రూ.17 వేల కోట్ల విద్యుత్ ఛార్జీల భారం పెంచిందే జగనేనని మండిపడ్డారు. ఆనాడు నువ్వు చేసిన ఒప్పందం ఫలితమే నేడు కరెంటు ఛార్జీలు పెరిగాయన్నారు. ఎన్నికల తరవాత విద్యుత్ ఛార్జీల పెంచాలని ఈఆర్సీకి చెప్పింది నువ్వే కదా..అని జగన్ ను మంత్రి నిలదీశారు. జగన్ పాప ఫలితమే ప్రజలపై రూ.17 వేల కోట్లకు పైగా విద్యుత్ ఛార్జీల పెంపు భారం పడిందన్నారు. కళ్లుమూసి పిల్లి పాలు తాగినట్లు... ఇపుడు కరెంట్ ఛార్జీలు పెంచారంటూ జగన్ ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. జగన్ అవినీతి, అసమర్థత వల్ల రాష్ట్ర ప్రజలపై, డిస్కమ్ లపై రూ.1,29,503 కోట్లు భారం పడిందన్నారు. 5 ఏళ్ల జగన్ దరిద్రపు పాలనలో 9 పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు పెంచారని మంత్రి మండిపడ్డారు.ఆరుగాలం శ్రమించే రైతుల నుంచి విద్యుత్ బిల్లుల పేరుతో జగన్ దోపిడికి సిద్ధమయ్యారని మంత్రి సవిత అన్నారు.



వ్యవసాయ మోటార్లకు మీటర్ల బిగించారని, దీనిపై అప్పట్లో తాము ఉద్యమాలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబునాయుడు వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించే కార్యక్రమానికి అడ్డుకట్టవేశారన్నారు. 2014-19లో ఏపీని విద్యుత్ మిగులు రాష్ట్రంగా సీఎం చంద్రబాబు తీర్చిదిద్దారని తెలిపారు. ఆ 5 ఏళ్లు ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీ పెంచలేదని, తమ నాయకుడి సమర్థ నాయకత్వానికి నిదర్శనమని మంత్రి తెలిపారు.జగన్ చేసిన పాపాలు శాపాలై రాష్ట్ర ప్రజలను వెంటాడుతున్నాయని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. తప్పులన్నీ చేసేసి ఏమి ఎరుగనట్లు ధర్నాలకు దిగుతున్నాడని మండిపడ్డారు. ఇటీవల రైతుల పేరుతో నిరసన తెలిపాడని, ఇపుడు విద్యుత్ ఛార్జీల పేరుతో మరో జగన్నాటకానికి తెరతీశాడని ఎద్దేవా చేశారు.

# లోన్ యాప్ వేధింపుల కేసులో ఇద్దరు అరెస్ట్

**సూళ్లూరుపేట, డిసెంబర్ 27 ప్రభాతవార్త** తినేబుల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో లోప్ యాప్ ద్వారా రుణాలు అందజేసి, వాయిదాలు సక్రమంగా చెల్లిం చలేదని ఓ సాఫ్ట్‌వేర్ మహిళను వేధింపులకు గురిచేసిన ఘటనలో ఇద్దరిని పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఈ విషయమై తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బా రాయుడు తిరుపతి లోని తన కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూళ్లూరుపేట పట్టణానికి చెందిన సాఫ్ట్‌వేర్ మహిళ బెంగళూరులో ఉద్యోగం చేస్తున్నారని తెలిపారు. తన అవసరాల నిమిత్తం తినేబుల్ టెక్నాలజీస్ హైదరాబాద్ బ్రాంచిలో కొంతమొత్తం లోన్ తీసుకొని ఐదు వాయిదాలు కట్టారన్నారు. కాగా, 6వ వాయిదా కట్టడానికి కొంత ఆలస్యం కావడంతో తినేబుల్ టెక్నాలజీస్ కంపెనీకి చెందిన రికవరీ టీమ్ వారు ఆమెను బెదిరించి వేధించడం ప్రారంభించారన్నారు. వీరు ఆమె తల్లిని, సోదరుని అసభ్యంగా మాట్లాడి బెదిరించడమే కాకుండా బాధిత మహిళ ఫోటోను అసభ్యంగా చిత్రీకరించి వాట్సాప్‌లో బాధితురాలికి, ఆమె బంధువులకు పంపించి లోన్ అమౌంట్ వాయిదా చెల్లించకపోతే ఈ మార్ఫింగ్ చేసిన ఫోటోను బాధితురాలి కాంట్రాక్ట్స్ అందరికీ పంపించడం జరుగుతుందని వేధించి ఆమె వద్ద నుంచి లోన్ అమౌంట్ కట్టించుకున్నారని తెలిపారు. అనంతరం బాధితురాలు ఈ విషయమై ఈ నెల 25వ తేదీన సూళ్లూరుపేట పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు

పోలీసులు నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబు పర్యవేక్షణలో సిఐ మురళీకృష్ణ కేసును త్వరితగతిన విచారించి తినేబుల్ టెక్నాలజీస్ బ్రాంచి కలెక్షన్ టీమ్ మేనేజర్ ఎం.భరత్ యాదవ్, కలెక్షన్ టీమ్ మెంబర్ రామకృష్ణలను శుక్రవారం అరెస్టు చేశారని ఎస్పీ తెలిపారు. లోన్ అమౌంట్ కోసం ఏదయినా ఎన్‌బిఎఫ్‌సి గాని లేదా లోన్ యాప్స్ వారు రికవరీ ఏజన్సీ ద్వారా కస్టమర్లను బెదిరించి, భయపెట్టి, అసభ్యకరంగా మెసేజిలు పెట్టడం వంటివి చేస్తే వారిపై, వారి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు హెచ్చరించారు. ఎన్‌బిఎఫ్‌సి లోన్లు తీసుకునేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలోని ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని, వాటిని ప్రజలు గుర్తించి సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండటంతో పాటు వాటి వలన వచ్చే పరిణామాలను ఇతరులకు వివరించి పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు. ఈ సమావేశంలో నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబు, సిఐ మురళీ కృష్ణ, ఎస్ఐ బ్రహ్మానాయుడు పాల్గొన్నారు.

# రాజశేఖర్‌రెడ్డి అనుచరులపై పవన్ గురి - జగన్‌కు షాక్ తప్పదు!

**ఒంగోలు, ప్రభాతవార్త** వచ్చే ఎన్నికల నాటికి జనసేనకు ఒక ప్రత్యేక టీం ఏర్పాటు కానుందా..? అందంతా వైసీపీ కీలక నేతలతోనే ఏర్పాటు చేయనున్నారా..? ఎట్టి పరిస్థితుల్లో జగన్‌కు అవకాశం ఇవ్వకూడదని భావిస్తున్నారా..? అందులో భాగంగానే వైసీపీ పై భారీ స్కెచ్ వేశారా..? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. 1994 ఎన్నికల్లో ఓడిపోయింది కాంగ్రెస్ పార్టీ. అటు తరువాత 1999 ఎన్నికల్లో సైతం ఆ పార్టీకి ఓటమి పలకరించింది. దీంతో కాంగ్రెస్ పార్టీ పనైపోయిందని అంతా భావించారు. ఈ క్రమంలోనే వైఎస్ రాజశేఖర్‌రెడ్డి దూకుడుగా ముందుకు వచ్చారు. 2003లో ఉమ్మడి రాష్ట్రంలో సుదీర్ఘ పాదయాత్ర చేశారు. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవగలిగారు. అయితే ఈ క్రమంలో ప్రతి జిల్లాకు ఒక నాయకుడిని తయారు చేసుకున్నారు రాజశేఖర్‌రెడ్డి. ఉత్తరాంధ్రకు చెందిన ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణ, కొణతాల రామకృష్ణ.. ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి జిల్లాకు ఒక బలమైన నాయకుడిని తయారు చేసుకున్నారు. బతికున్నంత వరకు వారితోనే రాజకీయాలు చేశారు. అయితే రాజశేఖర్‌రెడ్డి అకాల మరణంతో ఇటువంటి నేతలంతా జగన్ వెంట నడిచారు. కానీ జగన్ రాజకీయాలు వీరికి నచ్చడం లేదు. అలాగని ప్రత్యామ్నాయం లేదు. ఇప్పుడు జనసేన రూపంలో వారికి ఒక ప్రత్యామ్నాయం కనిపిస్తోంది. వచ్చే ఎన్నికల నాటికి అటువంటి వారిని జనసేన గూటికి తెచ్చి.. జగన్‌ను దెబ్బకొట్టడమే ధ్యేయంగా పవన్ వ్యూహం పన్నుతున్నట్లు తెలుస్తోంది. ఈ ఎన్నికల అనంతరం మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులురెడ్డి లాంటి వారు వైసీపీని వీడారు. అనూహ్యంగా జనసేన పార్టీలో చేరారు. ఆయన ఒక్కరే కాదు పేరు మోసిన నేతలంతా జనసేన వైపు చూస్తున్నారు. దీని వెనుక పక్కా స్కెచ్ ఉంది. ఒకటి జనసేన బలోపేతం కావడం. రెండు వైసీపీ బలహీనపడడం వచ్చే ఎన్నికల నాటికి రాజశేఖర్‌రెడ్డి టీం మొత్తం జనసేనలో చేరే ప్లాన్ చేస్తున్నట్లు బలమైన ప్రచారం నడుస్తోంది. శ్రీకాకుళం జిల్లాకు చెందిన ధర్మాన ప్రసాదరావు పొలిటికల్ డిఫెన్స్‌లో ఉన్నారు. ఆయన ఏ పార్టీలో చేరిన జిల్లా నాయకత్వం తన చేతిలో ఉండాలని భావిస్తారు. ఆయన తన కుమారుడి కోసం జనసేనలో చేరతారని ప్రచారం నడుస్తోంది. ఇప్పటికే ఆయన జగన్ నాయకత్వంపై పెద్దగా ఆసక్తి చూపించిన దాఖలాలు లేవు. అలాగని టీడీపీలో చేరలేదు. అందుకే ఆయన జనసేనలో చేరతారని తెలుస్తోంది. విజయనగరం జిల్లాకు చెందిన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ సైతం జనసేనలో చేరతారని ఎప్పటినుంచో ప్రచారం ఉంది. ఆయన చిరంజీవి కుటుంబానికి సన్నిహితుడు కూడా ఒక వేళ పవన్ పిలిస్తే ఆయన జనసేనలో చేరడం ఖాయం. ఉత్తరాంధ్రలో బలమైన నాయకుడు కావడంతో ఆయన గాని వైసీపీని వీడితే.. ఆ పార్టీకి మైనస్ కావడం ఖాయం. ఇప్పటికే బొత్స కుటుంబం జనసేన వైపు మొగ్గు చూపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఈ ఇద్దరే కాదు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రాజశేఖర్‌రెడ్డి అనుచర గణమంతా జనసేనలోకి వెళ్లిపోవడం ఖాయమని తెలుస్తోంది. ఉన్నవారితో రాజకీయం చేసుకుంటానని జగన్ చెబుతున్నారు. కానీ పార్టీ నుంచి సీనియర్లు వెళ్లిపోతే ఆ భారం పార్టీ తప్పకుండా పడుతుంది.

# అర్జున్‌కు నేనూ వీరాభిమానినే

## అతనితో నాకు పోలికా! : అమితాబ్

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** అమితాబ్ 'కౌన్ బనేగా కరోడ్‌పతి' షోలో భాగంగా అల్లు అర్జున్ గురించి ప్రస్తావించారు. అల్లు అర్జున్ తనకు వచ్చిన గుర్తింపులనింటికీ పూర్తి అర్హుడని, తాను కూడా అతడికి వీరాభిమానినని అన్నారు. పుష్ప-2 సినిమా చూడకపోతే వెంటనే చూడండి అంటూ బన్నీని ప్రశంసించారు.ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌పై బాలీవుడ్ బిగ్ బీ అమితాబ్ బచ్చన్ మరోసారి ప్రశంసలు కురిపించారు. అర్జున్ గొప్ప ప్రతిభావంతుడని అమితాబ్ అన్నారు. ఆయన వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న "కౌన్ బనేగా కరోడ్‌పతి" షో లో ఓ కంటెస్టెంట్‌తో బన్నీ గురించి అమితాబ్ మాట్లాడారు.ప్రస్తుతం 'కౌన్ బనేగా కరోడ్‌పతి' ప్రోగ్రామ్ 16వ సీజన్ ప్రసారమవుతోంది. ఈ షో తాజా ఎపిసోడ్‌కు కోల్‌కతాకు చెందిన ఓ గృహిణి కంటెస్టెంట్‌గా వచ్చారు. షో లో భాగంగా ఆమె మాట్లాడుతూ, తనకు అల్లు అర్జున్, అమితాబ్ అంటే ఎంతో ఇష్టమని చెప్పారు.

# డ్యూటీఫ్రీ మద్యం ముసుగులో లిక్కర్ వ్యాపారం

**శంషాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** శంషాబాద్ అంతర్జాతీయ విమా నాశ్రయంలో పనిచేస్తున్న కానిస్టేబుల్, హోంగార్డులు కలిసిచేస్తున్న డ్యూటీఫ్రీ లిక్కర్ దందాను ప్రత్యేక ఎక్సైజ్ అధికారుల బృందం గుట్టు రట్టు చేసింది. నూతన సంవత్సరం వేడుకల కోసం భారీగా కొనుగోలు చేసిన రూ. 15 లక్షల విలువచేసే మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వీఐపీలు వచ్చినప్పుడు ప్రోటోకాల్‌లో భాగంగా విధులు నిర్వహించే కాని స్టేబుల్, హోంగార్డు మరికొందరు ఎయిర్‌పోర్టులో ఉన్న డ్యూటీఫ్రీ లిక్కర్ దుకాణాల నుంచి మద్యాన్ని పలువురు ప్యాసింజర్ల పేరుతో కొనుగోలుచేసి ఆ మద్యం బాటిళ్లను హోటళ్లలో బయట వ్యక్తులకు విక్రయిస్తున్నారు. ఈ విషయాన్ని వలపన్ని పసిగట్టిన ఎక్సైజ్ డిటిఎఫ్ పోలీసులు డ్యూటీఫ్రీ మద్యం అమ్మకాలు జరుపుతుండగా పట్టుకుని మూడు కార్లను, మద్యాన్ని స్వాధీనం చేసుక్నుట్లు శంషాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణప్రియ తెలిపారు. మద్యం పట్టుకున్న టీంలో డీటీఎఫ్ శంషాబాద్ బృందం, ప్రోహిబిషన్ ఎక్సైజ్ ప్రవీణ్‌కుమార్, జి. శ్రీకాంత్‌రెడ్డి, శంషాబాద్ సిబ్బంది ఉన్నారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 28 - డిసెంబర్ - 2024




# దేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన

## రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త :**

దాదాపు దశాబ్ద కాలం పాటు దేశ ప్రధానిగా సుదీర్ఘ సేవలు అందించి తనదైన ముద్రవేసిన గొప్ప వ్యక్తి, ఆలోచనపరుడు, నిర్వాహకుడు మన్మోహన్ సింగ్ అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నాటి ప్రధాని పీవీ నరసింహరావు కేబినెట్‌లో ఆర్థిక మంత్రిగా పనిచే సిన మన్మోహన్ సింగ్ దేశంలో ఆర్థిక సంస్కరణలు అమలు చేయడంలో, జిడిపి వృద్ధి చెందడంలో కీలక పాత్ర పోషించారన్నారు. దేశ ఆర్థిక వ్యూహాన్ని మారుస్తూ, దేశాన్ని గ్లోబల్ మార్కెట్‌లోకి చేర్చడంలో, దేశాన్ని ఆర్థిక శక్తిగా మార్చడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ అని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. సత్పురుషుడు, నిజాయితీపరుడైన మన్మోహన్ సింగ్ గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానన్నారు.

# సహకార సంఘాలు కంప్యూటరీకరణతో మేలు



**గండేపల్లి , డిసెంబర్ 27 ( ప్రభాతవార్త ) :**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను కామన్ సర్వీస్ సెంటర్స్ గా రూపొందించుట జన ఔషధ కేంద్రాల ఏర్పాటు, సహకార సంఘాల పరిధిలో గోదాముల నిర్మాణం, సంఘ నిర్వాహణలో పారదర్శకత జవాబుదారీతనం వంటి అంశాలు, సభ్యుల భాగస్వామ్యం వంటి అంశాలు సంఘాల యొక్క మునుగడని సంఘాల లాభదాయకతని ప్రభావితం చేస్తాయని రాష్ట్ర సమన్వయ కర్త డాక్టర్ యస్.ఎల్.ఎన్. టి. శ్రీనివాస్ సభ్యులకు వివరించారు. గండేపల్లి సొసైటీ ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ సంఘములు కంప్యూటరీకరణ ద్వారా సంఘ నిర్వహణ లో పారదర్శకత, సభ్యులలో విశ్వాసం కలిగించ వచ్చునని, సిబ్బంది సమర్థత, నైపుణ్యాలు కలిగి ఉండాలని శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమం లో డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ రాధా కృష్ణ, సీఈఓ కనక రాజు, సంఘం సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# షాపుల లీజులపై కౌన్సిల్‌లో రగడ

- చైర్మన్ పోడియంని ప్రతిపక్షాల ముట్టడి.
- అజెండాను అడ్డుకున్నారంటూ వైసిపి అభ్యంతరం



**అమలాపురం , డిసెంబర్ 27, ( ప్రభాతవార్త ) :**

అమలాపురం పట్టణంలో మున్సిపల్ షాప్ ల అద్దె కు పాటదారులు సబ్ లీజులు కు ఇచ్చేస్తున్నారని, లీజులపై పాట సొమ్ములను చెల్లించకుండా భారీ గా బకాయిలు పెడుతున్నారని, వీరికి అధికార యంత్రాంగం కొమ్ము కాస్తున్నారంటూ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రతిపక్ష సభ్యులు ఆగ్రహం వ్యక్తంచేస్తూ చైర్మన్ పోడియంను ముట్ట డించారు. మున్సిపల్ కౌన్సిల్ సాదారణ సమావేశం కి చైర్ పర్సన్ రెడ్డి నాగేంద్ర మణి అధ్యక్షత వహించారు. మున్సిపల్ ఆఫీసు ఎదురుగా ఉన్న మీసేవ బిల్డింగ్ ను పట్టణానికి చెందిన కాంట్రాక్టరు ఒకరు లీజుకు తీసుకుని దానిని పేరుగాంచిన కె.ఎఫ్.సి రెస్టారెంట్ వారికి సబ్ లీజుకు ఇచ్చారు.కె ఎఫ్ సి కి ఇచ్చిన షాప్ అగ్రిమెంట్ ఏదని కమీషనర్ ను ప్రతిపక్ష కౌన్సిలర్లు ప్రశ్నించారు.గతం లో ఆషాప్ తీసు కున్న వ్యక్తి లక్షల్లో బాకీ ఉంటే తీసుకున్న చర్యలు ఏవని నిలదీశారు.నిబంధనలకు విరుద్ధంగా కె ఎఫ్ సి కి ఇచ్చిన అనుమతులు ఎవరివో తేల్చాలంటూ టిడిపి, జనసేన కౌన్సిలర్లు చైర్మన్ పోడియం ముట్టడించారు. దాంతో కొద్దిసేపు వాగ్వివాదం తో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.ఈ కె ఎఫ్ సి తీసుకున్న కాంట్రాక్టర్ మున్సిపాలిటీ కి అద్దె బాకీ వున్నా ఎలా అతన్ని ఎలిజిబుల్ చేశారు అంటూ అందోళన చేశారు. ఎజెండాలో లేనిఅంశాలు జీరో అవర్ లో చర్చించుకుందాం అని వైసీపీ కౌన్సిలర్లు అనడంతో ప్రతిపక్ష కౌన్సిలర్లు మండిపడ్డారు. 40 కౌన్సిల్ సమావేశాలు నుంచి జీరో అవర్ నిర్వహించారా అంటూ ప్రతిపక్షసభ్యులు ఆగ్రహం వ్యక్తంచేశారు. పురపాలక సంఘం షాపులు అద్దెకు కేటాయింపులలో నిబంధనలు పాటించడం లేదని ఎంఎల్సీ కుడుపూడి సూర్యనారా యణ విమర్శించారు.ఎజెండా ముందుకు వెళ్లకుండా అడ్డుకుంటు న్నారాంటూ అధికార వైసీపీ కౌన్సిలర్లు చైర్మన్ పోడియం ముట్టడించారు.అన్నిటికి పూర్తి వివరణ కౌన్సిల్ కు ఇస్తానని కమిషనర్ రాజు చెప్పడం తో శాంతించారు.



# మన్మోహన్ సింగ్‌కు కాంగ్రెస్ నివాళులు



**అమలాపురం, డిసెంబర్ 27, ( ప్రభాతవార్త ) :**

మాజీ ప్రధాని,పద్మవిభూషణ్ డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం వ్యక్తం చేసారు. అమలాపురం గడియారం సెంటర్ వద్ద మన్మోహన్ సింగ్ చిత్రపటాని కి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ 10 సంవత్సరాల కాలంలో ఆధార్, ఉపాధిహామీ, తెలంగాణ ఏర్పాటు, భారత ఆర్థిక సంస్కరణలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. రాజనీతిజ్ఞుడు, వినయం,జ్ఞానం మూర్తిభవించిన గొప్ప వ్యక్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమలాపురం కోఆర్డినేటర్ అయితాబత్తుల సుభాషిణి, అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముషిణి రామకృష్ణ రావు,నిమ్మకాయల ప్రసాద్, పేరి శర్మ, దేవరపల్లి రాజేంద్ర బాబు, సుగ్గ ప్రసాద్, పులుసుగంటి ప్రకాష్,అయితాబత్తుల కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ అదనపు చార్జీలను వెంటనే తగ్గించాలి : మాజీ మంత్రి తోట నరసింహం



**జగ్గంపేట , డిసెంబర్ 27 ( ప్రభాతవార్త ) :**

కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ అదనపు చార్జీలను వెంటనే తగ్గించాలని మాజీ మంత్రి జగ్గంపేట నియోజకవర్గ వైయస్సార్ పార్టీ ఇన్చార్జ్ తోట నరసింహం ప్రభుత్వాన్ని డిమా ండ్ చేశారు .జగ్గంపేటలో నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ర్యాలీగా విద్యుత్ శాఖ డిఈ కార్యాలయానికి వెళ్లి ధర్నా నిర్వహించారు. వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డీఈకి అందజేశారు. ఈ కార్యక్రమం లో తోట రాంజీ, గుల్లా ఏడుకొండలు,చలగళ్ళ దొరబాబు, రామకుర్తి మూర్తి,రావుల గణేష్, ఓబిణ్ణి వీరబాబు, పరిమి వెంకటేశ్వరరావు, మద్దిపట్ల రామకృష్ణ తదితర వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైందవ శంఖారావ సభను విజయవంతం చేయండి : ప్రచారక్ రామలింగేశ్వరరావు

**శంఖవరం , డిసెంబర్ 28 ( ప్రభాతవార్త ) :**

హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి రక్షణ సమాజ సంరక్షణ కోసం నిర్వహిస్తున్న హైందవ శంఖారావ సభకు హిందూ సోదరులందరూ మద్దతు పలకాలని జిల్లా ప్రచారకు రామలింగేశ్వర పేర్కొన్నారు. మండలంలోని కత్తిపూడి లో గల వేణుమాధవ్ స్వామి ఆలయంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 5న నిర్వహిస్తున్న హైందవ శంఖారావ సభ వాల్ పేపర్లను, స్టిక్కర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామలింగేశ్వరరావు మాట్లాడుతూ దేశం స్వతంత్రం పొంది 77 సంవత్సరాలైనా హిందువులకు మాత్రం తమ దేవాలయాలు తాము నిర్వహించుకునే స్వతంత్ర నేటికి రాలేదని, హిందూ దేవాలయాలను ప్రభుత్వ నియంత్రణను విముక్తి చేసి స్వయం ప్రతిపత్తి కలిగిన ఒక ఉత్తమ ధార్మిక వ్యవస్థకు అప్పగిస్తే దీనిపై చట్ట సవరణ చేయాలని, విశ్వహిందూ పరిషత్తు ఒక జాతీయోద్యమంకు శ్రీకారం చుట్టిందన్నారు. హిందూ దేవాలయాల భూముల్లో అన్య మతస్తులు అక్రమంగా నిర్మించబడ్డ కట్టడాలను వెంటనే తొలగించాలని, దేవాలయాల ఆదాయాన్ని కేవలం ధర్మ ప్రచారానికి సేవల కు మాత్రం ఉపయోగించాలని ప్రభుత్వ ప్రజా పాలన కార్యాలను ఉపయోగించరాదని కోరారు . ఈ హైందవ శంఖారా వానికి హిందూ బంధువులంతా బాసటగా నిలిచి సభను విజయ వంతం చేయాలని ఆయన కోరారు.



ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు కార్యవాహ రమణమూర్తి వ్యవస్థా ప్రముఖ బొండాడ సత్యనారాయణమూర్తి, ధర్మ జాగరణ సభ్యులు జీలకర్ర చక్ర కామేశ్వరరావు, వేణుమాధవ్ స్వామి ఆలయ చైర్మన్ కాలింగ్ నూకరాజు, జిలకర త్రిమూర్తులు, కాలింగ్ పేర్రాజు, ఓరుగంటి స్వామి మాజీపల్లి సతీష్ , కేలంగి శివాజీ కంద తాతీలు గాబు వెంకటరమణ కరణం వీరబాబు గాబు గంగాధర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

- టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్



**జగ్గంపేట , డిసెంబర్ 27, ( ప్రభాతవార్త ) :**

ఇటీవల హాస్పటల్స్ లో వైద్యం చేయించుకుని ఆర్థిక సహాయం కొరకు ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేసుకున్న 11 మందికి 8 లక్షల 99 వేల 529 రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు కావడంతో చెక్కులను శుక్రవారం జగ్గంపేటలో జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సంధర్భంగా వారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు,జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, జ్యోతుల నవీన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్వీఎస్ అప్పలరాజు,మారిశెట్టి భద్రం,కొత్త కొండబాబు, జీను మణి బాబు, గల్లా రామచంద్రరావు,నీలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ తెలుగు మహాసభలకు డాక్టర్ కొల్లూరికి ఆహ్వానం

**అమలాపురం, డిసెంబర్ 27, ( ప్రభాతవార్త ) :**

ప్రముఖ కవి,పరిశోధకుడు, తెలుగు విభాగాధిపతి డాక్టర్ ఎస్ ఆర్ ఎస్ కొల్లూరికి ప్రపంచ తెలుగు రచయితల మహాసభలలో పాల్గొనవలసిందిగా ఆహ్వానం అందింది.ప్రపంచ తెలుగు రచయితల సంఘం,కృష్ణాజిల్లా రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలో కేబీఎన్ కళాశాలలో డిసెంబర్ 28, 29 తేదీలలో జరుగుతున్న 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలలో పాల్గొనేందుకు ఆహ్వానం లభించింది. 28వతేదీ పద్మశ్రీ ఆశావాది ప్రకాశరావు సభా వేదికలో జరిగే మొదటి కవి సమ్మేళనంలో పాల్గొనవలసిందిగా గౌరవాధ్యక్షులు మండలి బుద్ధ ప్రసాద్,అధ్యక్ష కార్యదర్శులు గుత్తికొండ సుబ్బారావు,జివి పూర్ణచంద్ ల నుండి డాక్టర్ కొల్లూరి ఈ ఆహ్వానాన్ని అందుకున్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ మృతికి సంతాపం



**మామిడికుదురు , డిసెంబరు 27 ( ప్రభాతవార్త ) :**

పి.గన్నవరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాప సమావేశం ఏర్పాటు చేశారు. మాజీ శాసన సభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు ,నాయకులు మన్మోహన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ఉమ్మడి పంజాబ్లో జన్మించారని, పది సంవత్సరాల పాటు దేశ ప్రధానమంత్రిగా సేవాలందించారని,అస్సాం నుండి ఐదు పర్యాయాలు రాజ్యసభకు ఎన్నికయ్యారన్నారు. ఆయన ఆర్థిక శాస్త్రవేత్త ఆర్బీఐ గవర్నర్ గా,మాజీ ప్రధాని పీవీ నరసింహారావు క్యాబినెట్లో ఆర్థిక శాఖ మంత్రిగా చేసి పలు సంస్కరణలు తీసుకొచ్చినటువంటి వ్యక్తి అని కొనియాడారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకే కాక భారతదేశానికి తీరనిలోటన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఆరిఫ్, పిసిసి సభ్యులు మాచవరం శివన్నారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అప్పన శ్రీరామకృష్ణ, కొండేటి వెంకటేశ్వరరావు, బొంతు రాజేంద్రప్రసాద్,కూనపరెడ్డి కృష్ణ,చిట్టాల రామ జోగేశ్వరరావు, ఆర్య శ్రీను,గెడ్డం వెంకటేశ్వరరావు, బత్తుల సురేష్ బాబు, నుదురుమాటి వెంకటేశ్వరరావు, వానరాసి దొరబాబు, కొండేటి స్టాలిన్ బాబు, కీర్తి రైనా, సాకే రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

**సీతానగరం, డిసెంబర్ 27 ( ప్రభాతవార్త ) :**

మండలంలో మిర్తిపాడు గ్రామానికి చెందిన తనారి భాస్కర రావు (28) అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకుని మృతిచెందాడు. ఎస్సై డి రాం కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 1వ తేదీన ఇంటిలో ఫ్యాన్ కు ఉరి వేసుకోగా కుటుంబ సభ్యులు గమనించి అతనిని ఆసుపత్రికి తరలించగా చికత్స పొందుతూ ఈ రోజు మరణించాడని, అప్పులు ఎక్కువగా చేసిన సందర్భంలో వాటిని తీర్చలేక ఒత్తిడి కారణంగా ఆత్మహత్య చేసుకున్నాడని ఈ ఘటనపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. రఘుదేవపురం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచీ 550రూపాయలు స్వాధీనం చేసుకున్నామని రేపు కోర్టులో హాజరు పరుస్తామని అన్నారు.

# వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించాలి

## జిల్లా ఎడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ వేణుగోపాలరావు



**శంఖవరం , డిసెంబర్ 27 ( ప్రభాతవార్త ) :**

పదో తరగతి ఫలితాల్లో కస్తూర్బా విద్యాలయ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ జిల్లా ఎడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వేణుగోపాల్ రావు పేర్కొన్నారు మండల కేంద్రమైన శంఖవరంలో గల కేజీబీవీ విద్యాలయాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా సందర్శించడం జరిగినది. టెన్త్ మరియు ఇంటర్ తరగతి విద్యార్థులకు పంచతంత్ర యాక్షన్ ప్లాన్ ప్రకారం వీక్లీ మరియు గ్రాండ్ టెస్ట్ మార్కులను పరిశీలించి పబ్లిక్ పరీక్షల నిమిత్తం తగిన సూచనలు సలహాలు ఇస్తూ 100% ఉత్తీర్ణత సాధించాలని స్లో లెర్నర్స్ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మన కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాలలో అన్ని విధాల మంచి సౌకర్యాలు అందిస్తున్నారని, వీటిని సద్వినియోగం చేసుకొని 100% ఉత్తీర్ణత తీసుకురావాలని విద్యార్థులకు తెలియజేసినారు. తదుపరి పాఠశాలలో జరుగుతున్న రిపేర్ మరియు సివిల్ వర్క్ లను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచినారు. విద్యార్థులు ఉత్తమ లక్ష్యాలు ఏర్పరచుకొని వాటి సాధనకై నిరంతరం శ్రమించాలన్నారు విద్యార్థికి పదో తరగతి మార్కులు మైలు రాయి అని పేర్కొన్నారు ఆయన వెంట కేజీబీవీ విద్యాలయం ప్రత్యేక అధికారి బాలమణి సిబ్బంది పాల్గొన్నారు

# 21 పథకాలతో ఆదిత్య పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

**గండేపల్లి , డిసెంబర్ 27 ( ప్రభాతవార్త ) :**

కాకినాడ,బొమ్మూరు పాలిటెక్నిక్ కళాశాలల్లో నిర్వహించిన ఇంటర్ పాలిటెక్నిక్ కళాశాల క్రీడా పోటీలలో ఆదిత్య పాలిటెక్నిక్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి 21 పథకాలు సాధించినట్లు ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్ సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన కె సాంబశివరావు డిస్కస్ త్రో షాట్ ఫుట్ విభాగంలో గోల్డ్ మెడల్, పి శ్రీగుప్తా 100 మీ విభాగం లో గోల్డ్, 200 మీ పరుగు పందెం విభాగం లో సిల్వర్, ఏ శివ శంకర్ 1500 మీ విభాగం లో సిల్వర్, 800 మీ విభాగం లో బ్రాంజ్, జి అవినాష్ కుమార్ 200 మీ, 400 మీ పరుగు పందెం విభాగం లో గోల్డ్, కె వెంకట్ తేజ ట్రిపుల్ జంప్ విభాగంలో సిల్వర్ ఎస్ సతిహా చదరంగంలో గోల్డ్, వి సాయి కృష్ణ తులసి షాట్ ఫుట్, డిస్కస్ త్రో లో గోల్డ్, ఎల్ సాయి సత్య జ్యోతి షాట్ ఫుట్ లో సిల్వర్ మెడల్ సాధించారని తెలిపారు. దీనితో పాటుగా జి అవినాష్ కు ఇండివిద్యుల్ ఛాంపియన్ షిప్, ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాలకు ఓవరాల్ స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ లభించిందన్నారు. ఫిజికల్ డైరెక్టర్ మురళి మోహన్, కె శేఖర్ రెడ్డి లను అయన అభినందించారు. ఈ సమావేశంలో ఆదిత్య కళాశాలల ప్రిన్సిపాల్ ఎస్ టి వి ఎస్ కుమార్, డీన్ ఎ వి మాధవరావు, అసోసియేట్ డీన్ పి శ్రీనివాస్, విభాగాధిపతులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ కవర్లు వాడొద్దు..పురపాలక అధికారులు తనిఖీలు



**కోనసీమ బ్యూరో ( మండపేట ), డిసెంబర్ 27 ( ప్రభాతవార్త ) :**

మండపేట పురపాలక సంఘ పరిధిలో గల ఏడిద రోడ్డు, కె.పి. రోడ్డు, మెయిన్ రోడ్డు లో వివిధ షాప్‌లను శానిటరీ ఇన్స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు తనిఖీలు నిర్వహించారు . శానిటేషన్ కార్యదర్శులు, సిబ్బంది తో కలిసి ప్లాస్టిక్ నిర్మూలనలో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్లాస్టిక్ కవర్ల పై దాడులు నిర్వహించారు. ఏడిద , ఆలమూరు రోడ్డులో గల బడ్డీ దుకాణాల ముందు ప్లాస్టిక్ గ్లాసులు, అనేక చెత్త చెదరాలను గుట్టలుగా పారబోసి అపరిశుభ్రత గా ఉన్న దుకాణాల పరిశీలించి ఆయా దుకాణాల యాజమాలను హెచ్చరించారు. ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ గ్లాసులను స్వాధీనం చేసుకున్నారు. ఆయా షాప్ ల యజమానులకు జరిమానాలు విధించారు. కమీషనర్ టి.వి. రంగారావు మాట్లాడుతూ పట్టణ పరిధిలో గల అన్ని వ్యాపార దుకాణదారులు తమ దుకాణాల వద్ద చెత్త చెదరాలను పారవేయకుండా పరిశుభ్రతను పాటించాలని కోరారు. తద్వారా షాప్ వద్ద పరిశు భ్రతగా ఉండడమే కాకుండా పట్టణం పరిశుభ్రం గా ఉంటుందని పేర్కొన్నారు. పరిశుభ్రత పాటించని వ్యాపార దుకాణాలకు వ్యాపార లైసన్స్ లను రద్దు చేస్తామని హెచ్చరించారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్లాస్టిక్ నిర్మూలనలో భాగంగా పట్టణ ప్రజులందరూ ప్లాస్టిక్ గ్లాసులు, ప్లాస్టిక్ బ్యాగులను వినియోగించరాదని పేర్కొన్నారు. మార్కెట్ నుండి కూరగాయలు నిత్యావసర వస్తువులు తెచ్చుకోవడానికి క్లాత్ బ్యాగులను మాత్రమే వాడాలని కోరారు.

# పీఎం కిసాన్ అర్హత పొందేందుకు రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి : ఎమ్మెల్యే బండారు వెల్లడి

**కోనసీమ బ్యూరో ( కొత్తపేట), డిసెంబర్ 27 ( ప్రభాతవార్త ) :**

భూమి ఉన్న రైతులు పీఎం కిసాన్ అర్హత పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ లో చేయించుకో వాలని కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వెల్లడి చేశారు. త్వరలో నమోదు కార్యక్రమం మొదలవుతుందని భూమి ఉన్న రైతులు తప్పనిసరిగా నమోదు చేయించు కోవాల్సి ఒదిగా కోరారు. రిజిస్ట్రే చేయించుకున్న వారికి రైతుకు ఒక యూనిక్ ఐడి అనేది క్రియేట్ చేయబ డుతుందని ఈ నెంబర్ ద్వారానే పీఎం కిసాన్ రైతు పథకానికి అర్హత పొందు తారని సత్యానం దరావు తెలియజేశారు .అగ్రికల్చరల్ ఏ.డి.ఈ యమ్.వెంకట రామారావు వాడపాలెం సత్యానం దరావు స్వగ్రహానికి విచ్చేసి పై విషయాల ను ఎమ్మెల్యేకు తెలియజేశారు. ప్రతినెల రైతులకు సంబంధించిన విషయాలను పొందుపరుస్తూ



ముద్రించిన పాడి పంటలు పుస్తకాన్ని ఎమ్మెల్యే సత్యానందరావు కి అగ్రికల్చర్ ఏడిఏ అందించారు. రైతులకు సంబంధించిన అనేక విషయాలను సత్యానందరావు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతు భరోసా పేరును అన్నదాత సుఖీభవ గా పేరు మార్చిన సంగతే అందరికీ విధితమే..ఈ పథకం పొందాలన్నా కూడా ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా కలిగి ఉండాలని అగ్రికల్చర్ కొత్తపేట ఏడిఈ యమ్.వెంకట రామా రావు తెలియజేశారు.ప్రతి గ్రామంలో రైతు సేవా కేంద్రాల వద్ద ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం జరుగును. భారత ప్రభుత్వం చేపడుతున్న ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం అగ్రికల్చర్ అసిస్టెంట్ లేదా హార్టికల్చర్ అసిస్టెంట్ అధికారి నమోదు చేయదురు.

భూమి గల రైతులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ ఫార్మర్ రిజిస్ట్రీకు కావలిసిన పత్రాలు ఆధార్ కార్డు నకలు,పట్టాదారు పాస్ బుక్ లేదా 1బి అడంగల్ నకలు. మొబైల్ నెంబర్ కి వచ్చే ఓటిపి నెంబర్ ద్వారా రిజిస్ట్రేషన్ నమోదు అవు తుంది .రైతు తప్పనిసరిగా మొబైల్ ఫోన్ తీసుకుని వెళ్లాలి. జనవరి నెలలో రైతులకు అందించే పీఎం కిసాన్ డబ్బులు జమ కావాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా చేయించుకో వలసినదిగా అగ్రికల్చ రల్ ఏడిఏ కోరారు.

# మన్మోహన్ కు భారతరత్న ఇవ్వాలి

**కోనసీమ బ్యూరో ( మండపేట ), డిసెంబర్ 27 ( ప్రభాతవార్త ) :**

మన్మోహన్ కు భారత రత్న ఇవ్వాలని ఏఐసీసీ సభ్యులు కామన ప్రభాకరరావు డిమాండ్ చేశారు. భారత మాజీ ప్రధాని, ఆర్థిక సంస్కరణల పితామహులు డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. మండపేట నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ సభ్యులు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కామన ప్రభాకరరావు నేతృత్వం లో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కామన డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కామన మాట్లాడుతూ డాక్టర్ మన్మో హన్ సింగ్ అధ్యాపక వృత్తి నుండి దేశప్రధాని



గా ఎదిగిన గొప్ప మేధావి అని కొనియాడారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ కు భారత రత్న అవార్డు ను ఇచ్చి గౌరవించవలసినది గా కామన కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాడిశెట్టి సత్యనారాయణ, ముగ్గుల శ్రీను, పిల్లి అప్పన్న, కొండ దుర్గారావు, కేవీ రెడ్డి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు. తొలుత డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి రెండు నిముషం లు మౌనం పాటించారు.

# చింతలూరులో సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు



**అమలాపురం , డిసెంబర్ 27 ( ప్రభాతవార్త ) :**

చింతలూరు గ్రామంలో బీసీ ఏరియా లో రూ.8 లక్షలు మరియు రూ. 12 లక్షల రూపాయల నిధులతో నూత నంగా నిర్మించిన రెండు సిసి రోడ్లను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్దాపురం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

### - 2025-26 ఆర్థిక సంవత్సరానికి మిగులు బడ్జెట్ ఆమోదం

**పెద్దాపురం , డిసెంబర్ 27 ( ప్రభాతవార్త ) :**

పెద్దాపురం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల,వివిధ హెూదాల లో ఆయన చేసిన సేవలను ఎం.పి.పి పెంకే సత్యవతి ఎంపిడిఒ డి.శ్రీలలిత, ఎం.ఇ.ఒ,ఇ. ప్రభాకర్ శర్మ లు కొనియాదారు. ఏ చిత్రప టానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. పెద్దాపురం మండల సాధారణ బడ్జెట్ 2025-26 మొత్తం ఆదాయం రూ.



83.0575 కోట్లు కాగా,మొత్తం వ్యయం రూ.83.0513 కోట్లుగా నిర్ణయించారు. మిగులు బడ్జెట్ రూ.62,300 పాలక వర్గం బడ్జెట్ ను ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశములో ఏ ఓ మూర్తి, ఈవోపీఆర్డి రమణ మండల సిబ్బంది, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ దాడుల్లో వ్యక్తి అరెస్టు, పది లీటర్ల సారా స్వాధీనం



**పెద్దాపురం , డిసెంబర్ 27 ( ప్రభాతవార్త ) :**

పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో శుక్రవారం నిర్వహించిన దాడుల్లో పెద్దాపురం లో ఒక ద్వి చక్ర వాహనం ,10 లీటర్ల సారాయి స్వాధీనం చేసుకున్నట్టు ఎక్సైజ్ అర్జున్ రావు తెలిపారు. ముద్దయిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించమన్నారు. జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామం లో అక్రమ మద్యం సీసాలు అమ్ముతున్న ఒక వ్యక్తి వద్ద నుంచి 06 డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటిల్స్ స్వాధీన పరచుకుని అతని పై కేసు నమోదు చేసినట్టు తెలిపారు, ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన సూర్య రమేష్

**సీతానగరం, డిసెంబర్ 27 ( ప్రభాతవార్త ) :**

మండల వ్యవసాయ శాఖ అధికారిగా సూర్య రమేష్ బాధ్యతలు చేపట్టారు. వివిధ కారణాల వల్ల గత కొన్ని రోజులుగా విధులకు దూరంగా ఉన్న వ్యవసాయ శాఖ అధికారి తిరిగి బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా సోషల్ మీడియాలో కొన్ని ప్రకటనలు వచ్చాయన్న ఆరోపణల కారణంగా విధులకు దూరంగా ఉన్నారు. విచారణ అనంతరం తిరిగి విధుల్లో చేరాలంటూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. విధులకు దూరంగా ఉన్న కాలాన్ని కూడా పరిగణన లోకి తీసుకుంటామని అన్నారు



# శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి వారికి లక్ష తులసి అర్చన



**కోనసీమ బ్యూరో (ఆలమూరు) , డిసెంబరు 27 ( ప్రభాతవార్త ) :**

ధనుర్మాసం సందర్భంగా నవ జనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి వారికి శుక్రవారం లక్ష తులసీ అర్చన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు అంగర రంగా చార్యులు, అంగర భగవాన్ ల ఆధ్వర్యంలో స్వామి వారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, హెూమాలు అనంతరం లక్ష తులసి అర్చన కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. నవ జనార్ధన ఆలయాల్లో నాల్గవ ఆలయమైన ఆలమూరు శ్రీ జనార్ధన స్వామి వారు అభయ ముద్రతో భక్తులను అనుగ్రహిస్తూ ఉంటారు. నారద మహర్షి ప్రతిష్టితమైన ఈ క్షేత్రంలో స్వామివారిని దర్శించుకోవడానికి ధనుర్మాసంలో ఎక్కడెక్కడ నుంచో భక్తులు తరలి రావడం ఆనవాయితీ.



# మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి 6 నెలల 15 రోజులు జైలు శిక్ష

### ఆలమూరులో జడ్జి ప్రవీణ్ సంచలన తీర్పు

**కోనసీమ బ్యూరో (ఆలమూరు) , డిసెంబరు 27 ( ప్రభాతవార్త ) :**

తాగి వాహనాలు నడిపే వారికి ఆలమూరు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి ప్రవీణ్ కుమార్ గట్టి షాక్ ఇచ్చారు. తాగి వాహనం నడిపిన ఓ వ్యక్తికి 6 నెలల 15 రోజులు జైలు శిక్ష విధించి అందరినీ ఔరా అనిపించారు. వివరాల్లోకి వెళితే ఇటీవల సాధారణ తనిఖీల్లో భాగంగా ఆలమూరు ఎస్ఐ ఎం అశోక్ వాహనాల తనిఖీ చేపట్టారు. చెముడులంక గ్రామానికి చెందిన కర్రి దేవి వర ప్రసాద్ తాగి వాహనం నడుపుతూ ఆయనకు పట్టుబడ్డారు. దీంతో శుక్రవారం ఆయన్ను ఎస్ఐ అశోక్ అరెస్టు చేసి కోర్టుకు తరలించగా 6 నెలల 15 రోజులు జైలు శిక్ష విధిస్తూ జడ్జి ప్రవీణ్ కుమార్ తీర్పునిచ్చారు. సాధారణంగా ఇలాంటి కేసుల్లో సుమారుగా 11 వేలు జరిమానా విధించడం, లేదా జరిమానా తో పాటు రెండు, మూడు రోజులు, ఒక్కోసారి వారం రోజులు జైలు శిక్ష విధిస్తుంటారు. ఒక్కోసారి అవసరాన్ని బట్టి నెల రోజులు వరకు జైలు శిక్ష విధించిన సందర్భాలు చూస్తుంటాం. అయితే ఈ కేసులో ఆరు నెలలకు పైబడి శిక్ష విధించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తాగి వాహనం నడిపిన వ్యక్తులు తమ ప్రాణాలు తీసుకోవడమో లేక ఎదుటి వారి ప్రాణాలు హరించడమో చేస్తుంటారు. అయితే ఇలాంటి తీర్పులు వెలువడితే మాత్రం గణనీయంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు తగ్గుముఖం పడతాయని, జడ్జి ప్రవీణ్ మంచి తీర్పును ఇచ్చారని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రాజానగరం నియోజకవర్గంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయం : ఎమ్మెల్యే బత్తుల

**రాజమహేంద్రవరం రూరల్ , డిసెంబర్ 27 ( ప్రభాతవార్త ) :**

క్రిస్మస్ వేడుకలను రాజానగరం మండలం కోటికేశవరం గ్రామంలో బుధ వారం ఘనంగా నిర్వహించారు.. ఈ వేడుకకు ముఖ్య అతిధులుగా లిరాజా నగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ జనసేన పార్టీ యువ నాయకులు తోట పవన్ కుమార్ హాజరై ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీస్తు చూపిన ప్రేమ అనురాగాలు ప్రజల మునుగడ జీవన విధానాన్ని మార్చే శాయని..క్రీస్తు మార్గం అనుసరనీయమని అన్నారు. ప్రజల కొరకు ఆయన ప్రాణ త్యాగం చేశారని జీసస్ ని స్పూర్తిగా తీసు కొని మానవుల అభివృద్ధికి ప్రతి ఒక్క రూ



తమవంతుగా తోడ్పాటును అందిం చాలన్నారు. ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహి స్తుం దన్నారు.. ఏసుక్రీస్తు కృపతో క్రిస్మస్ పండుగ నుండి 2025 లో రాజానగరం నియోజకవర్గంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవిం చాలని ప్రార్థించారు..ఈ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమ ణులు అందరి కీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సంఘస్తులు, దైవజనులు ఫాదర్ లతో కలిసి క్రిస్మస్ కేకును కట్ చేశారు.చిన్నారులు క్రైస్తవ గీతాలను పాడి ఆలపించారు.అనంతరం ఎమ్మెల్యే బత్తుల బలరా మకృష్ణ ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల కాంగ్రెస్ నేత రౌతు సంతాపం

**రావులపాలెం , డిసెంబర్ 27 ( ప్రభాతవార్త ) :**

మన్మోహన్ సింగ్ మృతి ఈ దేశానికి తీరని లోటు అని కొత్తపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రౌతు ఈశ్వరరావు అన్నారు, ఆయన క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ అభివృద్ధిలో మన్మోహన్ సింగ్ పాత్ర మరువలేనిది అన్నారు, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటం వద్ద పలువురు విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు నివాళులర్పించారు.

# చిత్రపటాలు గీసి మన్మోహన్ సింగ్ కు నివాళులు



**మామిడికుదురు , డిసెంబరు 27 ( ప్రభాతవార్త ) :**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ స్వర్గస్తులు అయిన సందర్భంగా విద్యార్థులు ఆయన చిత్ర పటాలను గీసి నివాళు లర్పించారు.

మామిడికుదురు మండలం లోని ఈదరాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ.తరగతి చదువుతున్న డి.అలేఖ్య స్ఫూర్తి, యెరుబండి గౌరీ నాగమణి కార్తిని లు మన్మోహన్ సింగ్ చిత్ర పటాలు గీసి శుక్రవారం నివాళులు అర్పించారు.

# నూకాంబికా ఆలయ అభివృద్ధికి చర్యలు

### అమ్మవారి బహూకరించిన వెండి ఆభరణాలను తిలకిస్తున్న ఎంఎల్ఏ బండారు

**ఆలమూరు , డిసెంబర్ 27 ( ప్రభాతవార్త ) :**

నూకాంబికా అమ్మవారి ఆలయాన్ని మరింత అభివద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. ఆలయ అభివద్ధిలో భాగంగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసి శిలాఫలకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎకు ఆలయ ఇఒ వీర్రాజు చౌదరి, గ్రామ పెద్దలు ఘన స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న ఎంఎల్ఎ బండారు సిజిఎఫ్, మ్యాచింగ్ గ్రాంట్ కలిపి రూన.కోటి అరవై లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన ప్రాకార మండపం, ముఖ మండపాల ను ఆయన గురువారం ప్రారం భించారు. అలాగే దాతల సహకారంతో నిర్మించనున్న రూ. 64 లక్షలతో



ఆలయ తూర్పు, పడమర రాజగోపురాలకు, పోతురాజు ఆలయానికి, రేకు షెడ్డులకు ఎంఎల్ఎ శంకుస్థాపనలు చేశారు. అలాగే అమ్మవారికి వెండి ఆభరణాలను బహూకరించిన పలువురు దాతలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మార్గాని కరుణ ఏసు, నీటి సంఘం అధ్యక్షులు వైట్ల గంగరాజు, గారపాటి శ్రీనివాస్, ఆలయ మాజీ ఛైర్మన్లు వైట్ల శేషబాబు దొమ్మేటి రామకృష్ణ, మండల నాయకులు ఈదల సత్తిబాబు సలాది నాగేశ్వరరావు, రామానుజుల శేషగిరిరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

## 2024 మేటి మహిళలు

# రక్షణ రంగంలో ధీరలు

దేశరక్షణలో మేమూ భాగస్వాములం అవుతామంటూ పోరాడారు మహిళలు. ఆ సమానత్వం దిశగా అడుగులు మొదలయ్యాయి. త్రివిధ దళాల్లో మహిళా ప్రాతినిధ్యం పెరుగుతుండటమే అందుకు ఉదాహరణ. ఈ ఏడాది ఎంతోమంది మహిళలు కీలక పదవులను అధిరోహించారు. సవాళ్లకు ఎదురెళ్లారు. నాయకురాళ్లై నడిపిస్తున్నారు. అలాంటివారిలో కొందరిని కలుసుకోండి.

### 'తొలి' గుర్తింపులెన్నో! ...



ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ సర్వీసెస్ కి డైరెక్టర్ జనరల్ (డీజీఏఎఫ్ ఎంఎస్)గా ఎంపికయ్యారు. ఆరతీ సరీన్. ఆ హోదాను అందుకున్న తొలి మహిళా ఆఫీసర్ ఆవిడ. 45మంది మగవాళ్ల తరవాత ఆమె ఈ ప్రయోజనాలను అధిరోహించారు. డీజీగా త్రివిధ మెడికల్ మెడికల్ సర్వీసెస్‌కి నాయకత్వం వహిస్తున్నారు. మంత్రి రక్షణ శాఖ పరిధిలో సాయుధ పరిశ్రమకు సంబంధిం చిన మెడికల్ పాలసీలను పర్యవేక్షిస్తారీమె. భారత సాయుధ పోరాట చరిత్రలోనే అత్యున్నత స్థాయి మహిళా అధికారిణి ఆరతి, క్యాన్సర్ స్పెషలిస్ట్, 38ఏళ్ల కెరియర్లో త్రివిధ దళాల్లో పనిచేసిన ఘనత ఆమెది. ఆర్మీలో లెఫ్టినెంట్ నుంచి కెప్టెన్ స్థాయికి ఎదిగారు. నేవీలో సర్జన్ వైస్ అడ్మిరల్గా... ఎయిర్‌పోర్స్‌లో ఎయిర్ మార్షల్గా పనిచేశారు. తన పనితీరుతో ఎన్నో పురస్కారాలను అందు కున్న ఆరతి ఈ ఏడాది రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అతి విశిష్ట సేవా మెడల్ని అందుకున్నారు.



**లెఫ్టినెంట్ అనామిక బి రాజీవ్...** ఐఎన్ఎస్ రాజాలిలో శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ నేవీ ఆఫీసర్ పాసింగ్ అవుట్ పెరేడ్‌లో 'గోల్డెన్ వింగ్స్'ని దక్కించుకున్నారు. అంతేకాదు... భారత నౌకాదళంలో తొలి హెలికాప్టర్ పైలట్గానూ చరిత్ర సృష్టించారు. సీకింగ్‌లు, ఏఎల్‌హెచ్ ధ్రువ్స్, చేతక్స్ వంటి ఆంటీన్ పైరసీ, సెర్చ్ అండ్ రెస్క్యూ, నిఘాకోసం వాడే హెలికాప్టర్లు నడపడానికి అర్హత పొందారు.



నాన్న ఎయిర్ కమాండర్. కుటుంబంలో ఇంకా చాలామంది ఆర్మీకి చెందినవారే. వారి స్ఫూర్తితో సైన్యంలోకి రావాలనుకున్నారు లెఫ్టినెంట్ జనరల్ సాధన సక్సేనా. అయితే ఆమె లక్ష్యం మిలిటరీ డాక్టర్ ఇందుకూ నాన్నే కారణమంటారామె. ఆయనకు వైద్యం తెలుసు. ఆమెకు మూడేళ్లప్పుడు చావు అంచుల వరకూ వెళ్లొచ్చారు. అప్పుడు మిలిటరీ ఆసుపత్రిలో చికిత్స పొందిన ఆమె అక్కడి వైద్యుల సైనికులకు సేవచేయాలని కలలు కన్నారు. మిలిటరీ డాక్టర్గా మెడికల్ వార్ ప్లాన్స్, రెస్క్యూ మిషన్స్ వంటి ఎన్నో వాటిలో భాగస్వాములయ్యారు. హోదాలు అందుకున్న సాధన ఈ ఏడాది ఆర్మీకి డైరెక్టర్ జనరల్ మెడికల్ సర్వీసెస్‌గా ఎంపికయ్యారు. ఆ హోదాను అందుకున్న తొలి మహిళ ఆవిడ. 14 లక్షలమంది సైనికుల ఆరోగ్య సంరక్షణ... ఆమె బాధ్యత.



లెఫ్టినెంట్ అనామిక బి రాజీవ్... ఐఎన్ఎస్ రాజాలిలో శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ నేవీ ఆఫీసర్ పాసింగ్ అవుట్ పెరేడ్‌లో ఖిగోల్డెన్ వింగ్స్ఖిని దక్కించుకున్నారు. అంతేకాదు... భారత నౌకాదళంలో తొలి హెలికాప్టర్ పైలట్గానూ చరిత్ర సృష్టించారు. సీకింగ్‌లు, ఏఎల్‌హెచ్ ధ్రువ్‌లు, చేతక్స్ వంటి ఆంటీన్ పైరసీ, సెర్చ్ అండ్ రెస్క్యూ, నిఘాకోసం వాడే హెలి కాప్టర్లు నడపడానికి అర్హత పొందారు.

**సాహస నారులు .....** మిలిటరీలో చేరాలనుకోవడమే సాహసమంటే. ప్రపంచంలోనే అతి ఎత్తైన యుద్ధక్షేత్రం సియాచి విధులు నిర్వర్తించాలనుకోవడం ప్రాణాలను పణంగా పెట్టడమే. శత్రువుల నుంచే కాదు...



మంచి నిండిన కొండలు, విరిగిపడే కొండచరియలతోనూ ప్రమాదమే. అలాంటిచోట విధులు నిర్వర్తిస్తు కెప్టెన్ సుప్రీత సీటీ. ఖిఆర్మీ ఎయిర్ డిఫెన్స్ కార్ప్స్‌ఖి నుంచి సియాచిన్ గ్లేసియర్లో విధులు నిర్వర్తించే అవకాశం దక్కించుకున్న తొలి మహిళా ఆఫీసర్ ఈమె. దేశభక్తితో ఎన్సీసీలో చేరారు. క్యాడెట్గా ఢిల్లీ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బృందానికి నాయకత్వం వహించారు. ఆపై ఆర్మీలో చేరారు. ముందునుంచీ సియాచిన్ లో విధులు నిర్వహించాలి అనుకునేవారట. తగ్గట్టుగా తీసుకు శిక్షణలో ప్రతిభ కనబరిచి అక్కడే పోస్టింగ్ పొందారీమె.

**వేల వెళ్ళు** కొన్ని నెలలపాటు సముద్రంపై ప్రయాణం అంత తేలికేమీ కాదు. కానీ సాహసాన్ని చేస్తున్నారు. భారత నౌకాదళానికి చెందిన ఇద్దరు అధికారి లెఫ్టినెంట్ కమాండర్లు ఏ రూప కె. విక్కీ ఈ సాహసానికి పూనుకు న్నారు. సాగర్ పరిక్రమ2ఖి పేరుతో ప్రపంచయాత్రకు బయల్దేరారు. సముద్రంలో సలో చిక్కుకున్న వారికి సాయం చేయడు అక్రమ రవాణా, పొరబాట్లను అడ్డుకోవ డం వంటివన్నీ నేవీ బాధ్యతలు అలాంటప్పుడు నేవిగేషన్, సమాచారం ఇవ్వడు. బిపికల్ ఎలిమెంట్స్, ప్లారగ్లపై



అవగాహనతో పాటు నిర్భయంగా రస్ట్ తీసుకోవడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉండేవారి అవసరమే ఎక్కువ అలవాటు చేయడానికి మన నేవీ 'ఓషన్' సెయిలింగ్ ఎక్స్ పెడిషన్స్ నిర్వహిస్తోంది. అందులో భాగమే ఈ సాహసం కూడా. ప్రపంచ దేశాలకు మన దాకా దళం గొప్పతను. ముఖ్యంగా మన మహిళల సత్తా తెలిపేలా చేయడు దీని ఉద్దేశం ఎనిమిది నెలలపాటు సాగే ఈ ప్రయాణంలో వీళ్ల 21600 నాటికల్ మైళ్ల ప్రయాణించ నున్నారు. దీనికోసం వీరిద్దరూ మూడేళ్ల కఠిన శిక్షణ తీసుకున్నారు. గోవాలో మొదలైన ఈ యాత్ర 2025 మేలో ముగుస్తుంది. □

# తిరుప్పావై

### 13వ పాశురము



పుళ్ళిన్ వాయ్ కీణ్డానై
పొల్లావరక్కనై
క్కిళ్ళిక్క ళైన్దానై క్కీర్తిమై
పాడిప్పోయ్
పిళ్ళై కళెల్లారుమ్ పావైక్కళమ్
పుక్కార్,
వెళ్ళియెళున్దు వియాళ
ముఱంగిత్తు
పుళ్ళుమ్ శిలుమ్బినకాణ్
పోదరిక్కణ్ణినాయ్
కుళ్ళక్కుళిర క్కుడైన్దు నీరాడాదే,
పళ్ళిక్కిడత్తియో పావాయ్
నీనన్నాళాల్
కళ్ళమ్ తవిర్న్దు కలన్దేలో
రెమ్బావాయ్

"లోన తుమ్మెదలుగల తామరపూలను పోలిన కనులదానా, లేడివంటి చూపులు కలదానా, శుక్రుడు ఉదయిస్తున్నాడు. గురుడు అస్తమిస్తున్నాడు. పక్షులు కూయు చున్నవి."బకాసురుని నోరును చీల్చిన కృష్ణుణ్ణి, రావణాసురుని పదితలలు నరికిన రాముడిని పూజిస్తూ గోపికలు వ్రతక్షేత్రమునకు చేరినారు. ఓ సుకుమారి, ఇంకా స్నానము చేయుకొనియుంటివేమి? ఇది మంచిరోజు. కపటము వీడుము. మాతో కలిసి ఆనందము అనుభవము." అనుచు వెలుపలి గోపికలు మరొక గోపికను ఈ రోజు లేపుతున్నారు.

ఫలం : "అజ్ఞానం తొలగుతుంది"

# జింక్ లోపం ఉంటే ..



జింక్ అనేది ఒక ట్రేస్ ఎలిమెంట్. ఇది చాలా ముఖ్యమైంది. థైరాయిడ్ గ్రంథి పనితీరులో క్రోమియం, జింక్, సెలీనియం వంటి మినరల్స్ ప్రధాన పాత్ర పోషిస్తుంటాయి. సాధారణంగా జింక్ స్థాయి 70 ఎంసిం/డిఎల్ నుంచి ఎంసిం/డిఎల్ వరకు ఉండాలి. జింక్ స్థాయి తక్కువగా ఉన్నప్పుడు జుట్టు రాలిపోవడం, చర్మం పొడిబారడం, తొందరగా అలసి పోవడం, నిద్ర ఎక్కువగా రావడం, బద్ధకం, చిరాకు వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. థైరాయిడ్ లక్షణాలు కూడా దాదాపు ఇదేవిధంగా ఉంటాయి. జింక్ లోపం ఉన్నవారు దానిని భర్తీ చేసుకోవడానికి జింక్ ఉన్న మల్టీ విటమిన్ మాత్రలు తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే ఇతర విటమిన్ల లోపం ఏదైనా ఉందా. అనేది కూడా చెక్ చేసుకోవడం మంచిది. ముఖ్యంగా క్రోమియం, సెలీనియం, బి 12, బి 1, విటమిన్ సి, విటమిన్ డి-3 కూడా చెక్‌చేయించుకోవాలి. ఒక్కో విటమిన్ లోపం ఉన్నప్పుడు ఒక్కో సమస్య ఉంటుంది. ఉదాహరణకు బి 12 తక్కువైతే తిమ్మిర్లు, బి 1 లోపిస్తే మతిమరుపు వంటి సమస్యలు వస్తుంటాయి. కాబట్టి, మీకు ఏయే విటమిన్ల లోపం ఎక్కువగా ఉందో వాటిని భర్తీ చేసే మల్టీవిటమిన్ మాత్రలను వైద్యుని సలహాతో ప్రతి రోజూ వేసుకుంటే సమస్య నుంచి బయటపడచ్చు. అలాగే ఆయా పోషకాలు అధికంగా లభించే పదార్థాలను కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. □

# నయాట్రెండ్ క్రాప్ టాప్

ఫ్యాషన్ ఫ్యాషన్



ఓ నయా ట్రెండ్‌నీ తెచ్చేసింది. అదే క్రాప్‌టాప్-పలాజో జోడీ! ఆధునికంగా కనిపించాలనుకునే అమ్మాయిలే కాదు. పెళ్లిళ్ల వంటి వేడుకల్లో సంప్రదాయంగా సందడి చేయాలనుకునే వారందరికీ ఇది భలేగా నప్పేస్తుంది. ఇటు సౌకర్యంగానూ, అటు స్టైలిష్‌గానూ ఉండటం వల్ల అమ్మాయిలు మనసు పడుతున్నారు. వీటిల్లో లేత రంగులూ, కాంట్రాస్ట్ డిజైన్లూ, ఆడంబరంగా ఆకట్టుకునే ఎంబ్రాయిడరీ సొగసులు.. ఇలా ఒకటేమిటి మీకు నచ్చినట్లుగా వచ్చి మిమ్మల్ని మెప్పించడానికి సిద్ధమైపోయాయి. మరింకెందుకాలస్యం మీరూ ఒకటి ప్రయత్నించి చూడండి. వారెవ్వా అనకుండా ఉండలేరు మరి. □










## ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో రుమాటిక్ ఫీవర్



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

ఇది దేహ రక్షణ వ్యవస్థకు సంక్రమించే అనారోగ్యా లలో అతి ముఖ్యమైనదీ. దీన్నే కీళ్లవాత జ్వరం, ఆటోఇమ్యూన్‌డిసీజ్ అని అంటారు. ఇది శరీరంలో కనెక్టివ్ కణజాలం వున్న కీళ్ళు, చర్మం, గుండె, రక్తనాళాలు, నర్వస్ సిస్టమ్, మరియు మెదడును ఎఫెక్ట్ చేసే కాంప్లెక్స్ డిసీజ్. దీన్ని 5వ శతాబ్దంలో హిపోక్రాటిస్ గుర్తించడమైనది. ఇది 5-15 సంవత్సరాల పిల్లల్లో కన్పించే కీళ్ళవాత జ్వరం. ప్రతి సంవత్సరం 325,000 మంది పిల్లల్లో సంభవిస్తుంది. ప్రస్తుతం 33.4 మిలియన్ మందికి రుమాటిక్ గుండె జబ్బులున్నాయి. స్ట్రెప్టోకాకస్ గ్రూప్‌కి చెందిన బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ (జిఎఎస్) వల్ల పిల్లల్లో స్ట్రెప్ త్రోట్ (గొంతు నొప్పి), స్కార్లెట్ ఫీవర్, ఇంపైటెగో, సెల్యులైటిస్ వంటి చర్మవ్యాధులు వస్తాయి. దీన్నే స్ట్రెప్ బాక్టీరియా అంటారు. గొంతులో చర్మంలో వచ్చే స్ట్రెప్టోకాకస్ బాక్టీరియా ఇన్ఫెక్షన్‌కు సరిగా చికిత్స చేయకపోవడం వల్ల, అసలు చికిత్స చేయించుకోక పోవడం వల్ల పిల్లలకి దాపురించే ఉపనరదవ వ్యాధే రుమాటిక్ ఫీవర్. ఇది 1% బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ వల్ల వచ్చే కాంప్లికేషన్. ఇది స్ట్రెప్ బాక్టీరియా ఆటో ఇమ్యూన్ రియాక్షన్ ఇది ఒక వ్యక్తి యొక్క రోగ నిరోధక ప్రతి స్పందన కారణంగా ఉంటుంది. ఇది పెద్దవారిలోరాదు. ఇది అంటూవ్యాధి కాదు.కాని స్కార్లెట్ ఫీవర్ గొంతునొప్పి అంటు వ్యాధులు ఇవి దగ్గడం, తుమ్మడం వల్ల, శ్వాస ద్వారా, రోగికి సన్నిహితంగా ఉన్నప్పుడు వస్తుంది.



**వ్యాధి లక్షణాలు :** ఇన్ఫెక్షన్ సోకిన 1-5 వారాల తర్వాత వ్యాధిలక్షణాలు కన్పిస్తాయి. 100-163 ఎఫ్ వరకు ఉన్నట్టుండి జ్వరం వస్తుంది. మోకాళ్ళు, మడమలు, మోచేయి, మణికట్టు వంటి పెద్ద కీళ్ళు ఎర్రగా వాచి, ముట్టుకున్న నొప్పిగా, వెచ్చగా ఉంటాయి. ఏ పాటి తాకిడి కూడా భరించలేరు. ఒక కీలు వాచి, దాని వాపు తగ్గిపోయి రెండవ కీలులో బాధ మొదలవుతుంది. దీన్నే ఫ్లిట్టింగ్ ఆర్థ్రయిటిస్ అంటారు. దద్దుర్లు, నిస్సత్తువ, అలసట, ముక్కు నుండి రక్తం కావడం, మోకాలు, మోచేతులు, వెన్నముక ప్రాంతంలోని చర్మం క్రింద చిన్న చిన్న నొప్పి లేనట్టి బుడిపెలుంటాయి. తలనొప్పి, ఎర్రగా ఉబ్బినట్లుండే టాన్సిల్స్ వాపు ఉంటుంది. అషిలిపై ఎర్రటి రాష్ ఉంటుంది. మెడలోని లింఫ్ గ్రంథుల వాపు, వికారం, కడుపునొప్పి, వాంతులు, ఆకలి లేక పోవడం, బరువు తగ్గడం, కాళ్ళు, ముఖంలో అసంకల్పిత కదలికలు, జర్క్స్ ఉంటాయి. దీన్నే స్వీడన్‌హామ్ కొరియా అని అంటారు. కొంత మందిలో ఉన్నట్టుండి నవ్వడం, ఏడ్వడం వంటి బిహేవియర్ ప్రాబమ్స్ ఉంటాయి. ఈ లక్షణాలు ఎకునకవగా అక్యూట్ రూమాటిక్ ఫీవర్‌లో ఉంటాయి. ఛీతీలో నొప్పి, పడుకున్న శ్వాస తీసుకోలేకపోవడం, అబ్‌నార్మల్ హార్ట్ బీట్స్, అబ్‌నార్మల్ రిథమ్స్, గుండె దడ, మర్‌మర్స్, గుండె కవాటలోపాలుంటాయి. రుమాటిక్ గుండె జబ్బులు. రుమాటిక్ ఫీవర్ ఒకసారి కాని , కంటిన్యూగాక 5-10 సంవత్సరాలు వచ్చినపుడు గుండె, రక్తనాళాలు దెబ్బతినడం 25-40 సంవత్స రాలునసన పెద్ద వారిలో కన్పించడం వల్ల దీన్ని రూమాటిక్ హార్ట్ డిసీజ్ అని అంటారు. □

# పచ్చి మిరప పొడి



జింక్ అనేది ఒక ట్రేస్ ఎలిమెంట్. ఇది చాలా ముఖ్యమైంది. థైరాయిడ్ గ్రంథి పనితీరులో క్రోమియం, జింక్, సెలీ నియం వంటి మినరల్స్ ప్రధాన పాత్ర పోషిస్తుంటాయి. సాధారణంగా జింక్ స్థాయి 70 ఎంసిం/డిఎల్ నుంచి ఎంసిం/డిఎల్ వరకు ఉండాలి. జింక్ స్థాయి తక్కువగా ఉన్నప్పుడు జుట్టు రాలిపోవడం, చర్మం పొడిబారడం, తొందరగా అలసిపోవడం, నిద్ర ఎక్కువగా రావడం, బద్ధకం, చిరాకు వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. థైరాయిడ్ లక్షణాలు కూడా దాదాపు ఇదేవిధంగా ఉంటాయి. జింక్ లోపం ఉన్నవారు దానిని భర్తీ చేసుకోవడానికి జింక్ ఉన్న మల్టీ విటమిన్ మాత్రలు తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే ఇతర విటమిన్ల లోపం ఏదైనా ఉందా. అనేది కూడా చెక్ చేసుకోవడం మంచిది. ముఖ్యంగా క్రోమియం, సెలీనియం, బి 12, బి 1, విటమిన్ సి, విటమిన్ డి-3 కూడా చెక్‌చేయించుకోవాలి. ఒక్కో విటమిన్ లోపం ఉన్నప్పుడు ఒక్కో సమస్య ఉంటుంది. ఉదాహరణకు బి 12 తక్కువైతే తిమ్మిర్లు, బి 1 లోపిస్తే మతిమరుపు వంటి సమస్యలు వస్తుంటాయి. కాబట్టి, మీకు ఏయే విటమిన్ల లోపం ఎక్కువగా ఉందో వాటిని భర్తీ చేసే మల్టీవిటమిన్ మాత్రలను వైద్యుని సలహాతో ప్రతి రోజూ వేసుకుంటే సమస్య నుంచి బయటపడచ్చు. □

# వాళ్ల ఆలోచనాతీరును గుర్తించాలి


ఇల్లు, ఆఫీసు, పిల్లల స్కూల్ పనులతో రోజంతా బిజీగా ఉంటాం. అయితే రాత్రి నిద్రపోయే ముందు పిల్లల కోసం కేటాయించిన సమయంలో ఆ రోజు గురించి ప్రశ్నించాలంటున్నారు నిపుణులు. దాంతో వాళ్ల ఆలోచనాతీరును గుర్తించొచ్చు అని చెబుతున్నారు. పిల్లలు జీవితంపై ఆ రోజు ఎటువంటి ప్రభావాన్ని చూపిందో అడగాలి. ఇది వాళ్ల ఆలోచనలు, భావోద్వేగాలను బయటపడేలా చేస్తుంది. వాళ్ల అవసరాలూ గుర్తించొచ్చు. అలాగే ఆ రోజుల్లో ప్రత్యేకంగా అనిపించిన విషయమేదో అడగాలి. సానుకూల అంశాలతో పాటు ప్రతికూలంగా అనిపించినవీ చెప్పమనాలి వీటినిబట్టి పిల్లల మానసికస్థితిని అంచనా వేయొచ్చు. వారిని బాధపెట్టిన విషయాన్ని అడగాలి. ఎదుటి వారివల్ల వారు పడుతున్న ఇబ్బంది లతోపాటు వాళ్లలోని భావోద్వేగ మేధస్సే నూ గుర్తించొచ్చు. చుట్టూ ఉన్న వ్యక్తులను వారెలా అర్థం చేసుకోగలుగుతున్నారో తెలుసుకోవచ్చు. అలాగే పిల్లల సమస్యలను పరిష్కరిస్తే, తమ కంటూ తల్లిదండ్రులు తోడున్నారనే భరోసా, నమ్మకం వాళ్లలో కలుగుతుంది. పిల్లలను ప్రశ్నిస్తున్నారా ? మనసులోని విషయాలను అమ్మానాన్నతో స్వేచ్ఛగా చెప్పడం అలవరుచుకుంటారు. ఏదైనా కొత్త విషయం నేర్చుకున్నారేమో అడగాలి. వాళ్లు చెప్పేది పూర్తిగా వినాలి. నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్నందుకు ప్రశంసించాలి. ఇది వారిని మరిన్ని తెలుసుకోవాలనే జిజ్ఞాసను పెంచుతుంది. ఏదైనా విషయం ఆ రోజు పిల్లలకు ఛాలెంజ్‌గా అనిపించిందేఎలా ప్రశ్నించాలి. దాన్ని సవాల్‌గా తీసుకొని ఎలా దాటొచ్చనేది సలహా ఇవ్వాలి. సమస్య ఎదురైతే ధైర్యంగా నిలబడగలుగు తారు. కొత్త స్నేహితులతో పరిచయాలు చదివిన పుస్తకం గురించి లేదా వాళ్లకు ఆ రోజు నచ్చిన సంభాషణ వంటివన్నీ పిల్లలతోకబురు చెబుతూనే తెలుసుకోవచ్చు. స్నేహం విలువ, ప్రముఖ వ్యక్తుల గురించి తెలుసుకోవడం ద్వారా విజ్ఞానం పెంపొందించుకోవచ్చని తెలుసుకుంటారు. □



# రంగవల్లి



16 చుక్కలు
6 వరుసలు
ఇటు అటు వదిలి 6 వరకు



- హసిత ఉన్నవ
విద్యానగర్





వసంత
సీతారాంబాగ్

16 చుక్కలు
4 వరుసలు
ఇటు అటు వదిలి 4 వరకు

## ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా
ఎడిటర్, 'చెలి' వార్త,
నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిఆర్ మిల్స్ పక్కన,
హైదరాబాద్-80.
e mail:
cheli@vaartha.com

# 21 రోజుల్లో 'పుష్ప 2' కలెక్షన్ రూ.1705 కోట్లు



డిసెంబరు 4న ప్రీమియర్స్ షో నుంచే ఇండియన్ బాక్సాఫీస్‌పై మొదలైన పుష్పరాజ్ రూల్.. రోజు రోజుకి అత్యధిక కలెక్షన్లతో కొనసాగుతోంది. ఐకాన్ స్టార్ నట విశ్వరూపం బ్రిలియంట్ అండ్ జీనియస్ డైరెక్టర్ సుకుమార్ అత్యద్భుతమైన టేకింగ్.. మెస్మరైజింగ్ కథ కథనాలు వెరసి.. పుష్ప2 ది రూల్ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామి, సరికొత్త రికార్డుల మోత.. ఇండియన్ సినీ చరిత్రలో పుష్ప 2 సరికొత్త అధ్యాయం క్రియేట్ చేస్తోంది. ఐకాన్‌స్టార్ అల్లుఅర్జున్, బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్‌ల పుష్ప2 ది రూల్.. చిత్రం ఇండియన్ బాక్సాఫీస్‌పై సరికొత్త రికార్డులను క్రియేట్ చేస్తోంది. ఈ సన్సేషన్ కాంబినేషన్‌లో అత్యున్నత నిర్మాణసంస్థ మైత్రీ మూవీమేకర్స్ సుకుమార్ రైటింగ్ సంస్థతో కలిసి ఈ ఇండియన్ బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ సినిమాను నిర్మించింది. విడుదలకు ముందే ప్రీరిలీజ్ బిజినెస్‌లో ఇండియాలో సరికొత్త రికార్డును నెలకొల్పిన ఈ చిత్రం సినిమా విడుదల రోజు ప్రీమియర్స్ నుంచే సన్సేషనల్ బ్లాకబస్టర్ అందుకుంది. అల్లు అర్జున్ నట విశ్వరూపంకు, సుకుమార్ వరల్డ్ క్లాస్ టేకింగ్.. ప్రపంచ సినీ ప్రేమికులు ఫీదా అయిపోయారు. ముఖ్యంగా ఇండియాలో ఈ చిత్రం సృష్టించిన రికార్డుల పరంపరకు ఆకాశమే హద్దుగా ఉంది. సినిమా తొలి రోజు నుంచే కంటిన్యూగా వసూళ్లలో వరుసగా ఇండియా ఆల్‌టైమ్ రికార్డులు సృష్టించిన ఈ చిత్రం తాజాగా 21 రోజుల్లో రూ.1705 కోట్ల రూపాయాలు సాధించి ఇండియన్ సినిమా చరిత్రలోనే అత్యంత వేగవంతగా రూ.1700 కోట్లు కలెక్ట్ చేసిన తొలి చిత్రంగా సరికొత్త రికార్డును నెలకొల్పింది. కేవలం 21 రోజుల్లోనే రూ.1705 కోట్లు వసూలు చేసిన తొలి భారతీయ చిత్రంగా పుష్ప2 ది రూల్ బాక్సాఫీస్‌పై సరికొత్త అధ్యాయాన్ని క్రియేట్ చేసింది. ప్రతి భాషలో సునామీలా దూసుకపోతున్న పుష్ప2 ముఖ్యంగా బాలీవుడ్‌లో తన జైత్రయాత్రను కొనసాగిస్తోంది. బాలీవుడ్‌లో ఇప్పటి వరకు రూ.700 కోట్లకు పైగా కలెక్ట్ చేసి వందేళ్ల బాలీవుడ్ చరిత్రలోనే సరికొత్త రికార్డులను క్రియేట్ చేస్తోంది. ఒక రికార్డు ప్రకటించేలోపే మరోకొత్త రికార్డును పుష్ప2 సాధిస్తుండటంయావత్ భారతీయ సినీ పరిశ్రమను సంభ్రమశ్చర్యాలకు గురిచేస్తుంది. రష్మిక మందన్నానాయికగా నటించిన ఈచిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ అద్భుతమైన బాణీలను అందించాడు. కూబా ఫోటోగ్రఫీ సినిమాకు వన్నె తెచ్చింది. ఈచిత్రం సాధించిన, సాధిస్తున్న వసూళ్లతో ఐకాన్ స్టార్ అల్లుఅర్జున్ ఇండియా నంబర్ వన్ హీరోగా అందరూ కొనియాడుతున్నారు. దర్శకుడు సుకుమార్ కూడా భారత దేశం గర్వించదగ్గ దర్శకుడిగా టాప్ పొజిషన్‌లో ఉన్నాడు. ఆయన దర్శకత్వ ప్రతిభకు అంతర్జాతీయంగా ప్రశంసలు అందుతున్నాయి.


# 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' సక్సెస్ మీట్

'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్'కు చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. సినిమాని సపోర్ట్ చేసిన ఆడియన్స్‌కి థాంక్ యూ. మూవీ చూసిన ప్రేక్షకులు మంచి సినిమా, సీట్ ఎడ్జ్ థ్రిల్ అని చెప్పడం హ్యాపీగా వుంది: సక్సెస్ మీట్‌లో హీరోయిన్ అనన్య నాగళ్ల వెన్నెల కిషోర్, అనన్య నాగళ్ల, రవితేజ మహాదాస్యం ప్రధాన పాత్రల్లో నటించిన థ్రిల్లింగ్ బ్లాక్ బస్టర్ శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్. రైటర్ మోహన్ రచన, దర్శకత్వం వహించారు. లాస్యారెడ్డి సమర్పణలో శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్‌పై వెన్నపూస రమణారెడ్డి నిర్మించారు. క, పొలిమేర2, కమిటీ కుర్రోళ్లు చిత్రాలతో విజయాలు అందుకున్న వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని విడుదల చేశారు. డిసెంబర్ 25న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం అందరినీ అలరించి సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్‌లో హీరోయిన్ అనన్య నాగళ్ల మాటాడుతూ, అందరికీ నమస్కారం. శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్‌కు చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. సినిమాతో పాటు నా పాత్రకు కూడా అద్భుతమైన రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా వుంది. ఇప్పటివరకూ నేను చేసిన సినిమాలు ఒకెత్తు.. ఇందులో చేసిన రోల్ మరో ఎత్తనే రెస్పాన్స్ రావడం చాలా హ్యాపీగా వుంది. కొత్త ప్రయత్నం చేస్తే తెలుగు ఆడియన్స్ సపోర్ట్ చేస్తారని మరోసారి ఈ సినిమాతో రుజువైయింది. మంచి థ్రిల్ ఇచ్చే ఫిల్మ్ ఇది. చుసిన ఆడియన్స్ సీట్ ఎడ్జ్ థ్రిల్లర్ అంటున్నారు. మన రూట్స్‌తో పాటు థ్రిల్ ఇచ్చే సినిమా ఇది. ఈ హాలీడేస్‌లో ఫ్యామిలీస్‌తో కలసి సినిమా చూడండి. తప్పకుండా థ్రిల్ అవుతారు అన్నారు. వంశీ నందిపాటి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. సినిమాని సపోర్ట్ చేసిన ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు. ఒక మంచి సినిమా తీశారు, మంచి ప్రయత్నం చేశారు అని ప్రేక్షకులు చెప్పడం చాలా ఆనందం ఇచ్చింది. సినిమా చూసిన ఆడియన్స్ స్క్రీన్ ప్లే చాలా అద్భుతంగా ఉంది, చివరి 40 నిమిషాలు కట్టిపడేస్తుంది, సీట్‌థ్రిల్లర్ అని ప్రశంసలు కురిపించడం ఆనందంగాఉంది. ఇందులో ఎంటర్ టైన్మెంట్ కంటే థ్రిల్లింగ్ ఫ్యాక్టర్ ఎక్కువగా ఉంటుందని మేము మొదటి నుండి చెప్తూ వచ్చాం. సినిమా చూసిన ఆడియన్స్ ఎంటర్టైన్మెంట్ కాకుండా ఇందులో థ్రిల్లింగ్ ఫ్యాక్టర్ ఎక్కువగా ఉందని చెప్పారు. మేము కూడా అదే ఊహించాము. ఈ శని,ఆదివారం కూడా ఈ సినిమాని ఇలానే సపోర్ట్‌చేసి ఇంకా మంచి నెంబర్స్ మాకు ఇచ్చి ఒక సక్సెస్ఫుల్ ప్రాజెక్ట్‌తో బయటికి వచ్చేలా మమ్మల్ని ఆశీర్వ దిస్తారని కోరుకుంటున్నామన్నారు. నిర్మాత వెన్నపూస రమణారెడ్డి మాట్లాడుతూ, మొదటి ప్రయత్నంలోనే సక్సెస్ సాధించానని అనుకుంటున్నాను. మేము ఊహించిన దాని కంటేరెస్పాన్స్ చాలా బెటర్‌గా ఉంది. ఇలానే కొనసాగించాలని అనుకుంటున్నా అన్నారు.



# 'స్నాక్ స్టర్'కు బ్రాండ్ అంబాసిడర్‌గా దుల్కర్ సల్మాన్

ప్రముఖ ఫౌల్ట్రీ సంస్థ స్నేహా చికెన్ నుంచి స్నాక్ స్టర్ పేరుతో రెడీ టు కుక్ స్నాక్స్ రిలీజ్ చేశారు. చికెన్ సమోసా, కబాబ్స్, చికెన్ నగ్గెట్స్, ఫ్రెంచ్ ఫ్రైస్, బర్గర్.. ఇలా అనేక వెరైటీల్లో ఈ స్నాక్స్ అందుబాటులోకి వచ్చాయి. స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ స్నాక్ స్టర్ రెడీ టు కుక్ స్నాక్స్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరి స్తున్నారు. పార్టీ ఏదైనా స్నేహా చికెన్ స్నాక్ స్టర్ స్నాక్స్ ఆ పార్టీ సందడిని రెట్టింపు చేయనున్నాయి. అలాగే స్కూల్ కిడ్స్‌కు ఈవి నింగ్ బెస్ట్‌స్నాక్స్‌గా పిల్లలు ఇష్టంగా తినేలా వీటిని తయారు చేశారు.



# సుకృతి బొజ్జ, గీతిక రతన్ జంటగా 'దూరదర్శిని'

సువిక్షిత్ బొజ్జ, గీతిక రతన్ జంటగా నటిస్తున్న చిత్రం 'దూరదర్శిని'. 'కలిపింది ఇద్దరి'ని అనేది ఉపశీర్షిక. కార్తికేయ కొమ్మి దర్శకుడు. వారాహ మూవీ మేకర్స్ పతాకంపై బి.సాయి ప్రతాప్ రెడ్డి, జయ శంకర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. 1990వ నేపథ్యంలో అందరి హృదయాలను హత్తుకునే ప్రేమకథగా రూపొందుతున్న ఈ చిత్రం టైటిల్ టీజర్‌ను ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్‌పీ పట్నాయక్ విడుదల చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆర్‌పీ పట్నాయక్ మాట్లాడుతూ, ఈ చిత్ర కథానాయకుడు చాలా కాలంగా తెలుసు. జెమిని సురేష్ ఈ సినిమా గురించి చాలా చెప్పాడు. ఈ సినిమా తప్పకుండా విజయం సాధిస్తుందని చెప్పే వాడు. ఈ సినిమాకు చాలా పాజిటివ్ వైబ్స్ ఉన్నాయి. ఈ సినిమా అందరిని 90వ దశకంలోకి తీసుకెళ్లి మీ జ్ఞాపకాల్ని గుర్తుకు తెస్తుంది. అందరికి వాళ్ల వాళ్ల ప్రేమకథలు కూడా గుర్తుకువస్తాయి. ఈ సినిమా విజయం సాధించి టీమ్ అందరికి మంచి గుర్తింపు తీసుకరావాలి అన్నారు. జెమిని సురేష్ మాట్లాడుతూ, సినిమా పరిశ్రమలో స్థిరపడాలనే సంకల్పంతో సువిక్షిత్ ఈ సినిమా తీశాడు. ఈ చిత్రం కోసం ఎంతో కష్టపడ్డాడు. 90వ దశకంలోని పూర్తి డిటైల్డ్‌గా దర్శకుడు సినిమాను తెరకెక్కించాడు. ఈ సినిమా అందరిని మళ్లీ మీ చిన్ననాటి గోల్డెన్‌డేస్‌కు తీసుకవెళుతుంది. చాలా రోజుల తరువాత నాకు ఈ చిత్రంలో మంచి పాత్ర దొరికింది. దూరదర్శిని సినిమా నటుడిగా నాకు ఓ ప్రత్యేక సినిమాగా ఉంటుంది అన్నారు. గీతిక మాట్లాడుతూ, దూరదర్శిని సినిమా చాలా మంచి చిత్రం. తప్పకుండా అందరికి తమ మరపురాని రోజులను గుర్తుకు తెస్తుంది. నాకు ఈ చిత్రంలో అవకాశం వచ్చినందుకు ఎంతో సంతోషపడుతున్నాను. ఈ సినిమాలో దూరదర్శిని వాణి, హరిల ప్రేమను ఎలా కలిపింది అనేది ఆసక్తికరంగా ఉంటుంది అన్నారు. సువిక్షిత్ మాట్లాడుతూ, 1990వ నేపథ్యంలో నడిచే కథ. అందరికి కనెక్ట్ అయ్యే కథ ఇది. బ్యాక్‌డ్రాప్‌కు తగ్గ నటీనటులతో, లోకేషన్స్‌తో ఎంతో సహజంగా తెరకెక్కించిన సినిమా ఇది. ఈ సినిమా కోసం అందరం ఎంతో రీసెర్చ్ చేసి ఎంతో డిటైల్డ్‌గా దర్శకుడు చిత్రాన్ని రూపొందించాడు. ఈ సినిమాలో ఉన్న ఎమోషనే ఈ చిత్రంలోని ప్లస్ పాయింట్. సినిమా చూసిన ప్రతి ఒక్కరు ఇది నా కథ అనుకుంటారు. అందరూ ఎంతోగా కనెక్ట్ అవుతారు. తప్పకుండా చిత్రాన్ని అందరూ ఎంతో బాగా ఎంజాయ్ చేస్తారు అన్నారు. ఈ సమావేశంలో దర్శకుడు కార్తియక కొమ్మి, తిరుపతి రెడ్డి, నారాయణ, కొరియోగ్రాఫర్ సునీల్ పొన్నం, బాలారాజు, తేజ,పాండు, జెమిని సురేష్, గీతిక, డీఓపీ సతీష్, తదిత రులు పాల్గొన్నారు. నటీనటులు: సువిక్షిత్ బొజ్జ, గీతిక రతన్, జెమిని సురేష్, లావణ్య రెడ్డి, కిట్టయ్య.



# సంక్రాంతి కానుకగా 'డాకు మహారాజ్'

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ నటిస్తున్న లేటెస్ట్ మూవీ డాకు మహారాజ్ సంక్రాంతి కానుకగా రిలీజ్ కానుంది. ఈ సినిమాను దర్శకుడు బాబీ డైరెక్ట్ చేయగా పూర్తి యాక్షన్ ఎంటర్‌టైనర్ మూవీగా ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర సత్తాచూపేందుకు సిద్ధమవుతోంది. ఇక ఈ సినిమాలో బాలయ్య పాత్ర, ఈ సినిమాలోని యాక్షన్ గురించి దర్శకుడు బాబీ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పలు ఇంట్రెస్టింగ్ విషయాలను పంచుకున్నాడు. డాకు మహారాజ్ చిత్రంలో బాలయ్య పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని, సైలెంట్‌గా ఉన్నట్లు కనిపించే బాలయ్య, పరిస్థితులను బట్టి విధ్వంసకరంగా మారుతాడని, ఆయన చేసే యాక్షన్ నెక్స్ట్ లెవెల్‌లో ఉంటుందని, అభిమానులు ఊహించిన దానికంటే ఎక్కువ విధ్వంసం ఈ సినిమాలో ఉండబోతుందని ఆయన తెలిపాడు. హాలీవుడ్‌లో జాన్ విక్ చిత్రం తరహాలో ఈ సినిమాలో బాలయ్య యాక్షన్ కనిపిస్తుందని బాబీ ఈ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేశాడు. ఇక బాలయ్య అంటేనే మాస్ యాక్షన్ ఉంటుంది. అలాంటిది ఈ సినిమాలో ఆయన యాక్షన్ వేరే లెవెల్‌లో ఉంటుందని దర్శకుడు చెప్పడంతో ఇప్పుడు అభిమానుల్లో ఈ సినిమాపై ఆసక్తి మరింతగా పెరిగింది. ఈ సినిమాను ఎప్పుడెప్పుడు చూద్దామా అని వారు ఆతృతగా చూస్తున్నారు. ఈ సినిమాలో బాబీ డియోల్ విలన్ పాత్రలో నటిస్తుండగా ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, చాందిని చౌదరి తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తున్నాడు.



# గిరిజన గ్రామాలకు మంచి నీరు అందించనున్న ఆదిత్య ఓం

నటనతోనే కాకుండా సేవా కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకుంటున్న హీరో ఆదిత్య ఓం. తెలంగాణ లోని గిరిజన గ్రామమైన చెరుపల్లి లో నీటి సమస్యను పరిష్కరించేందుకు ఆదిత్య ఓం ముందుకు వచ్చారు. ఈ మేరకు ఆ ప్రజలందరికీ స్వచ్ఛ మైన నీటిని అందిస్తానని ప్రతిజ్ఞ చేశారు. కలుషితమైన నీటి ద్వారా సంక్రమించే వ్యాధులతో అక్కడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఆదిత్య ఓం చెరుపల్లి, ఇరుగు పొరుగు గ్రామాల అవసరాలను తీర్చేందుకు ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ నిర్మాణాన్ని ప్రారంభించారు. ఆర్‌ఓ ప్లాంట్ నుంచి వచ్చే స్వచ్ఛమైన, సురక్షితమైన మంచి నీటితో అక్కడి ప్రజల సమస్యలు తొలిగిపోనున్నాయి. ఇక నీటి సంబంధిత ఆరోగ్య సమస్యలు కూడా దూరం కానున్నాయి. ఈ ప్రాజెక్టు ను త్వరగా పూర్తి చేసి సంక్రాంతి పండుగ సందర్భంగా ఊరి ప్రజలకు అందించాలని అనుకుంటు న్నారు. ప్రాజెక్టు త్వరగా పూర్తి చేయాలని ఆదిత్య ఓం త్వరితగతిన పనులు చేపడుతున్నారు. ఈ మేరకు గ్రామస్తులు ఆదిత్య ఓంకి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నారు. ఇటీవలే ఆదిత్య ఓం బిగ్ బాస్ షోలో సందడి చేశారు. సినిమాలతో దగ్గరైన ఆదిత్యఓం.. ఈ షోతో తెలుగు ప్రజల ఇంట్లోకి కూడా వచ్చేశారు. ఆదిత్య ఓం ప్రస్తుతం బంధీ అనే చిత్రంతో ఆడియెన్స్ ముందుకు రాబోతున్నారు. ఇదొక ప్రయోగాత్మక చిత్రమన్న సంగతి తెలిసిందే. పర్యావరణ సంరక్షణ ప్రాముఖ్యతను తెలియజేసేలా స్వీయ దర్శకత్వంలో బంధీ చిత్రం తెరకెక్కింది.



# యూఐ మూవీతో యూత్ క్రష్‌గా రీష్మా

చిన యూఐ ప్రస్తుతం థియేటర్లలో విజయవంతంగా రన్ అవుతుంది. ఇందులో రీష్మా కథా నాయికగా నటించి మెప్పించింది. కన్నడ బ్యూటీ రీష్మా నానయ గురించి ఆసక్తికర విషయాలు తెలుసుకోండి.కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర నటించిన యూఐ సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాతో యూత్ క్రష్ గా మారింది రీష్మా నానయ్య. ఇప్పుడు ఈ అమ్మడు గురించి తెలుసుకోవడానికి గూగుల్ సెర్చ్ చేస్తున్నారు నెటిజన్స్. కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర నటించిన యూఐ సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాతో యూత్ క్రష్ గా మారింది రీష్మా నానయ్య. ఇప్పుడు ఈ అమ్మడు గురించి తెలుసుకోవడానికి గూగుల్ సెర్చ్ చేస్తున్నారు నెటిజన్స్. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి ఓ రేంజ్ ఫాలోయింగ్ ఉంది. ఈ అమ్మడు షేర్ చేసే ఫోటోస్, వీడియోస్ తెగ వైరలవుతున్నాయి. రీష్మా నానయ్య.. యూఐ సినిమాలో అందం, అభినయంతో కట్టిపడేసింది. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి ఓ రేంజ్ ఫాలోయింగ్ ఉంది. ఈ అమ్మడు షేర్ చేసే ఫోటోస్, వీడియోస్ తెగ వైరలవుతున్నాయి. రీష్మా నానయ్య.. యూఐ సినిమాలో అందం, అభినయంతో కట్టిపడేసింది. ఇదిలా ఉంటే.. ఇప్పుడు ఈ అమ్మడు వయసు తెలిసి షాకవుతున్నారు నెటిజన్స్. ఇప్పుడిప్పుడే సినీ పరిశ్రమలో గుర్తింపు తెచ్చుకుంటున్న రీష్మా 28 ఏప్రిల్ 2001న జన్మించింది.






# తెలుగమ్మాయి సూపర్ లుక్స్

తెలుగమ్మాయి, హీరోయిన్ రమ్య పసుపులేటి.. సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో సందడి చేస్తున్నారు. గ్లామర్ గేట్లు ఎత్తేసిన ముద్దుగుమ్మ.. అదిరిపోయేలా స్కిన్ షో చేస్తున్నారని చెప్పాలి. ఎప్పటికప్పుడు కొత్త పిక్స్ షేర్ చేసే ఆమె.. రోజురోజుకు తన ఫాలోవర్స్ పెంచుకుంటున్నారు. మోడ్రన్ డ్రెస్సుల్లో రమ్య అందాల ఆరబోత మామూలుగా ఉండదు. చూస్తే.. అలా చూసుకుంటూ ఉండిపోవాల్సిందే. అంతలా తన గ్లామర్‌తో మైమరపిస్తున్నారు అమ్మడు. వరుస ఫోటో షూట్స్‌తో కుర్రకారును తెగ ఆకట్టుకుంటున్నారు. అలా లేటెస్ట్‌గా కొత్త పిక్స్ షేర్ చేయగా.. అవి సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. సింపుల్ మేకప్‌తో ఉన్న రమ్య.. మూడు సెల్ఫీలు పోస్ట్ చేశారు. ఒక్కో పిక్ వేరే లెవెల్. ఆచూపుకే ఫ్లాట్ అయ్యామని నెటిజన్లు చెబుతున్నారు. అట్రాక్ట్ అయిపోతున్నామని అంటున్నారు. పిక్స్ సెగలు రేపేలా ఉన్నాయని కామెంట్లు పెడుతున్నారు. లైకులు కొడుతూ.. అందాన్ని పొగుడుతూ రమ్యను ఆకాశానికేత్తెస్తున్నారు. కామెంట్ సెక్షన్ నింపేస్తున్నారు.అయితే బాలనటిగా ఇండస్ట్రీలోకి వచ్చిన రమ్య పసుపులేటి.. అనేక యాడ్స్‌లో కనిపించారు. పంచాక్షరి, మహేష్ బాబు స్పైడర్ సినిమాల్లో యాక్ట్ చేశారు. ఆ తర్వాత యాక్టింగ్ ఆపేసిన ఆమె.. ఎడ్యుకేషన్ పై ఫోకస్ పెట్టారు. అనంతరం మళ్లీ సినిమాల్లోకి వచ్చారు. హుషారు సినిమాతో హీరోయిన్‌గా మారారు. డెబ్యూ మూవీతో హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ఆ తర్వాత ఆమెకు వరుస అవకాశాలు వచ్చాయి. ఫస్ట్ ర్యాంక్ రాజులో కనిపించింది రమ్య.





శుక్రవారం న్యూఢిల్లీలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు

## దేశం మహోన్నత వ్యక్తిని కోల్పోయింది

### మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ భౌతికకాయం వద్ద నివాళులర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఆర్థికవేత్త నిరాడంబరి అయిన మహోన్నత వ్యక్తిని కోల్పోయిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మన్మోహన్ సింగ్ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మాజీ ప్రధాని మరణం దేశానికి తీరని లోటన్నారు. దేశ రూపురేఖలే మార్చేసిన ఆర్థిక సంస్కరణల రూపశిల్పి మన్మోహన్‌సింగ్ అని ఆయన సేవలను కొని యాడారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి రవాణా, సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ఢిల్లీలో పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. తన దశాబ్ద పాలనలో విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని తిరుగులేని శక్తిగా మార్చారని మంత్రి పొన్నం పేర్కొన్నారు. ఉపాధి హామీ చట్టం, ఆహార భద్రత, సమాచార హక్కు చట్టం ఇలా ఎన్నో సంస్కరణలు చేసి దేశ రూపురేఖలు మార్చారని మంత్రి కొనియాడారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలోనే 15వ లోకసభలో తాను పార్లమెంట్ సభ్యుడిని అని ... ఎన్నో సమావేశాల్లో ప్రధాని మన్మోహన్ సింగ్‌తో కలిసి పాల్గొన్నానని గుర్తు చేసుకున్నారు. పార్లమెంట్‌లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర బిల్లు ప్రవేశపెట్టే సమయంలో నేతలందరినీ ఒక్కతాటి పైకి తీసుకు రావడానికి సమావేశం ఏర్పాటు చేసి.. తెలంగాణ పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర వహించిన మన్మోహన్ సింగ్ లేరనే వార్త తీవ్రంగా కలిచి వేస్తుందని, తెలంగాణ ప్రజల గుండెల్లో మన్మోహన్‌సింగ్ చిరస్థాయిగా నిలుస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

**నిమ్స్‌లో మాజీ ఎంపి మంద జగన్నాథంను పరామర్శించిన మంత్రి పొన్నం**

తీవ్ర అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న నాగర్ కర్నూల్ మాజీ పార్లమెంట్ సభ్యులు మంద జగన్నాథంను రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా నిమ్స్ హాస్పిటల్ సూపరింటెండెంట్ బీరప్ప ఇతర వైద్య బృందంతో మందా జగన్నాథం ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎంపీకి మంచి చికిత్స అందించాలని వైద్యుల బృందానికి సూచించారు. ... వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

## మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణంపై అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ సంతాపం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 27:** మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ మరణం పట్ల అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. గొప్ప ఆర్థికవేత్త అయిన మన్మోహన్‌సింగ్.. మొదట ప్రధాని పివినరసింహారావు మంత్రివర్గంలో ఆర్థికశాఖ మంత్రిగా సంస్కరణలను అమలుచేసి దేశ అభివృద్ధి పథంలో నడవడానికి పునాదులు వేశారని పేర్కొన్నారు. 2004 నుండి 2014 వరకు భారతదేశ ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ భారతదేశ ప్రగతికి తోడ్పడ్డారని తెలిపారు.

## తాగునీటి ఫిర్యాదులకు ప్రాధాన్యం ఇవ్వాలి

### ఎంసిసి ఫిర్యాదులను సమీక్షించిన జలమండలి ఎండి అశోక్‌రెడ్డి

### పాల్గొన్న ఇడి మయాంక్ మిట్టల్

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** జలమండలి దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని జలమండలి ఎండి అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజున జలమండలి ఈడి మయాంక్ మిట్టల్‌తో కలిసి ఓ అండ్ ఎం అధికారులతో ఎంసిసి(మెట్రో కస్టమర్ కేర్) ఫిర్యాదులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండి అశోక్ రెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అధికారులు సొంతంగా ప్రణాళికలు వేసుకుని ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. తాగునీటి సరఫరా, కలుషిత నీరు సమస్యలపై వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. మరోవైపు రోడ్లపై సివరేజీ ఓవర్ ఫ్లో కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. మ్యాన్ హోళ్లు ఉప్పొంగితే వెంటనే పూడిక తీయాలని వివరించారు. వాటి నుంచి తీసిన వ్యర్థాల్ని (సిల్ట్) వెంటనే అక్కడ్నుంచి తొలగించాలని ఆదేశించారు. ఎక్కడైనా మ్యాన్ హోళ్లు ధ్వంసమైతే వెంటనే పునర్మి ర్మాణం చేపట్టాలని, మ్యాన్ హోళ్ల కవర్లు కనిపించని స్థితిలో ఉన్నా వెంటనే కొత్త మూతలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎంసిసిలో వచ్చిన ఫిర్యాదులు, పరిష్కారం వివరాలపై ఆరా తీశారు. వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. ప్రస్తుతం కొనసాగుతున్న 90 రోజుల డీసిల్టింగ్ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**90 రోజుల కార్యచరణ ప్రణాళిక**

రోడ్లపై మురుగునీరు పొంగిపొర్లకుండా నివారించేందుకు అక్టోబరు 2 నుంచి జలమండలి 90 రోజుల కార్యచరణ ప్రణాళిక చేపట్టింది. ఇందులో భాగంగా మురుగునీటి లైన్లలో పేరుకుపోయిన పూడికను తొలగిస్తున్నది. పూడిక తీసిన పైప్‌లైన్ పొడవు–2000 కి.మీ.లు, ప్రాంతాల సంఖ్య–16,000, పూడిక తీసిన మ్యాన్‌హోళ్ల సంఖ్య–1,65,000 ఉన్నాయి. ట్యాంకర్ల సరఫరాపై ఈడి సమీక్షించారు. జలమండలి నీటి ట్యాంకర్ల బుకింగ్, సరఫరా తీరుపై ఈడి మయాంక్ మిట్టల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత ట్యాంకర్ల బుకింగ్, సరఫరా, వెయిటింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ట్యాంకర్లు బుక్ చేసుకున్న వారికి వీలైనంత వెంటనే సరఫరా అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. రెసిడెన్షియల్ అవసరాలకు ట్యాంకర్లు బుక్ చేసుకునే వారికి సరఫరాలో మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

## యాసంగి లెవీ గడువు పెంచిన కేంద్రం

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త :** తెలంగాణలో యాసంగి సీజనుకు సంబంధించి లెవీని పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి యాసంగి సీజనులో కస్టమ్ మిల్లింగ్ రైస్ (లెవీ/సిఎమ్మార్) గడువును పొడిగించినట్లు రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందించింది. ఈ నెల 15వ తేదీతో లెవీ గడువు పూర్తి కావడంతో అప్పటి నుండి భారత్ ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ) తెలంగాణ నుండి బియ్యం సేకరణను నిలిపివేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ గతంలోనే రేఖ రాసింది. అలాగే ఎప్పటికప్పుడు లెవీ గడువు పెంపుదలపై సంప్రదింపులు జరుపుతోంది. ఈ నేపథ్యంలో గత ఏడాది యాసంగి సీజనుకు సంబంధించి లెవీ సరఫరాను నెల రోజుల పాటు అదనంగా పెంచుతూ భారత్ ఆహారసంస్థ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు దీనికి సంబంధించి జనవరి 25వ తేదీ నాటికి లెవీ లక్ష్యాన్ని పూర్తి చేయాలని స్పష్టం చేస్తూ కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి దీపేంద్రసింగ్ ఉత్తర్వులు విడుదల చేశారు.

# పోలీసు శాఖలో కలవరపెడుతున్న బలవన్మరణాలు

## నెల రోజుల్లో ఇద్దరు ఎస్ఐల ఆత్మహత్యతో జిల్లా పోలీసు విభాగాల్లో కలకలం

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు శాఖలో బలవన్మరణాలు కలవరపెడుతున్నాయి. నెల రోజుల వ్యవధిలో ఇద్దరు యువ ఎస్ఐలు ఆత్మ హత్యలకు పాల్పడడం ఆయా జిల్లా పోలీసు విభాగాల్లో కలకలం రేపసాగాయి. ములుగు జిల్లా వాజేడు పోలీసు స్టేషన్ ఎస్ఐ రుద్రారపు హరీష్ ఈ నెల రెండవ తేదీన తన సర్వీసు రివాల్వర్‌తో కణతకు కాల్చుకుని ఆత్మ హత్యకు పాల్పడ్డారు. ఆయన ఆత్మహత్యకు ఒక యువతి బెదిరింపులు కారణమని తేలడంతో ఆమెను అరెస్టు చేశారు. కొద్ది రోజుల నుంచి ఆ యువతి ఎస్ఐ హరీష్‌తో సన్నిహితంగా వుంటూ తనను వివాహం చేసుకోవాలని కోరసాగింది. అయితే ఇందుకు ఎస్ఐ అంగీకరించగా తన ఇం ట్లో కుదిర్చిన సంబంధాన్ని అంగీకరించారు. దీంతో ఆ యువతి ఎస్ఐ హరీష్‌ను బెదిరించడంతో భయపడిన ఆయన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల ్పడ్డారు. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. ఎస్ఐ హరీష్ ఆత్మహత్యకు ఒక యువతి కారణమని ఆలస్యంగా వెలుగు చూడడంతో దీనిపై విచారణ చేబటి ్టప అధికారులు ఆమెను భిన్నకోణాల్లో విచారించి అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఇక తాజాగా కామారెడ్డి జిల్లా బిక్కనూర్ ఎస్ఐ సాయికుమార్ బలవన్మరణం మరింత కలకలం రేపింది.

33 ఏళ్ల సాయికుమార్ 2018 బ్యాచ్ ఎస్ఐ. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన ఈ యువకుడికి భార్య కుమారుడు వున్నారు. ఆయన భా ర్య ప్రస్తుతం ఐదు నెలల గర్భిణిగా చెబుతున్నారు. ఎస్ఐ సాయికుమార్ చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఉదంతం కూడా రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది . ఆయనతో పాటు బీబీపేట్ పోలీసు స్టేషన్‌కు చెందిన మహిళా కానిస్టేబుల్ శృతి, పోలీసు స్టేషన్‌లో కంప్యూటర్లను మరమ్మత్తులు చేసే ప్రైవేటు వ్యక్తి నిఖిల్ కూడా ఇ దే చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడడం మరింత కలకలం రేపింది. ఎస్ఐ సాయికుమార్‌కు ధైర్యవంతుడు, నిజాయితీపరుడుగా పేరుంది. ఇదే సమయంలో ఆయ నకు ఈత కూడా వచ్చని స్థానికులు చెబుతున్నారు. ఒకే చెరువులో ముగ్గురి శవాలు వుండడం పోలీసు శాఖలో అందరిని షాక్‌కు గురిచేసింది. ఇప్పటి వరకు దీని వెను కగల మిస్టరీ వీడలేదు. ముగ్గురి మధ్య ఏదైనా విషయమై గొడవలు వచ్చి ముందుగా కానిస్టేబుల్ శృతి చెరువులో దూకగా ఆమెను కాపాడేందకు నిఖిల్‌తో పాటు ఎస్ఐ సాయికుమార్ కూడా దూకి మునిగి చనిపోయి వుంటారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ముగ్గురు ఆత్మహత్మకు పాల్పడి వుంటారని ప్రాథమికంగా పోలీసులు అనుమానిస్తు న్నారు. ముగ్గురి మృతదేహాలకు పోస్టుమార్టం అనంతరం వారి బంధువులకు అప్పగించారు.

ఈ కేసును కామారెడ్డి ఎస్‌పి సింధూ శర్మ స్వయంగా విచారి స్తున్నారు.. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన మొదట్లో కొందరు ఎస్ఐలు ఆత్మహత్యలకు పాల్పడిన ఉదంతాలున్నాయి. అప్పట్లో కొందరు కానిస్టేబుళ్లు కూడా బలవన్మర ణాలకు పాల్పడ్డారు. అయితే నాలుగేళ్ల నుంచి పోలీసు శాఖలో ఇటువంటి ఉదంతాలు లేవనే చెప్పాలి. అయితే ములుగు జిల్లాలో ఎస్ఐ హరీష్ ఆత్మహత్య తరువాత కామారెడ్డి జిల్లాలో మరో ఎస్ఐ సాయికుమార్ బలవన్మరణానికి పాల్పడడం పోలీసు శాఖలో కలకలం రేగింది.

# బొల్లారం రాష్ట్రపతి నిలయం ఆవరణలో మిట్టీకేఫ్



**15 మంది మానసిక, శారీరక, ఆరోగ్యవైకల్యం కలిగిన వారిచే నిర్వహణ**

**కొత్తగా నిర్మించిన రిసెప్షన్ సెంటర్‌లో ఉచితంగా వసతి కల్పించిన అధికారులు**

**శీతాకాలవిడిది సందర్భంగా ఆ కేఫ్‌ను సందర్శించిన రాష్ట్రపతి ద్రౌపదీముర్ము**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 27:** మనం నిత్యం వివిధ రకాల శారీరక, మానసిక ఆరోగ్య వైకల్యంతో బాధపడుతున్న వ్యక్తులను, వారి ఆలనా పాలనలో సతమత మవుతున్న తల్లిదండ్రులను చూస్తుంటాం. అటువంటి పిల్లలను చేరదీసి, వారు తమ కాళ్లపై తాము నిలబడి, ఆర్థికంగా స్వశక్తితో నిలదొక్కు కోవడానికి అవసరమైన నైపుణ్యాలను, శిక్షణను అందించుటకు ఏర్పడిన స్వచ్ఛంద సంస్థయే మిట్టీ కేఫ్. మానసిక శారీరక ఆరోగ్య వైకల్యం కలిగిన వారి పట్ల సమాజం దృష్టికి తెచ్చి, స్పందింప జేయుటకు ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్, సుప్రీం కోర్టు కాంప్లెక్స్, పలు అంతర్జాతీయ విమానాశ్రయాలతో పాటు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన 40కి పైగా స్థలాలలో మిట్టీ కేఫ్‌లు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకురాలు స్వర్ణభ మిత్ర వివరించారు. ఈ కేఫ్‌లలో ప్రత్యేకంగా నెలకొల్పిన స్టాల్ నందు వల్‌నెరేబుల్‌చే కమ్యూ నిటీస్ ఆధునిక శైలిలో చేతితో రూపొందించిన గృహ, కార్యాలయ అలంకరణ పరికరాలు, పిల్లల ఆట వస్తువులు, నోటు పుస్తకాలు, పెన్నులు విక్రయిస్తున్నారు. సామాజిక దృక్పథంతో ఏర్పాటు చేస్తున్న మిట్టీ కేఫ్ ఆలోచనను గుర్తించి, వాటి నిర్వహణకు సిఎస్ఆర్ కింద పలు ప్రభుత్వ రంగ , ప్రయివేట్ కార్పోరేట్ సంస్థలు, జాతీయ, అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థలు ఆర్థికంగా సహకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కేఫ్‌లను పలువురు సెలబ్రిటీస్ సందర్శించి సంఘీభావం ప్రకటించారు. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం ఆవరణలో నూతనంగా నిర్మించిన రిసెప్షన్ సెంటర్ భవనంలో రాష్ట్రపతి నిలయం అధికారులు ఉచితంగా కేటాయించిన స్థలంలో మిట్టీ కేఫ్‌ను నెలకొల్పారు.

15 మంది మానసిక శారీరక ఆరోగ్య వైకల్యం కలిగిన వ్యక్తులు ఈ కేఫ్‌ను స్వయంగా నడుపుతున్నారు. వీరికి నెలకు (వారు చేసే విధులను బట్టి) 15 వేల నుండి 50 వేల రూపాయల వరకు వేతనంగా అందుతుంది. ఆర్థిక స్వావలంబన, ఆత్మ గౌరవంతో జీవించుటకు, కుటుంబాన్ని నడుపుటకు మిట్టీ కేఫ్ అండగా ఉంటున్నట్లు నిర్వాహకురాలు స్వాతి తెలిపారు. మిట్టీ కేఫ్‌నందు సమోసా, చాట్, పకోడీ, మసాలా టీ, బిస్కట్లు, కాఫీ, మాగి, శాండ్ విచ్, పలు రకాల ఐస్క్రీమ్స్, ఇతర చిరుతిండ్లు స్వయంగా నాణ్యతతో రుచికరంగా తయారు చేసి విక్రయిస్తున్నారు. రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించటానికి వచ్చే పర్యాటకులు తమ షెడ్యూల్‌లో మిట్టీ కేఫ్‌ను కూడా చేర్చుకోవాలి. రాష్ట్రపతి నిలయం ఆవరణలో నెలకొల్పిన మిట్టీ కేఫ్‌కు అవసరమైన పెట్టుబడి, రెగ్యులర్ గా నడుపుటకు అయ్యే నిర్వహణ ఖర్చులను కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్‌తో పాటు ఆస్ట్రేలియా న్యూజిలాండ్ బ్యాంకింగ్ గ్రూప్‌లు భరిస్తున్నాయి. ఈ కేఫ్‌ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్/టి–ఎస్ఐజి (సిఎస్ఆర్ వింగ్) చొరవ తీసుకున్నది. వార్షికంగా రూ.36–46 లక్షలు టర్నోవర్ సాధిస్తామని నిర్వాహకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఇటీవల శీతాకాల విడిదికి వచ్చిన సందర్భంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మిట్టీ కేఫ్ ను సందర్శించారు. మిట్టీ కేఫ్‌ను స్వయంగా నడుపుతున్న వ్యక్తులను అభినందించారు.

## రాష్ట్రంలో బ్యాంకు ఏటిఎంల ఎత్తివేత

### 6 వేలకు తగ్గిపోనున్న సంఖ్య

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త :** ఎటిఎంల (ఎనీటైం మనీ) నిర్వ హణ భారం తగ్గించుకునేందుకు రాష్ట్రంలోని బ్యాంకులు కీలక నిర్ణయం తీసుకున్నాయి. బ్యాంకు అధికారవర్గాల వివరాల ప్రకారం ఒక్కో ఏటీఎంపై నెలకు సగటున 2.5 లక్షల రూపాయల వరకూ బ్యాంకులు ఖర్చు చేస్తున్నాయి. అలాగే ప్రతీ 8 గంటలకు ఒక సెక్యూరిటీ గార్డు చొప్పున 24 గంటల పాటు ముగ్గురికి జీతాలు, ఏటీఎంను ఉంచే రూమ్ అద్దె, విద్యుత్ బిల్లులు, సాంకేతిక నిర్వహణ ఖర్చులు విధిగా చేయాల్సి వస్తోంది. అయితే ప్రస్తుతం డిజిటల్ చెల్లింపులు భారీగా పెరుగుతుండటంతో ఏటీంల్లో నగదు తీసుకునేవారి సంఖ్య తగ్గుతోంది. ఈ నేపథ్యంలో నగదు ఉపసంహారణ తగినంతగా లేని ఏటీంఎంలను బ్యాంకులు ఎత్తివేస్తున్నాయి. ఈ క్రమంలో ఏటీఎంల సంఖ్యను తగ్గించేందుకు చర్యలు చేపడుతున్నాయి. ఇప్పటికే ఏడాది కాలంలో రాష్ట్రంలోని ఏటీఎంలో 5 శాతం మేర బ్యాంకులు ఎత్తివేశాయి. వచ్చే ఏడాది మరో 10 శాతం చొప్పున ఏటీఎంలను తగ్గిం చాలని తాజాగా బ్యాంకులు ప్రతిపాదించాయి. తెలంగాణ వ్యాప్తంగా ప్రస్తుతం 50 రకాల బ్యాంకులకు సంబంధించి 9,205 ఏటీఎంలు పనిచేస్తున్నాయి. గత ఏడాది మార్చి నెలాఖరు నాటికి 9,660 ఏటీఎంలు ఉండగా, ఈ ఏడాది సెప్టెంబరు నెలకు వచ్చేసరికి 455 ఏటీఎంలను ఎత్తివేశాయి. ఇలా వచ్చే రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా ఎటిఎంల సంఖ్య 6 వేలకు పడిపోతుందని బ్యాంకు అధికారవర్గాలు వెల్లడించాయి.

## ఎట్టకేలకు టిజి టెట్–2 హాల్‌టిక్కెట్లు విడుదల

### జనవరి 2 నుంచి 20 వరకు పరీక్షలు

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయుల అర్హత కోసం నిర్వహించే టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్)2024–2కి సంబంధించిన హాల్ టికెట్లు శుక్రవారం మధ్యాహ్నం తరువాత విడుదల చేశారు. వాస్తవంగా పాఠశాల విద్య శాఖ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 26 నుంచే టీజీ టెట్–2 హాల్ టికెట్లు అందుబాటులోకి రావల్సి ఉండగా.. సాంకేతిక కారణాలతో గురువారం రాత్రి వరకు కూడా హాల్ టికెట్లను వెబ్‌సైట్‌లో పొందపర్చలేక పోయారు. సాంకేతిక సమస్యలను పరిష్కరించిన అధికారులు శుక్రవారం మధ్యాహ్నం తరువాత హాల్ టికెట్లను అభ్యర్థులకు అందు బాటులోకి తీసుకొచ్చారు. ఇప్పటికే టెట్–2 పరీక్షల షెడ్యూల్‌ను పాఠశాల విద్య శాఖ ప్రకటించిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది జనవరి 2 నుంచి 20 వరకు ఆన్‌లైన్‌లో పరీక్షలను నిర్వ హించనున్నట్టు పాఠశాల విద్య శాఖ షెడ్యూల్‌ను జారీ చేసింది. మొత్తం 10 రోజులపాటు 20 సెషన్‌లలో పరీక్షలను పూర్తి చేయనున్నారు. ప్రతిరోజూ రెండు సెషన్‌లలో పరీక్షలను నిర్వహించనున్నారు. జనవరి 2 నుంచి 20వ తేదీ వరకు టెట్ పరీక్షలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో టెట్ హాల్‌టికెట్లు ఈ నెల 26 నుంచి అందుబాటులోకితీసుకొచ్చారు. టెట్‌పరీక్షల కోసం 2,48,172 మంది దంఖాస్తు చేసుకున్నారు. పేపర్–1 పరీక్షలను జనవరి 8, 9, 10, 18 తేదీల్లో నిర్వహించనున్నారు. అలాగే పేపర్–2 పరీక్షలను జనవరి 2, 5, 11, 12, 19, 20వ తేదీల్లో నిర్వహించనున్నట్లు అధికారులు షెడ్యూల్ జారీ చేశారు. జనవరి 2న ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో సోషల్ స్టడీస్(పేపర్–2) పరీక్షలతో టెట్–2 పరీక్షలను ప్రారంభించనున్నారు.

# సంక్షేమ హాస్టళ్ల కొత్త మెనూకు అదనంగా రూ. 470 కోట్ల వ్యయం

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల విద్యార్థులకు కొత్త డైట్‌కు ఏటా సర్కార్‌కు 470 కోట్ల రూపాయల మేర వ్యయం అవుతుందని అధికారులు అంచనావేశారు. ఇటీవల ప్రభుత్వం డైట్ చార్జీలను 40 శాతం పెంచింది. ఈ నేపథ్యంలో విద్యార్థులకు ఇచ్చే మెనూలోను తాజాగా మార్పులు చేసింది. రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు సంపూర్ణ భోజనం అందించాలనే లక్ష్యంతో కొత్త మెనూను ఇటీవలే ప్రారంభమైంది. దీని ప్రకారం నెలలో మొదటి, మూడో వారంలో ఒక రకం, రెండు, నాలుగో వారంలో మరో విధమైన మెనూ అమలు చేయడం మొదలైంది. ఉదయం అల్పాహారం, తర్వాత మధ్యాహ్న భోజనం లోపు ఒక పండు అందిస్తారు. మటన్, చికెన్ ఇచ్చే రోజులు మినహా మిగిలిన రోజుల్లో ఒక పూట విద్యార్థికి గుడ్డు తప్పనిసరి చేసింది. విద్యార్థులకు నెలకు నాలుగు సార్లు చికెన్, రెండు సార్లు మటన్ ఇస్తారు. శాఖాహారుల కోసం ప్రత్యేక వంటకాలను మెనూలో చేర్చారు. సాయంత్రం పోషకాలు అందించే ఉడకబెట్టిన శనగలు, పల్లీలు, అల్లం టీ, పకోడి, పెసర్లు, గుడ్డు బజ్జీ అందిస్తారు. మొత్తంగా ప్రతీ రోజూ విద్యార్థులకు ఐదుసార్లు ఆహారం అందించాల్సి ఉంటుంది. వీటన్నింటి గాను ప్రభుత్వానికి ఏటా అదనంగా 470 కోట్ల రూపాయలు వ్యయం చేయనుంది.

# నల్లబెల్లి మండలంలో పెద్దపులి సంచారం!



పులి అడుగులను పరిశీలిస్తున్న రేంజ్ ఆఫీసర్ రవికిరణ్

**భయం గుప్పిట్లో రుద్రగూడెం, కొండాయిల్‌పల్లి వాసులు**

**వ్యవసాయ భూమిలో పెద్దపులి అడుగులను గుర్తించిన రైతులు, గ్రామస్తులు**

**పెద్దపులిగా నిర్ధారించిన రేంజ్ ఆఫీసర్ రవికిరణ్**

**నల్లబెల్లి, డిసెంబరు 27, ప్రభాతవార్త:** ఉదయాన్నే వ్యవసాయ పనుల కోసం వెళ్లిన రైతులు, కూలీలకు ఆ వ్యవసాయ భూమిలో ఏదో అడవి జంతువు పాదముద్రలు కనిపించడంతో అందులో కొంత మంది రైతులు పెద్దపులి పాదముద్రలుగా గుర్తించి భయభ్రాంతులకు గురైన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని రుద్ర గూడెం, కొండా యిల్‌పల్లి గ్రామాల శివారు లోని వ్యవసాయ భూముల్లో చోటు చేసు కుంది. రైతులు, కూలీల కథనం ప్రకారం రుద్రగూడెం గ్రామ శివారులోని రగుసాల హనుమంతు, మంద రాజిరెడ్డి, నూటెంకి మంకయ్య అనే రైతులతో పాటు మరికొంత మంది రైతుల మిర్చితోట, ఇతర పంట చేల్లల్లో వ్యవసాయ పనుల కోసం వెళ్లిన రైతులకు, రైతు కూలీలకు ఆ వ్యవసాయ భూమిలో పులి పంజా మాదిరిగా పాదముద్రలు పడటాన్ని గమనించడంతో రైతులు, రైతు కూలీలు, గ్రామస్తులు, భయభ్రాంతులకు గురయ్యారు. గురువారం రాత్రి రెండు గంటల ప్రాంతంలో కుక్కలు పరుగెత్తుతూ గంటపాటు అరుస్తూ ఉండటాన్ని కొందరు పెద్దగా పట్టించుకోలేదు. శుక్రవారం ఉదయం వ్యవసాయ పనులకు వెళ్లిన రైతులకు, రైతుకూలీలకు ఈ అడుగులు కనిపించడంతో రాత్రివేళ ఈ ప్రాంతంలో పెద్దపులి సంచరించడాన్ని గమనించిన కుక్కలు అరుస్తూ వెంబడించినట్లు అనిపించిందని గ్రామస్తులు పేర్కొన్నారు.

సమీప కొండాపూర్ గ్రామ శివారులోని అడవుల నుండి ఈ ప్రాంతానికి పెద్దపులి వచ్చి వ్యవసాయ భూముల నుండి రుద్రగూడెం మీదుగా కొండాయిల్‌పల్లి గ్రామంవైపు వెళ్లినట్లు స్థానికులు గుర్తించారు. నర్సంపేట అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు.

**వ్యవసాయ భూముల్లో సంచరించింది పెద్దపులే: అటవీశాఖ రేంజ్ అధికారి రవికిరణ్**

శుక్రవారం మండలంలోని రుద్రగూడెం గ్రామంలోని వ్యవసాయ భూముల్లో పుద్దపులి అడుగులను గుర్తించిన గ్రామస్తులు నర్సంపేట ఫారెస్టు అధికారులకు సమాచారం అందించడంతో పులి అడుగులు కనిపిం చిన ప్రాంతానికి చేరుకున్న ఫారెస్టు రేంజ్ అధికారి రవికిరణ్ అడుగులను పరిశీలించి పెద్దపులి అడుగులుగా నిర్ధారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, రైతుకూలీలు సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఎవరికైనా పెద్దపులి కనిపించినట్లయితే అప్రమత్తంగా ఉండి వెంటనే ఫారెస్టు అధికారులతో పాటు పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

## ప్రమాదంలో ఇద్దరు ఐటి ఉద్యోగులు దుర్మరణం

### అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టిన బైక్



ఆకాంక్ష్ (ఫైల్)



రఘుబాబు (ఫైల్)


**హైదరాబాద్ (శేరిలింగంపల్లి), డిసెంబరు 27, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఐటీ ఉదో ్యగులు దుర్మరణం చెందారు. బైక్‌పై వేగంగా వెళ్తూ డివైడర్‌ను ఢీకొని మర ణించిన సంఘటన మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. మాదాపూర్ ఇన్ ్స్పెక్టర్ కృష్ణమోహన్ తెలిపిన వివరాల ప్రకారం..శుక్రవారం తెల్లవారుజామున కరీంనగర్‌కు చెందిన అకాంక్ష్ (24) సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. అతని స్నేహితుడు నెల్లూరుకు చెందిన రఘుబాబు ఇద్దరు కలిసి జావా మోటార్ సైకిల్ టిఎస్ 02 ఎఫ్ ఈ 8983 నంబరుగల వాహనంపై బోరబండ నుంచి మాదాపూర్ వెళుతుండగా మార్గమధ్యంలో పర్వత్‌నగర్ సిగ్నల్ దాటిన తరువాత ఆకాంక్ష్ నడుపుతున్న బైక్ అదుపుతప్పి రోడ్ డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో ఇద్దరికీ బలమైన గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం మెడికవర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఇద్దరూ మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం యువ కుల మృతదేహాలను ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మాదాపూర్ సీఐ

# శాటిలైట్ ఆధారంగా రైతు భరోసా

### సాగు కచ్చితత్వం కోసం మరో సర్వే

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త :** శాటిలైట్ సర్వే ఆధారంగానే రైతులకు రైతు భరోసా పెట్టు బడి సాయం అందించనుంది. పంటలు సాగు చేసిన భూములకు మాత్రమే రైతుభరోసా ఇస్తా మని చెప్తున్న ప్రభుత్వం అందుకు అనుగుణంగా ముందుకు వెళుతోంది. ఇందులో భాగంగా పంట వేసిన భూమి గుర్తింపులో కచ్చితత్వం కోసం కసరత్తు చేస్తున్నది. ఇప్పటికే ఏఈవోలు చేస్తున్న మ్యాన్యువల్ సర్వేకు తోడు, శాటిలైట్ సర్వే ద్వారా పంటల సాగును లెక్కించాలని నిర్ణయించినట్టు వ్యవసాయ శాఖ అధికార వర్గాలు వెల్లడించాయి. ఇందుకు గాను ఈ శాటిలైట్ సర్వే నిర్వహించే బాధ్యతను రాష్ట్ర సర్కార్ నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌కి అప్పగించింది.

ఈ ప్రక్రియలో రాష్ట్రస్థాయి సంస్థ తెలంగాణ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్‌తో కలిసి పని చేయనున్నది. ఇప్పటికే ఇందుకు సంబంధించి కొన్ని జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టు పూర్తిచేసినట్టు సమాచారం. అయితే, ఏఈవోలు చేసిన సర్వేకు, శాటిలైట్ సర్వేకు సుమారు 10 తేడా ఉన్నదని గమనించినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో శాటిలైట్ సర్వేను మరింత పకడ్బందీగా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే రాష్ట్రంలో ఏఈవోలు క్షేత్రస్థాయిలో పంటల సాగును లెక్కిస్తున్నారు. మొన్నటివరకు మ్యాన్యువల్‌గా లెక్కించిన ఏఈవోలు ప్రస్తుతం కేంద్రం తీసుకొచ్చిన డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా లెక్కిస్తున్నారు. ఇది కూడా దాదాపుగా శాటిలైట్ సహాయంతోనే చేస్తున్నారు. పంట పొలంలో నిల్చుంటేనే ఈ యాప్ పని చేస్తుంది. ఈ నేపథ్యంలో ఇటు ఎన్ఆర్ఎస్సీ, అటు ఏఈవోలు చేసే డిజిటల్ క్రాప్ బుకింగ్ సర్వే లెక్కల ఆధారంగా తేలిన భూములకు మాత్రమే రైతుభరోసా ఇవ్వనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలియచేశారు.



అభివాదం చేస్తున్న నవ్యాంధ్రప్రదేశ్ బిసి నేతలు. చిత్రంలో ఆర్.కృష్ణయ్య, నూకలమ్మ, నాగేశ్వర్‌రావుయాదవ్ తదితరులు

## పార్లమెంట్‌లో బిసి బిల్లు కోసం చంద్రబాబు కృషి చేయాలి

### జనవరిలో అమరావతి వేదికగా భారీబహిరంగ సభ: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 27, ప్రభాతవార్త:** వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బిసి బిల్లును ప్రవేశపెట్టించి చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించేందుకు నవ్యాంధ్రప్రదేశ్ సిఎం ఎన్.చంద్రబాబు కృషిచేయాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్య క్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. అలాగే అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి కేంద్రంపై వత్తిడి తీసుకురావాలని కోరారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం కార్యవర్గం సమావేశమై పలు తీర్మానాలు అమోదించారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ చంద్రబాబునాయు డు బిసిల పక్షాని నిలబడి బిసి బిల్లు పెట్టిస్తే చరిత్రలో నిలిచిపోతారని చెప్పారు. జనవరి చివరి వారంలో అమరావతి వేదికగా భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని, చంద్రబాబు,లోకేష్, ఇతర మంత్రులను ఆహ్వానిస్తున్నామన్నారు.

ఆట



## మెల్‌బోర్న్ బాక్సింగ్ టెస్టుల్లో..
# సెంచరీల హీరోలు

**న్యూఢిల్లీ:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భాగంగా చారిత్రక మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ వేదికగా నాలుగో టెస్టు మ్యాచ్ రెండో రోజు ముగిసింది, ఇప్పటికే 1 1తో సిరీస్ సమంగా ఉన్న నేపథ్యంలో బాక్సింగ్ డే టెస్టు (నాలుగో టెస్టు) పై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో మెల్ బోర్న్ క్రికెట్ గ్రౌండ్ వేదికగా గతం నుండి ఇప్పటి వరకూ బాక్సింగ్ డే టెస్టుల్లో పలువురు టీమ్‌ఇండియా ఆటగాళ్లు సెంచరీలతో విధ్వంసం సృష్టించారు. టీమ్‌ఇండియా మాజీ దిగ్గజం సచిన్ తెందూల్కర్ 1999లో మెల్ బోర్న్ క్రికెట్ స్టేడియంలో సెంచరీ(116) బాదాడు. ఆసీస్ దిగ్గజాలు గ్లెన్ మెక్ గ్రాత్, షేన్ వార్న్ వంటి బౌలింగ్‌కు ఎదుర్కొని దూకుడైన స్ట్రోక్ ప్లేతో సచిన్ శతకంచేశాడు. అలాగే 2003లో జరిగిన బాక్సింగ్ డే టెస్టులో వీరేంద్ర సెహ్వాగ్ 195 పరుగులు చేశాడు. త్రుటిలో డబుల్ సెంచరీని చేజార్చుకున్నాడు. తనదైన దూకుడుతో బ్యాటింగ్ చేసి ఆసీస్ దిగ్గజ బౌలర్ల ఓవర్లలోసైతం సెహ్వాగ్ చెలరేగిపోయాడు. ఇక 2014లో మెల్ బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో విరాట్ కోహ్లి శతకం బాదాడు. ఆసీస్ బౌలర్లను తన టెక్నిక్‌తో ఎదుర్కొంటూ 169 రన్స్ చేశాడు. ఆ తర్వాత ఆకాశమే హద్దుగా అంతర్జాతీయ క్రికెట్‌లో విరాట్ పరుగుల వరద పారించాడు. 2014లో మెల్‌బోర్న్ వేదికగా జరిగిన బాక్సింగ్ డే టెస్టులో భారత ఆటగాడు అజింక్య రహానే సెంచరీ (147) చేశాడు. ఈ సెంచరీతో టీమ్ ఇండియాను రహానే ఆదుకున్నాడు. దీంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. అలాగే రహానే కెరీర్ బెస్ట్ సెంచరీల్లో ఇదొకటిగా నిలిచిపోయింది. కాగా 2018లో మెల్ బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా బౌలర్లను పుజారా సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. ఈ క్రమంలో నిలకడగా ఆడుతూ సెంచరీ బాదాడు. దీంతో మ్యాచ్ భారత వశమైంది. 2020లో మెల్ బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో ఆసీస్‌తో జరిగిన మ్యాచ్‌లో అజింక్య రహానే సారథ్యంలోని టీమ్‌ఇండియా 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆ మ్యాచ్ లో కెప్టెన్ రహానే సెంచరీ(112) చేశాడు. విరాట్‌కోహ్లీ మ్యాచ్‌కు దూరమవ్వడం వల్ల బాక్సింగ్ డేటెస్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన రహానే టీమ్‌ఇండియాను గెలుపుతీరాలకు చేర్చాడు.





## కీలక బాక్సింగ్ డే టెస్టులో..
# కష్టాల్లో టీమిండియా
### తొలి ఇన్నింగ్స్‌లో 164 పరుగులకే పరిమితం
### 310 పరుగుల ఆధిక్యంలో ఆస్ట్రేలియా

**న్యూఢిల్లీ:** వరల్డ్‌టెస్టు ఛాంపియన్‌షిప్-2025 ఫైనల్స్‌కు అర్హత సాధించేందుకు కీలక మైన మెల్‌బోర్న్‌లో జరుగుతున్న బాక్సింగ్ డే టెస్టు మ్యాచ్‌లో టీమిండియా కష్టాలను ఎదుర్కొంటోంది. రెండో రోజు మూడవ సెషన్‌లో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. చివరి క్షణాల్లో భారత్ బ్యాటర్లు తడ బడ్డారు. దీంతో అకస్మాత్తుగా వరుసగా 3 వికెట్లునుకోల్పోయింది. శుక్రవారం నాటి రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఇండియా 46 ఓవర్లలో 5 వికెట్లు నష్టానికి స్వల్పంగా 164 పరుగులు చేసింది. జైస్వాల్, విరాట్ కోహ్లి, ఆకాశ్ దీప్ పెవిలియన్‌కు చేరుకున్నారు. హాఫ్ సెంచరీ చేసిన జైస్వాల్ రనౌట్ అయ్యాడు. ఆ తర్వాత బోలాండ్ బౌలింగ్‌లో కోహ్లి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఇలా 153 పరుగులకు 2 వికెట్లు కోల్పోయింది. ఇదేసమయంలో స్థిరంగాఆడుతున్నట్లు కనిపించిన ఇండియాఅకస్మాత్తుగా మరో 2 వికెట్లను చేజార్చుకుంది. టీ బ్రేక్‌కు ముందు రాహుల్, రోహిత్‌శర్మ ఔటయ్యారు. నైట్‌వాచ్‌మెన్‌గా వచ్చిన ఆకాశ్ దీప్ కూడా పెవిలియన్ బాట పట్టాడు. 13 బంతులు ఆడిన అతను డకౌట్ అయ్యాడు. వన్‌డౌన్‌లో వచ్చిన కేఎల్ రాహుల్ 24 పరుగులకే నిష్క్రమించాడు. ఇక 3వ వికెట్‌కు కోహ్లి, జైస్వాల్ మధ్య 102 పరుగుల భాగస్వామ్యం ఏర్పడింది. జైజ్వాల్ రనౌట్ అయిన కొన్ని బంతుల తేడాలోనే కోహ్లి ఔటయ్యాడు. టాపార్డర్‌లో ఓపెనర్ జైస్వాల్ 82 పరుగులతో అద్భుత అర్థశతకంతో మెరవగా, కెప్టెన్ రోహిత్‌శర్మ 3పరుగులు చేసి విఫలమయ్యాడు. అలాగే కోహ్లి 36 పరుగులు చేసి నిష్క్రమించాడు. ప్రస్తుతం రిషబ్ పంత్ 6 పరుగులతోను, జడేజా 4 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. కాగా ఆస్ట్రేలియా తన ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 474 పరుగులు చేసి భారత్ ఇన్నింగ్స్‌లో రెండో రోజు ఆట ముగిసే నాటికి 310 పరుగుల ఆధిక్యంలో ఉంది.

## ఫుట్‌బాల్ టోర్నీలో..
# సెమీస్‌కు బెంగాల్
### 3-1 తేడాతో ఒడిశా ఓటమి



**న్యూఢిల్లీ:** పశ్చిమ బెంగాల్ సెమీఫైనల్ స్థానాన్ని కైవసం చేసుకుంది. డెక్కన్ ఎరీనాలో జరిగిన సంతోష్ ట్రోఫీ-2024-25 కోసం 78వ జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ సెమీ ఫైనల్‌కు పశ్చిమ బెంగాల్ 3-1 తేడాతో ఒడిశాను ఓడించింది. 25వ నిమిషంలో రాకేశ్ ఓరమ్ ఆధిక్యాన్ని అందించడంతో ఒడిశాకు శుభారంభం లభించింది. దీంతో ప్రతిష్టాత్మక ఈ ఫుట్‌బాల్ టోర్నీ సంతోష్ ట్రోఫీలో పశ్చిమ బెంగాల్ జట్టు సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లింది. ఈ టోర్నీలో బెంగాల్ సెమీస్‌కు చేరడం ఇది 52వ సారి కావడం విశేషం. ఒడిశా తరపున రాకేశ్ ఓరమ్ 25వ నిమిషంలో తొలి గోల్ చేసి ఆ జట్టును ఆధిక్యంలోకి తీసుకొచ్చినా, ఆ తర్వాత బెంగాల్ పుంజుకుంది. రాబొ హన్స్డా రెండు గోల్స్ చేయగా సబ్‌స్టిట్యూట్ మనోటోస్ మాఝి ఒక గోల్ చేశాడు. పశ్చిమ బెంగాల్ ఆధిక్యాన్ని అందించడానికి దాని ప్రధాన వ్యక్తిగా హన్స్డా నిలిచాడు. ఈ ఫార్వర్డ్ ఆటగాడు 77వ నిమిషంలో సంతోష్ ట్రోఫీలో తన తొమ్మిదో గోల్‌ను జోడించాడు. ఎట్టకేలకు మొదటి అర్థభాగం చివరి నిమిషంలో శ్రేష్ఠ కుడిపుటర్‌తో బెంగాల్ స్థాయిని డ్రా చేయడంతో ఒడిశా అదృష్టం వరించింది.

# ప్రొకబడ్డీలో సెమీస్‌కు యుపి, పట్నా
### ఎలిమినేటర్ మ్యాచ్‌లో మాజీ ఛాంపియన్స్ ఓటమి



**న్యూఢిల్లీ:** ప్రొ కబడ్డీలో యూపీ యోధాస్ సత్తా చాటుతోంది. మాజీ ఛాంపియన్ జట్లు సైతం ఈసారి ఎలిమినేటర్ మ్యాచ్‌ల్లో ఓటమి పాలయ్యాయి. గత ఏడాది ప్రొ కబడ్డీ లీగ్‌లో 11వ స్థానంతో సరిపెట్టుకున్న యూపీయోధాస్ ఈసారి మాత్రం సెమీ ఫైనల్లోకి దూసుకెళ్లింది. పూణేలో జరిగిన తొలి ఎలిమినేటర్ మ్యాచ్‌లో యూపీ యోధాస్ 46-18 పాయింట్ల తేడా మాజీ చాంపియన్ జైపూర్ పింక్ పాంథర్స్ జట్టును చిత్తుగా ఓడించింది. రెయిడర్ భవానీ రాజ్పుత్ 12 పాయింట్లతో మెరిసి యూపీ యోధాను సెమీఫైనల్స్‌కు చేర్చాడు. హితేశ్ 6 పాయింట్లను రాబట్టగా, గగన్ గౌడ, సుమిత్ 5 పాయింట్లు చొప్పున సాధించారు. భవానీ రాజ్‌పుత్ 14 సార్లు రెయిడింగుకు వెళ్లాడు. 9 సార్లు పాయింట్లతో తిరిగి వచ్చాడు.
అలాగే రెండుసార్లు దొరికిపోగా, మూడుసార్లు పాయింట్ సాధించకుండానే వెనక్కి వచ్చాడు. మరోవైపు పింక్ పాంథర్స్ జట్టు సమష్టిగా విఫలమైంది. ఆ జట్టు రెయిడర్లుగానీ, డిఫెండర్లుగానీ ఆకట్టుకోలేకపోయారు. డిఫెండర్ రెజా మీర్‌బాఘేరి ఐదు పాయింట్లతో సరిపెట్టుకున్నాడు. భారీ ఆశలు పెట్టుకున్న కెప్టెన్ అర్జున్ దేశ్వాల్ కేవలం రెండు రెయిడింగ్ పాయింట్లు సాధించి నిరాశపరిచాడు. కాగా రెండో ఎలిమినేటర్ మ్యాచ్‌లో మూడుసార్లు చాంపియన్ పట్నా పైరేట్స్ 31-23 పాయింట్ల తేడాతో మాజీ విజేత యు ముంబా జట్టును ఓడించి ఎనిమిదోసారి సెమీ ఫైనల్లోకి అడుగు పెట్టింది. పట్నా పైరేట్స్‌స్టార్ రెయిడర్లు దేవాంక్ 8 పాయింట్లు, అయాన్ 10 పాయింట్లు స్కోరు చేసి తమ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. ఆల్ రౌండర్ గుర్‌దీప్ ఐదు పాయింట్లతో రాణించాడు. యు ముంబా తరపున అమీర్ మొహమ్మద్ 7 పాయింట్లు, అజిత్ చౌహాన్ 5 పాయింట్లు సాధించారు.

# వెస్టిండీస్‌పై భారత్ మహిళా జట్టు సూపర్ విక్టరీ

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో టీ20 సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత్ మహిళల జట్టు అదే ఊపులో మూడు వన్డేల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసింది. వడోదరలో శుక్రవారం వెస్టిండీస్‌తో జరిగిన మూడో వన్డేలో దీప్తి శర్మ ఆల్ రౌండ్ ప్రదర్శన కనబర్చిన వేళ భారత్ 5 వికెట్లు తేడాతో ఘనవిజయం సాధించింది. తొలుత విండీస్‌ను 38.5 ఓవర్లలో 162 పరుగులకే కట్టడి చేసిన టీమిండియా, లక్ష్యఛేదనలో ఆరంభంలో కాస్త తడబడినా 28.2 ఓవర్లలో టార్గెట్‌ను ఛేదించింది. దీప్తిశర్మ 3 ఫోర్లు, 1 సిక్స్‌సాయంతో 48 బంతుల్లో 39 పరుగులు, హర్మన్ ప్రీత్ కౌర్ 22 బంతుల్లో 32 పరుగులు, 7ఫోర్లు, జెమీమా రోడ్రిగ్స్ 45 బంతుల్లో 29 పరుగులతో రాణించారు. చివర్లో రిచా ఘోష్ 11 బంతుల్లో 23 పరుగులు, ఒక ఫోర్లు, 3 సిక్స్‌లు, ప్రతికా రావెల్ 23 బంతుల్లో 18 పరుగులు, 4 ఫోర్లుతో దూకుడును ప్రదర్శించారు. రీచా వరుసగా 2 సిక్సర్లు బాది భారత్‌కు సూపర్ విక్టరీని అందించింది. గత మ్యాచ్‌లో రాణించిన స్మృతి మంధాన 4 పరుగులు, హర్లీన్ డియోల్ 1 పరుగు చేసి ఈసారి సింగిల్ డిజిట్ స్కోరుకే వెనుదిరగడంతో భారత్ 23 పరుగులకే 2 వికెట్లుకోల్పోయింది. తర్వాత వచ్చిన బ్యాటర్లు తలోచేయి వేసి జట్టును విజయం దిశగా నడిపించారు. ఇక టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్న వెస్టిండీస్ 38.5 ఓవర్లలో 162 పరుగులకు ఆలౌట్ అయింది. టీమిండియా బౌలర్ దీప్తి శర్మ 6/31, రేణుకా ఠాకూర్ 4/29 దెబ్బకు విండీస్ కుదేలైంది. ఆ జట్టు బ్యాటర్లలో చినెల్లె హెన్రీ 61 పరుగలతో హాఫ్ సెంచరీ సాధించగా, క్యాంప్‌బెల్లె 46 పరుగులతో రాణించగా, అలియా అలెన్ 21 పరుగులు చేసింది.

# నోట్లపై సంతకం చేసిన ఏకైక ప్రధాని మన్మోహన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** దేశ మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త డా.మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు. రెండుసార్లు దేశానికి ప్రధానిగా పనిచేసిన మన్మోహన్ సింగ్ పథకాలు నేటికీ కొనసాగుతున్నాయి. మన్మోహన్ సింగ్ తన పరిపాలనలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారు. మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా కూడా దేశంలో ఆర్థిక విప్లవం సృష్టించారు. దివాలా తీసిన దేశాన్ని ప్రపంచంలోనే రెండో అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా మార్చిన ఘనత మన్మోహన్ సింగ్‌కే దక్కుతుంది. పాత నోట్లలో ప్రధాని మన్మోహన్ సింగ్ సంతకం కనిపిస్తుంది. మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా కూడా దేశంలో ఆర్థిక విప్లవం సృష్టించారు. దివాలా తీసిన దేశాన్ని ప్రపంచంలోనే రెండో అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా మార్చిన ఘనత మన్మోహన్ సింగ్‌కే దక్కుతుంది. పాత నోట్లలో ప్రధాని మన్మోహన్ సింగ్ సంతకం కనిపిస్తుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్‌కు మాత్రమే దేశ రూపాయిపై సంతకం చేసే హక్కు ఉంటుంది. భారతదేశంలో చెలామణిలో ఉన్న ప్రతి నోటు రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంతకంతో ఉంటుంది. అలా అయితే, పాత నోటుపై ప్రధానిగా ఉన్న మన్మోహన్ సింగ్ సంతకం ఎందుకు చేశారో తెలుసా? అందుకు కారణం ఉంది. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి, ఆర్థిక మంత్రి కాకముందు ఇందిరా గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు



1982లో మన్మోహన్ సింగ్ ఆర్‌బిఐ గవర్నర్ పదవిని చేపట్టారు. మన్మోహన్ సింగ్ 1982 నుండి 1985 వరకు ఆర్బీఐ గవర్నర్‌గా ఉన్నారు. ఈ కాలంలో ముద్రించిన నోట్లపై ఆయన సంతకం ఉంటుంది. మన్మోహన్ సింగ్ పంజాబ్ యూనివర్శిటీలో చదివి 1952, 1954లో ఆర్థిక శాస్త్రంలో బ్యాచిలర్, మాస్టర్స్ డిగ్రీలు పొందారు. తర్వాత ఉన్నత చదువుల కోసం బ్రిటన్ వెళ్లి కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ నుంచి ఆర్థికశాస్త్రంలో పట్టభద్రుడయ్యాడు. అతను ఆక్స్‌ఫర్డ్ విశ్వ విద్యాలయంలో తన (డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ) పూర్తిచేశారు. మన్మోహన్ సింగ్ 1990 నుండి 1991 వరకు ప్రధాన మంత్రికి ఆర్థిక సలహాదారుగా ఉన్నారు. 1991లో ఆర్థిక మంత్రి కాక ముందు మూడు నెలల పాటు యూజీసీ చైర్మన్‌గా ఉన్నారు.

# ట్రంప్ హెచ్చరిక..భారత్‌కు మేలే!

**చైనా, డిసెంబరు 27:** చైనా వస్తువులపై అధిక సుంకాలు వేస్తానంటూ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ చేసిన హెచ్చరిక, భారత్ ఎగుమతులకు అనుకూలమని ఇండియా ఎగుమతి సంస్థల సమాఖ్య (ఎఫ్ఐఇఒ) అభిప్రాయపడింది. ఏటా రూ.250 కోట్ల చొప్పున మొత్తం రూ.750కోట్ల సాయం ప్రకటించడం ద్వారా 25 బిలియన్ డాలర్ల విలువ మేర ఎగుమతులను (రూ.2.12 లక్షల కోట్లు)అదనంగా పెంచు



కోవచ్చుంటూ కేంద్ర ఆర్థిక శాఖ దృష్టికి తీసుకెళ్లింది. 2025-26 బడ్జెట్‌కు సంబంధించి తమ డిమాండ్లను ఆర్థిక శాఖతో భేటి సందర్భంగా ఇవిఐఒ తెలియజేసింది. ఐదు శారం ఇంట రెస్ట్ ఈక్వలైజేషన్ స్కీమును (రాయితీ వడ్డీ రేటు) కూడా కొనసాగించాలని ఎస్ఐఇఒ ప్రెసిడెంట్ అశ్విని కుమార్ డిమాండ్ చేశారు. చైనా గతంలో ఆధిపత్యం ఎక్కువగా ఉన్న రంగాల్లో భారత్ కోసం ఎగుమతులు పెంచుకునేందుకు ఆ దేశానికి అమెరికా టారిఫ్‌లు కల్పిస్తాయని చెప్పారు. ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ ఎక్విప్మెంట్, టెక్స్‌టైల్స్, గార్మెంట్స్, టోయ్స్, కెమికల్స్, ఆటో విడిభాగాలు, పాదరక్షలు, పర్నీచర్, హోమ్ డెకరేటివ్ వస్తువులు చైనాయొక్క భారత ఆక్రమించగలదని పేర్కొన్నారు.వ్యూహాత్మక భాగస్వామ్యంతో యూఎస్‌కు ఎగుమతి చేయాల్సి న కీలక రంగాలపై ప్రభుత్వం దృష్టిసారించాలని ఎస్ఐఇఒ ఈ చిటీలో భాగంగా కోరింది. రాయితీ వడ్డీరేటు పథకం గడువు 2024 డిసెంబర్ 31 వరకు ఉందని, అది కూడా రూ.50 లక్షలకు మించిన ఆదాయం ఉన్న ఎంఎస్ఎంఈకే వర్తిస్తున్నట్టు కుమార్ చెప్పారు. ఇతర దేశాలతో పొల్చిన భారత ఎగుమతిదారుల రుణాలపై అధిక వడ్డీరేట్లను ఎదుర్కొంటున్న ఆర్థిక శాఖ దృష్టికి ఎపిఐఈవో తీసుకెళ్లింది. దీనితో భారత ఎగుమతి దారులపై రుణ వ్యయాలు అధికంగా ఉంటు న్నట్లు ఉన్నాయి. ఐకేఎస్ పథ కాన్ని మరికొంతకాలంపాటు కొన సాగించడం వల్ల ఎగుమతి దారులు తక్కువ రేటుకే రుణాలుపొందే వెసులుబాటు లభిస్తుందని, దీంతో అంత ర్జాతీయంగా పోటీ పడొచ్చని వివరించింది. పరిశోధన, అభివృద్ధి (ఆర్అండ్) వ్యయాలపై పన్ను, ప్రైవేటు రంగ షిప్పింగ్ సామర్థ్యాల పెంపునకు వీలుగా మూలధన వ్యయాలు అధికం చేయాలన్న డిమాండ్లను సైతం ఎస్ఐఇఒ ఆర్థిక శాఖ ముందుంచింది.

# సుజుకి మోటార్ మాజీ చైర్మన్ కన్నుమూత

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** దిగ్గజ వాహన తయారీ సంస్థ సుజుకి మోటార్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఒసాము సుజుకి డిసెంబరు 25న తన 94 యేళ్ల వయసులో లింఫోమాతో కన్నుమూశారు. ఈ విషయాన్ని కంపెనీ అధికారికంగా ప్రకటించింది. జపాన్‌లోని గెరోలో 1930 జనవరి 30న జన్మించిన ఒసాము, సుజుకి వ్యవస్థాపక కుటుంబంలో వివాహం చేసుకున్న తర్వాత 1958లో ఆటో మేకర్‌గా చేరారు. తన భార్య ఇంటిపేరును తీసుకొని, ప్రపంచ వ్యాప్తంగా చిన్న కార్లు, మోటార్ సైకిళ్లను పరిచయం చేసి దాన్నే బ్రాండ్‌గా మార్చేశారు. సుమారు నలభై సంవత్సరాల పాటు కంపెనీని నడిపించిన తర్వాత, ఒసాము సుజుకి 2021లో తన 91వ యేటా రిటైర్మెంట్ ప్రకటించారు. అంత కంటే ముందు జూన్ 2015లో సుజుకి అధ్యక్ష పదవిని తన కుమారుడికి అప్పగించారు.



# ఒకే రోజు 5 ఐపిఒలు

## వాణిజ్యం

**ముంబై, డిసెంబరు 27:** దలాల్ స్ట్రీట్‌లో ఐపిఒల సందడి నెలకొంది. ఒకే రోజు ఐదు కంపెనీలు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదయ్యాయి. ఇన్వెస్టర్లు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మమతా మెషనరీ షేర్లు లిస్టింగ్‌లో అదరగొట్టాయి. ట్రాన్స్‌రైల్, డ్యామ్ కేపిటల్, సనాతన్ టెక్స్‌టైల్స్, కాంకర్డ్ ఎన్విరో షేర్లు కూడా ఇన్వెస్టర్లకు మంచి లాభాలను అందించాయి. మెయిన్ బోర్డ్ నుంచి వచ్చిన మమత మెషినరీ పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.179.39 కోట్లు సమీకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా 73,82,340 షేర్లను జారీచేసింది. ధరలశ్రేణి రూ.230-243గా కంపెనీ నిర్ణయించింది. సబ్‌స్క్రిప్షన్ మొదలైన తొలిరోజు నుంచే మంచి స్పందనతో దూసుకెళ్లిన ఈ కంపెనీ మొత్తంగా 194.95 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. శుక్రవారం ఎన్ఎస్ఇలో రూ.629.95 వద్ద షేర్లు ప్రారంభమయ్యాయి. బిఎస్ఇలో కంపెనీ షేర్లు రూ.600 వద్ద లిస్ట్ అయ్యాయి. ఒక్కో లాట్‌పై రూ.21,777 లాభం తెచ్చిపెట్టింది. పవర్ ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ విభాగానికి చెందిన ట్రాన్స్‌రైల్ లైటింగ్ షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టయ్యాయి. రూ.590 వద్ద స్టాక్ మార్కెట్లో ఎంట్రీ ఇచ్చాయి. లిస్టింగ్ ధర రూ.432తో పోలిస్తే ఏకంగా 37 శాతం ప్రీమియంతో దూసుకెళ్లాయి. ఇన్వెస్టర్లలో మంచి ఆసక్తి రేపిన ఈ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ చివరి రోజు నాటికి 81 రెట్లు అధిక స్పందన సొంతం చేసుకుంది. ట్రాన్స్‌రైల్ లైటింగ్ పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.892 కోట్లు సమీకరించాలని నిర్ణయించుకుంది. ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్



డ్యామ్ కేపిటల్ అడ్వైజర్స్ షేర్లు కూడా మంచి ప్రీమియంతో దలాల్ స్ట్రీట్‌లో ఎంట్రీ ఇచ్చాయి. ఎన్ఎస్ఇలో రూ.393వద్ద ట్రేడింగ్ మొదలుపెట్టాయి. ఇష్యూ ధర రూ.283 తో పోలిస్తే 39శాతం ప్రీమియంతో అరంగేట్రం చేశాయి. రూ.840కోట్లను సమీకరించాలనే ఉద్దేశంతో కంపెనీ పబ్లిక్‌ఇష్యూకు వచ్చింది. ఐపిఒ చివరి రోజుకు రూ.81.88 రెట్ల స్పందన సొంతం చేసుకుంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 27:** దేశీయ స్టాక్‌మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమసంకేతాలు ఉన్నప్పటికీ, దేశీయ సూచీలు ఓ మోస్తరుగా రాణించాయి. ముఖ్యంగా ఫార్మా, హెల్త్‌కేర్, బ్యాంకు, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్లతో సూచీలకు కలిసొచ్చింది. ఉదయం 78,607.62 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైన సూచీలు రోజంతా అదే జోరును కొనసాగించాయి. చివరికి సెన్సెక్స్ 226.59 పాయింట్లు పెరిగి 78,699.07 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 63.20 పాయింట్ల లాభంతో 23,813.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో



రూపాయి విలువ మరోసారి కనిష్ట స్థాయికి చేరింది. శుక్రవారం 25 పైసలు పడిపోయి 85.52కి చేరింది. మహీంద్రా అండ్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు లాభపడ్డాయి. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, టాటాస్టీల్, అదానీపోర్ట్స్, జొమాటో, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్యారెల్ చమురు 73.37 డాలర్ల వద్ద కొన సాగగా, బంగారం ఔన్సు 2639 డాలర్ల వద్ద ట్రేడయింది.

# టాక్సీ సేవల యాప్స్‌పై విచారణకు ఆదేశం

**ముంబై, డిసెంబరు 27:** ట్యాక్సీ, ఆటోసేవల యాప్‌లు ఛార్జీల విషయంలో ఒక్కో రకంగా వ్యవహరిస్తున్నాయన్న ఆరోపణలపై విచారణ జరపాలంటూ వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంస్థ సిసిపిఎను ఆదేశించినట్లు సూచన కేంద్ర మంత్రి ప్రల్హాద్ జోషి తెలిపారు. ఆండ్రాయిడ్ ఆపిల్ డివైజ్‌లపై ఒకే తరహా రైడ్‌కి సంబంధించి వేర్వేరు రేట్లు చూపిస్తుండటం అసమంజసమైన వాణిజ్య విధానమే అవుతుందని వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి అయిన జోషి పేర్కొన్నారు. ఇది వినియోగదారులకు లభించాల్సి న పారదర్శకత హక్కులను ఉల్లంఘించడమే అవుతుందని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ నేపథ్యంలోనే విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. ఫుడ్ డెలివరీ, టికెట్ బుకింగ్ యాప్స్ తదితర రంగాలకు కూడా దీని పరిధిని విస్తరించనున్నట్లు వివరించారు. ఉబర్, ఓలా వంటి క్యాబ్ సర్వీసులు అందుబాటులోకి వచ్చిన తరువాత ఎక్కడికెళ్లాలన్నా వాహనం బుక్ చేసుకుని గమ్యాన్ని చేరుకుంటున్నారు. అయితే క్యాబ్, ఆటో ఛార్జీలు మాత్రం మనం బుక్ చేసుకోవడానికి ఉపయోగించే మొబైల్ ఫోన్లను బట్టి మారుతూ ఉంటున్నాయి. ఇది వినడానికి కొంత ఆశ్చర్యంగా ఉన్నా, దీనికి సంబంధించిన ఒక ట్వీట్ ఫోటో ఇటీవల



సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫోటోను గమనిస్తే.. రెండు వేరు వేరు మొబైల్ ఫోన్‌లలో రెండు వేర్వేరు ధరలను చూడవచ్చు. నిజానికి పికప్ పాయింట్, డ్రాపింగ్ పాయింట్ రెండూ ఒకటే.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.